RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ 05 మే 2026 మంగళవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:283

## తమిళనాడు రాజకీయాల్లో ప్రారంభమైన సరికొత్త శకం



చెన్నయ్ మే 4 :తమిళనాడు రాజకీయాల్లో సరికొత్త శకం ప్రారంభమైంది. ఐదు దశాబ్దాలుగా డీఎంకే––అన్నాడీఎంకే మధ్యే తిరిగిన అధికారం, ఇప్పుడు కొత్త నాయకుడి చేతికి చేరింది. సినీ రంగంలో అపారమైన ప్రజాదరణ పొందిన దళపతి విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) తొలి ఎన్నికల్లోనే చారిత్రక విజయాన్ని నమోదు చేసింది. ఈ విజయానికి దారి తీసిన ప్రధాన కారణాలేంటి అనే అంశంపై కథనం.

మొదటిగా, తమిళనాటలో దశాబ్దాలుగా కొనసాగుతున్న ద్విపార్టీ వ్యవస్థపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి పెరిగింది. 1967 నుంచి రాష్ట్రంలో ప్రధానంగా డీఎంకే లేదా అన్నాడీఎంకే మాత్రమే అధికారంలో ఉండటం, అవినీతి ఆరోపణలు, కుటుంబ పాలన వంటి అంశాలు ఓటర్లలో విసుగును పెంచాయి. ఈ పరిస్థితుల్లో బలమైన మూడో ప్రత్యామ్నాయం కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు టీవీకే ఆశాకిరణంగా కనిపించింది.

సిద్ధాంతపరంగా కూడా!

విజయ్ వ్యక్తిగత నిర్ణయాలు కూడా పార్టీ విజయానికి కీలకంగా మారాయి. తన కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే కోట్లాది రూపాయల

మిగతా 2లో

## బెంగాల్, అసోం, పుదుచ్చేరిలో బీజేపీ ఘనవిజయం

### ప్రధాని మోదీ హర్షం

### సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు, గౌరవం



న్యూ డిల్లి మే 4 ;బంగాల్, అసోం, పుదుచ్చేరిలో బీజేపీ ఘనవిజయం సాధించడంపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు ట్విట్టర్ వేదికగా అభినందనలు తెలిపారు. అలాగే కేరళలో గెలిచిన యూడీఎఫ్?నకు, తమిళనాడులో ఘనవిజయం సాధించిన టీవీకే పార్టీకి శుభాకాంక్షలు తెలిపారు.2026 బంగాల్ అసెంబ్లీ ఎన్నికలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి. ప్రజాశక్తి గెలిచింది. బీజేపీ సుపరిపాలన రాజకీయాలు విజయం సాధించాయి. బంగాల్?లోని ప్రతి ఒక్కరికీ నేను తలవంచి నమస్కరిస్తున్నాను. మీరు బీజేపీకి అనుకూలంగా అద్భుతమైన తీర్పును ఇచ్చారు. అందుకే బంగాల్ ప్రజల కలలను, ఆకాంక్షలను నెరవేర్చడానికి మా పార్టీ సాధ్యమైన ప్రతి ప్రయత్నం చేస్తుందని నేను హామీ ఇస్తున్నాను. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు, గౌరవాన్ని అందించే ప్రభుత్వాన్ని మేము అందిస్తాం. ఎన్నో ఏళ్లుగా కార్యకర్తలు చేసిన కృషి, పోరాటాలు లేకుంటే, ఇవాళ బంగాల్?లో బీజేపీ సాధించిన ఈ రికార్డు సాధ్యమయ్యేది కాదు. వారందరికీ నేను సెల్యూట్ చేస్తున్నాను. ఎన్నో ఏళ్లుగా వారు క్షేత్రస్థాయిలో కష్టపడి పని చేసి, అన్ని రకాల ప్రతికూలతలను అధిగమించి మా అభివృద్ధి జెండాను ప్రజల్లోకి తీసుకెళ్లారు. వారే మా పార్టీ బలం."

## జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కరానికి కృషిచేయండి

### సీఎం రేవంత్ ను కలిసిన ఎంపీ ఈటెల రాజేందర్



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**హైద్రాబాద్ మే 4 : జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ ఉద్యమం లో మంచి పరిణామం. జీూజ అధ్వర్యంలో అఖిలపక్షం సోమవారం ముఖ్య మంత్రిని కలిసింది.ఈ సందర్భంగా జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కరానికి జవీ గారు వేగవంతం గా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ కు ప్రత్యామ్నాయ యార్డ్ ల నిర్మాణం లో ఆయా ప్రాంతాల నుండి ప్రతి పక్షాలు మరియూ ప్రజల నుండి వస్తున్న వ్యతిరేకత ను అధిగమించడానికి ఈ నెల 15 వ తేది తరవాత రాష్ట్ర స్థాయి అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసి సమస్య పరిష్కరానికి కృషి చేస్తానని జవీ హామీ ఇచ్చారు.

విదేశాలలో అమలవుతున్న నూతన టెక్నాలజీ పై అవగాహన కలిపించుటకై అఖిల పక్షాన్ని విదేశాలకు పంపిస్తా నని జవీ గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో...ఈటెల రాజేందర్ వీూ, చామకూర మల్లా రెడ్డి వీూూ, వజ్రేష్ యాదవ్ ణజజ అధ్యక్షులు డంపింగ్ యార్డ్ వ్యతిరేక జేఏసీ నాయకులు మొదలగువారు...

## దీదీ...బై..బై...



కోల్ కత్తా, మే 3 (న్యూస్ పల్స్) పశ్చిమ బెంగాల్ లో మమత బెనర్జీ నాలుగో సారి విజయం సాధించాలనుకుంది. కానీ మోదీ దానికి అడ్డుకట్ట వేశారు. 293 అసెంబ్లీ నియోజకవర్గాలున్న పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు అగ్రస్థానంలోకి వెళుతున్నారు. బీజేపీ దాదాపు 173 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతుంది. టీఎంసీ కేవలం 112 స్థానాలకు మాత్రమే పరిమితమయింది. అయితే ఇంకా అనేక రౌండ్లు ఉన్నప్పటికీ కానీ ట్రెండ్ చూస్తుంటే పశ్చిమ బెంగాల్ లో కమలం పార్టీ తొలిసారి విజయఢంకా మోగించే అవకాశాలు కనిపిస్తున్నాయి.మోదీ, అమిత్ షాల ప్రచారం బీజేపీకి కలసి వచ్చినట్లే కనపడుతుంది. డబుల్ ఇంజిన్ సర్కార్ తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని ప్రజలను నమ్మించడంలోనూ.. ఒప్పించడంలోనూ ఇద్దరూ సక్సెస్ అయ్యారు. గత పదిహేనేళ్లుగా పశ్చిమ బెంగాల్ లో మమత బెనర్జీ ప్రభుత్వంలో జరిగిన అవినీతితో పాటు అనేక ఘటనలు గుర్తుకు తెచ్చి శాంతి భద్రతలను కూడా ప్రజలకు చెబుతూ తమ వైపునకు తిప్పుకోవడంలో బీజేపీ, మోదీ విజయవంతం అయ్యారు. తమకు ఒకసారి అధికారమిస్తే మార్పు చేసి చూపుతామని చెప్పడాన్ని కూడా జనం విశ్వసించారు.పశ్చిమ బెంగాల్ లో మమత బెనర్జీ పదిహేనేళ్లుగా పాలన చేస్తున్నారు. దీదీ పాలనలో అనేక మంది యువతులు అత్యాచారాలకు గురయ్యారు. శాంతిభద్రతల సమస్య తలెత్తింది. అదే సమయంలో అవినీతి హెచ్చుమీరిపోయిందని బీజేపీ చేసిన ప్రచారాన్ని ప్రజలు విశ్వసించారు. అంతేకాదు మమత నియంతలా మారారని, ఎవరినీ లెక్క చేయలేదని మనస్తత్వంతో పాటు బెంగాలీ సెంటిమెంట్ తెచ్చినప్పటికీ ప్రజలు పెద్దగా దీదీని విశ్వసించలేదు. అందుకే పదిహేనేళ్ల దీదీ పాలనకు బ్రేక్ ఇచ్చి బీజేపీకి ఛాన్స్ ఇద్దామని జనం భావించారు. మొత్తం మీద పశ్చిమ బెంగాల్ లో బీజేపీ తొలిసారి గెలిచి రానున్న ఎన్నికల్లో తమకు ఏ రాష్ట్రంలోనైనా తిరుగులేదన్న సంకేతాలను బలంగా పంపగలిగింది. మోదీ, షాల నాయకత్వం మరోసారి బలంగా ఉందని చాటి చెప్పగలిగింది.

## పదేళ్ల తర్వాత కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమికి పట్టం

### యూడీఎఫ్ గెలుపులో మేనిఫెస్టో కీలక పాత్ర

కేరళ మే 4; కేరళం ఓటర్లు ఎగ్జిట్ పోల్స్ అంచనాలను నిజం చేశారు. వరుసగా మూడోసారి అధికారం చేపట్టి రికార్డ్ సృష్టించాలని భావించిన ాణఖీకు గట్టి షాక్ ఇచ్చారు. పదేళ్ల తర్వాత కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్? కూటమికి పట్టం కట్టారు. 2024 లోక్‌సభ ఎన్నికలు, ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలతో ఆత్మవిశ్వాసంతో ఉన్న యూడీఎఫ్ 82 స్థానాల్లో విజయం సాధించి మ్యాజిక్ ఫిగర్?ను దాటేసింది. తద్వారా పదేళ్ల అధికార పీఠాన్ని దక్కించుకుంది. కేరళంలో కాంగ్రెస్ గెలవడానికి కారణాలు ఏంటి? ఇప్పుడు తెలుసుకుందాం.




ప్రభుత్వ వ్యతిరేకత

పదేళ్ల పాటు అధికారంలో ఉంటే సాధారణంగానే ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత ఉంటుంది. గత ఎన్నికల్లో అధికార మార్పిడి సంప్రదాయానికి చెక్ పెడుతూ రెండోసారి ఎల్?డీఎఫ్ కూటమికి పట్టం కట్టారు కేరళ వాసులు. ఫలితంగా 2016 నుంచి ఇప్పటి వరకు దాదాపు పదేళ్లు పాలించారు. దీర్ఘకాలం అధికారంలో ఉండడంతో ఎల్?డీఎఫ్? కూటమిపై ఉన్న ప్రభుత్వ వ్యతిరేకత యూడీఎఫ్? కూటమికి బాగా కలిసివచ్చింది. ఎన్నికల సమయంలోనే ఎల్?డీఎఫ్?పై ఓటర్లలో వ్యతిరేకత స్పష్టంగా కనిపించింది. మార్పు కావాలంటూ యూడీఎఫ్ బలంగా ప్రచారం చేసి ప్రజల్లోకి తీసుకెళ్లింది.

నిరుద్యోగం, జీవన వ్యయం పెరుగుదల, ఉద్యోగులకు జీతాల ఆలస్యం

ఎల్?డీఎఫ్? ప్రభుత్వ సమయంలో ప్రజల్లో నిరుద్యోగం, జీవన వ్యయం పెరుగుదల, ఉద్యోగులకు జీతాల ఆలస్యం లాంటివి తీవ్ర ప్రభావం చూపాయి. పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, వ్యవసాయ సంక్షోభం వంటి సమస్యలను ప్రతిపక్షం బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లింది. ఉద్యోగులకు జీతాల ఆలస్యం ఇవ్వడం వల్ల ప్రభుత్వ ఉద్యోగులు సైతం ఎల్?డీఎఫ్?కు వ్యతిరేకంగానే ప్రచారం చేశారు.

మైనారిటీ ఓట్ల పోలరైజేషన్

కేరళలో ఏ పార్టీ అధికారంలోకి రావాలన్నా క్రైస్తవ, ముస్లిం ఓటర్ల వర్గాలే కీలక పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా ముస్లింల్లో మంచి పట్టు ఉన్న ముస్లిం లీగ్? (IUML) పార్టీ యూడీఎఫ్? కూటమిలో ఉండడంతో బాగా కలిసివచ్చింది. రెండు ప్రధాన పార్టీలు కలిసి పోటీ చేయడంతో ఓట్లు చీలకుండా జాగ్రత్తపడ్డారు. ఫలితంగా మెజార్టీ స్థానాల్లో యూడీఎఫ్? విజయాన్ని సాధించిందని విశ్లేషకులు అంటున్నారు.

వరుస ఎన్నికలతో యూడీఎఫ్?లో జోష్

అసెంబ్లీ ఎన్నికల ముందు జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఖణఖీ అదరగొట్టింది. ఖణఖీ బలమైన తిరుగుబాటు చేసి, అనేక పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు గెల్చుకోవడం అ సెం బ్లీ

మిగతా 2లో

## యువ ఇంజనీర్ల శిక్షణ బాధ్యతను పరిశ్రమలు స్వీకరించాలి: మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు




**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**తెలంగాణాలో ఏటా చదువులు పూర్తి చేసుకుంటున్న 2 లక్షల మంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లకు శిక్షణనిచ్చి, ఉద్యోగాలకు సంసిద్ధులను చేసే కర్తవ్యాన్ని పరిశ్రమలు స్వీకరించాలని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. యూనివర్సిటీ చదువులకు, ఇండస్ట్రీ అవసరాలకు అంతరం పెరిగినందున ప్రతి సంస్థ తమ బాధ్యతగా శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని శ్రీధర్ బాబు సూచించారు. నగరానికి చెందిన పిఎస్ ఆర్ టెక్ హబ్ సంస్థ పదేళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం నాడు బేగంపేట లోని వివాంతా హోటల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి ప్రసంగించారు. టెక్నాలజి రంగంలో నిత్యం ఎదురయ్యే పెను సవాళ్లను అధిగమించి పదేళ్లలో రూ.120 కోట్ల సంస్థగా నిలదొక్కుకునేలా చేయడం పట్ల పిఎస్ టెక్ హబ్ అధినేత పి. శ్రీరంగారావును శ్రీధర్ బాబు ప్రత్యేకంగా అభినందించారు. కరోనా సమయంలో ఎన్నో సంస్థలు మూతపడటమో, నష్టాలకు గురికావడమో జరిగిన విషయాన్ని ఆయన గుర్తు చేసారు. టెక్నాలజీ రంగంలో వస్తున్న విప్లవాత్మక ఆవిష్కరణలు, ఏఐ లాంటి సవాళ్లను ఎదుర్కొని 250 మంది ఉద్యోగులకు భరోసానివ్వడం సాధారణ విషయం కాదని శ్రీధర్ బాబు కొనియాడారు. వేగంగా విస్తరిస్తున్న ఏఐ ప్రభావాన్ని ఎదుర్కొనేలా వివిధ సంస్థల్లో పనిచేస్తున్న ఇంజనీర్ల నైపుణ్యాలను పెంచేందుకు ప్రభుత్వం సహకరిస్తోందని తెలిపారు. 'ఏఐ హబ్' పేరుతో ప్రత్యేక శిక్షణ సంస్థను ఏర్పాటు చేసి వచ్చే రెండు నెలల్లో రీస్కిల్లింగ్ కార్యక్రమాలు ప్రారంభిస్తామని శ్రీధర్ బాబు వెల్లడించారు.భారీ విస్తరణకు ప్రణాళికలు: పిఎస్ ఆర్ టెక్ హబ్ దేశంలోని అన్ని ప్రముఖ నగరాల్లో కార్యాలయాలను ఏర్పాటు చేసి సేవలను అందిస్తోందని డైరెక్టర్ పి. నమ్ముత తెలిపారు. వచ్చే మూడేళ్లలో దేశం వెలుపల కార్యాలయాలను విస్తరించి ఉద్యోగుల సంఖ్యను 1,000 కి పెంచుతామని వివరించారు. మంత్రి సూచన మేరకు చదువులు పూర్తయిన ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లకు శిక్షణనిచ్చి, ప్రతిభావంతులకు ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్టు వెల్లడించారు. కార్యక్రమంలో సంస్థ ఉద్యోగులు, క్లయింట్లు, పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

## గాంధీ భవన్ లో కాంగ్రెస్ సంబురాలు



**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:** హైద్రాబాద్ మే 4: కేరళ ఎన్నికలలో.... కాంగ్రెస్ పార్టీ కుటమీ ఘన విజయం సాధించిన నేపథ్యం లో జరుపుకున్నారు.మెట్టు సాయికుమార్ చైర్మన్ ఫిషరిస్.. నేతృత్వం లో గాంధీ భవన్ లో బాణా సంచా కాల్చి స్వీట్లు పంచిపెట్టుకొని సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా మెట్టు సాయికుమార్ మాట్లాడుతూ

డా,,బి. ఆర్ అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగం ఉన్నంత వరకు,ప్రజాస్వామ్యం ఉన్నంత మేరకు బీజేపీ కలలు కంటున్న కాంగ్రెస్ ముక్తా భారత్ అసాధ్యం.. ప్రజాస్వామ్యాలకు వేదిక అయిన కాంగ్రెస్ పార్టీ దేశంలో మళ్ళీ అధికారంలోకి వస్తుంది..బీజేపీ విభజన పేరుతో మతతత్వం పేరుమీద రాజకీయాలు చేయడమే శాశ్వతం అనుకుంటున్నారు..ప్రజాస్వామ్యం తప్పకుండా గెలుస్తుంది.కేరళ లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం పట్ల కేసీ వేణుగోపాల్ నాయకత్వంలో సతీషన్ , చేణితలకు అభినందనలు తేలిపారు.

ప్రజాబలం

05 మే 2026 మంగళవారం

# ఓటర్ విలక్షణ తీర్పు...

అధికారంలో ఉన్న పార్టీలు.. అభివృద్ధిని చేసి చూపించాలి. అంతేగానీ.. సంక్షేమ పథకాలు ఇస్తే సరిపోదు. ప్రజలు అలాంటి పార్టీలను తిరస్కరిస్తున్నారు బెంగాల్‌లో మోదీ ఎన్నికలకు ముందు.. మహిళల అకౌంట్లలో మనీ వేశారు. దాంతో మహిళల ఓట్లు తమకే అనుకున్నారు. అడ్డంగా ఫెయిల్ అయ్యారు. ఏపీలో వైసీపీ కూడా పథకాల ద్వారా గెలుస్తామని అనుకుంది. ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు. తమిళనాడులో డీఎంకే కూడా ఇలాగే దెబ్బైపోయింది. తెలంగాణలో బీఆర్ఎస్ కంటే.. ఎక్కువ పథకాలను ప్రకటించిన కాంగ్రెస్‌ని ప్రజలు గెలిపించారు. ఏపీలోనూ అదే జరిగింది. ప్రజలు పథకాలు ఎవరైనా ఇస్తారు.. ఎవరు ఎక్కువ ఇస్తే వారికే ఓటు అంటున్నారు. అదే సమయంలో.. పథకాలు మాత్రమే ఇస్తే, అలాంటి పాలనకు స్వస్తి పలుకుతున్నారు. అందువల్ల ఓటర్లను తక్కువ అంచనా వేసే పార్టీలకు షాకులు తప్పట్లేదు. తాజా ఫలితాలు ఇదే తెలియజేస్తున్నాయి. ప్రతీ రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలు బలంగా ఉంటాయి. అవి జాతీయ పార్టీలను ఎట్టి పరిస్థితుల్లో అధికారానికి రానివ్వకుండా చూసుకుంటాయి. కానీ.. కొన్నేళ్లుగా ఈ పరిస్థితి మారుతోంది. ముఖ్యంగా కేంద్రంలో నరేంద్ర మోదీ సారధ్యంలో బీజేపీ, ఎన్డీయే సర్కార్ 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రాంతీయ పార్టీలు గల్లంతవుతున్నాయి. ఇందుకు బీజేపీ వ్యూహాలు ఒక కారణమైతే, ఆ పార్టీల స్వయంకృత అపరాధాలు మరో కారణం. జమ్మూకాశ్మీర్‌లో ఎన్సీ, హర్యానాలో ఒడిశాలో బిజూ జనతాదళ్, పంజాబ్‌లో శిరోమణి అకాలీదళ్, బెంగాల్‌లో తృణమూల్, కర్ణాటకలో జేడీఎస్, మహారాష్ట్రలో శివసేన ఇలా ఎన్నో ప్రాంతీయ పార్టీలు.. తమ ఉనికిని కోల్పోతున్నాయి. అధికారానికి దూరమై, కనీసం ప్రతిపక్షాలుగా కూడా ప్రభావం చూపలేకపోతున్నాయి. ఇక కాంగ్రెస్ పార్టీ కూడా ప్రభావం చూపలేకపోతోంది. మరికొన్ని సందర్భాల్లో.. బీజేపీతో పొత్తు పెట్టుకున్న పార్టీలు బలహీనపడుతున్నాయి. ఇక్కడ బీజేపీ తన ఎదుగుదలకు పునాదిని నిర్మించుకుంటోంది. అది ఆ పార్టీలకు సమస్య అవుతోంది. కచ్చితమైన విధానాలు, సిద్ధాంతాలు, పట్టుదల, బలమైన వ్యూహాల వంటివి కమలం ఎదుగుదలకు కారణం అవుతున్నాయి. మొన్నటిదాకా బీహార్‌లో బలంగా ఉన్న జేడీయూ.. ఇప్పుడు బీజేపీకి అధికారాన్ని అప్పగించుకుంది. ఐతే.. సౌత్‌లో మాత్రం బీజేపీ పెనట్రేట్ అవ్వలేకపోతోంది. కర్ణాటక తప్పితే.. మిగతా రాష్ట్రాల్లో ప్రభావం చూపలేకపోతోంది. భాషా ప్రాంతీయతా భావం ఇక్కడ బలంగా ఉండటం కమలానికి సవాల్ అవుతోంది. అయినప్పటికీ.. దేశవ్యాప్తంగా ఆ పార్టీ విస్తరిస్తున్న తీరు మాత్రం.. సంచలనమే.తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో మనం ఒక కొత్త విషయాన్ని గ్రహించవచ్చు. ఏపీలో జనసేన పార్టీ ఒంటరిగా పోటీ చెయ్యకుండా.. టీడీపీతో కూటమిగా పోటీ చేసి.. గ్రాండ్ సక్సెస్ అయ్యింది. ఈ పొత్తు వల్ల ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలలేదు. కానీ తమిళనాడులో విజయ్ ఇలా చెయ్యలేదు. ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోలేదు. దాంతో.. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలినా.. ఎక్కువ ఓట్లు తనకే దక్కేలా చేసుకున్నారు. ఫలితంగా సింగిల్ లార్జెస్ట్ పార్టీగా ఇప్పుడు టీవీకే అవతరించింది. మెజార్టీ మార్క్ రాకపోయినా.. మరో 10 సీట్లతో పవర్ లోకి వచ్చేయవచ్చు. ఇందుకోసం చిన్న చిన్న పార్టీలతో పొత్తు పెట్టుకోవచ్చు. ఇలా ఒంటరిగా పోటీ చేసి బలమైన పార్టీగా ఎదగడం వల్ల ఇప్పుడు టీవీకే.. సొంతంగా అధికారంలోకి వచ్చే పరిస్థితిని తెచ్చుకుంది. ఈ ఛాన్స్ జనసేన తెచ్చుకోలేకపోయింది.ఏపీలో ఇప్పుడు జనసేన.. రెండో పెద్ద పార్టీగా ఉంది. కానీ.. టీడీపీతో పోల్చితే.. జనసేనకి ఉన్నవి 21 సీట్లే. నెక్స్ట్ ఎన్నికల్లో ఆ పార్టీ బలంగా ఎదగాలంటే.. ఒంటరిగా పోటీ చెయ్యాల్సి ఉంటుంది. కానీ.. 15 ఏళ్లు పొత్తుతోనే వెళ్తామని చాలాసార్లు డీసీఎం పవన్ కళ్యాణ్ చెప్పారు. అలా పొత్తుతో వెళ్లినంతకాలం.. జనసేన ఎదిగే అవకాశాలు ఉండవు. సీట్ల సర్దుబాటులో.. కొన్ని సీట్లతోనే సర్దుకోవాల్సి ఉంటుంది. అలాగే పవన్ కళ్యాణ్ సీఎం అయ్యే చాన్స్ కూడా మిస్సవుతుంది. అందుకే విజయ్.. ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోకుండా.. ఇప్పుడు సీఎం అయ్యే ఛాన్స్ పొందారు. ఇదే జనసేనకి మైనస్ అవుతుంటే.. విజయ్‌కి ప్లస్ అయ్యింది. అఫ్‌కోర్స్ తమిళ పాలిటిక్స్ వేరు, మన ఏపీ పాలిటిక్స్ వేరు.. కానీ పరిస్థితులు అలా అయ్యాయని అనుకోవచ్చువిజయ్ వంటి కొత్త నాయకుడు రాజకీయాల్లోకి అడుగుపెట్టడం, ఆయన పార్టీకి వచ్చిన ఆధిక్యాలు చూస్తే, సహజంగానే అందరి దృష్టి పడింది. దీని నుంచి అనుభవజ్ఞులైన నాయకులు సైతం గమనించగల కొన్ని విస్తృత రాజకీయ పాఠాలు ఉన్నాయి.ముఖ్యమైన పాఠాలలో ఒకటి కథనం, భావోద్వేగ అనుబంధ శక్తి. విజయ్ పట్ల ఆదరణకు కారణం, సంవత్సరాల తరబడి జాగ్రత్తగా తీర్చిదిద్దుకున్న తెరపై ఆయన ఉనికి. ఇది పెద్ద సంఖ్యలో మద్దతుదారులతో ఒక సిద్ధమైన భావోద్వేగ బంధంగా రూపాంతరం చెందింది. సినిమాల్లో ఆయన చెడును ప్రశ్నించే ధోరణి.. ప్రభుత్వాలకు ముఖ్యంగా బీజేపీకి వ్యతిరేకంగా నడుచుకునే ధోరణి.. ప్రాంతీయ తత్వం, ద్రవిడ వాదాన్ని బలపరిచింది. బీజేపీని వ్యతిరేకించేవారికి.. విజయ్ బలమైన సపోర్టర్‌గా నిలిచాడు.మరొక అంశం ప్రసంగాలు. విజయ్ ప్రసంగాలన్నీ దూకుడుగా, సూటిగా, సుత్తిలేకుండా సాగాయి. అలాగే.. ప్రభుత్వాన్ని దుమ్మెత్తిపోశాయి. పూర్తిగా డీఎంకేని బలంగా టార్గెట్ చేశారు. దాంతో డీఎంకేని వ్యతిరేకించేవారికి.. విజయ్.. బలమైన ఆల్టర్నేట్‌గా కనిపించాడు. అదే సమయంలో అన్నాడీఎంకే.. అంతర్గత కల్లోలాలతో.. బలమైన నాయకత్వాన్ని ప్రజలకు చూపలేకపోయింది. దీంతో.. ప్రభుత్వ వ్యతిరేక ఓటు.. టీవీకేకి షిఫ్ట్ అయ్యింది.మన తెలుగు రాష్ట్రాల్లో అభిమానులు.. ఓట్లు వేస్తారనే గ్యారెంటీ లేదు. ఈ కారణంగానే ఇదివరకు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్.. రెండుచోట్ల పోటీ చేసి కూడా ఓడిపోయారు. ఆ తర్వాత ఈ లోటును గుర్తించిన ఆయన.. 2024 అసెంబ్లీ ఎన్నికల సమయంలో.. అభిమానులను.. అభిమానం కాదు.. ఓటు వెయ్యాలి అని పదే పదే చెప్పడం వల్ల.. 100 శాతం స్ట్రైక్ రేటును సాధించగలిగారు. తమిళనాడులో తీరు వేరు అక్కడి ప్రజలు.. సినీ నేతలను విపరీతంగా అభిమానిస్తారు. అందువల్ల ఎన్నికల్లో పాల్గొనగానే.. బలంగా గెలిపిస్తారు. ఇది విజయ్‌కి బాగా సెట్ అయ్యింది.విజయ్ ఈ గెలుపు.. 27 నెలలది మాత్రమే కాదు. కొన్నేళ్లుగా ఆయన నిర్మించుకున్న అభిమాన సౌధానికి ఇది ప్రతిఫలం లాంటిది. బీజేపీకి వ్యతిరేకంగా ఆయన వినిపించిన వాణికి ఇది ప్రాంతీయ భాషా సపోర్టర్ల నుంచి వచ్చిన సపోర్టు లాంటిది. ఇలా విజయ్ వ్యక్తిత్వం, నాయకత్వం, మాట్లాడే తీరు, నడుచుకునే వ్యవహార శైలి అన్నీ కలిసి.. ఈ విజయం దక్కేలా చేశాయి. మరో వైపు 2024 లోక్‌సభ ఎన్నికల్లో మెజార్టీ మార్క్ రాక, 240 సీట్లకే పరిమితమైన బీజేపీ.. ఆ తర్వాత పుంజుకున్న విధానం ఓ చరిత్ర. వరుసపెట్టి మహారాష్ట్ర, హర్యానా, ఢిల్లీ ఇలా చాలా రాష్ట్రాల్లో అధికారంలోకి వస్తూ.. ఇప్పుడు 42 లోక్ సభ స్థానాలున్న బెంగాల్‌ని తమ సొంతం చేసుకుంది. అలాగే.. అసోం, పుదుచ్చేరిలో పట్టు నిలుపుకుంది. ఇది బీజేపీకి పెద్ద బూస్ట్. కమలానికి ఇదెలా సాధ్యమవుతుంది అంటే.. సింపుల్ ఆన్సర్ ఉంది. మిషన్ మోడ్. మిగతా పార్టీలు ఎన్నికలు వచ్చినప్పుడే.. మిషన్ మోడ్‌లో ఉంటాయి. బీజేపీ అలా కాదు.. ఎప్పుడూ అలాగే ఉంటుంది. చిన్న ఎన్నికను కూడా ఆ పార్టీ తేలిగ్గా తీసుకోదు. దేశమంతా తామే విస్తరించాలనే బలమైన కోరిక ఆ పార్టీని ముందుకు నడిపిస్తోంది. దానికి తోడు బలమైన సైద్ధాంతిక పునాది, హిందుత్వ వాదం, దేశభక్తి.. ఇవన్నీ కలిసి.. ఆ పార్టీని మిషన్ మోడ్‌లో ఉంచున్నాయి. వీటికి తోడు ప్రధాని మోదీ, అమిత్ షా ద్వయం.. నిరంతరం వ్యూహాలు రచిస్తూ.. పార్టీని ముందుకు తీసుకెళ్తున్నారు. నెక్స్ట్ తెలంగాణపై కమలం ఫోకస్ ఉండటంతో.. ఇక్కడి స్థానిక పార్టీల్లో ఇది కొంత కలవరం కలిగించే అంశంగా చెప్పుకోవచ్చు. ఐతే.. తెలంగాణలో బీజేపీ ఎదగగలదా అనేది అప్పుడే చెప్పలేం. ప్రస్తుతానికి తెలంగాణలో ఆ పార్టీ.. కాంగ్రెస్, బీఆర్ఎస్ తర్వాత మూడో స్థానంలో ఉన్నట్లు కనిపిస్తోంది. అందువల్ల టాప్‌కి చేరడం అంత తేలిక కాదు, అలాగని అసాధ్యమూ కాదు. ఇకపై తెలంగాణ పాలిటిక్స్ మరింత ఉద్ధృతంగా ఉండటం ఖాయమనుకోవచ్చు.

# తమిళనాడు రాజకీయాల్లో ప్రారంభమైన సరికొత్త శకం

మొదటి పేజీ తరువాయి

రెమ్యునరేషన్ వచ్చే సినిమాలను పూర్తిగా వదిలేయడం ఆయనపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంచింది. ప్రజాసేవకే ప్రాధాన్యం ఇస్తున్నానని ఇచ్చిన సందేశం ఓటర్లను బలంగా ఆకట్టుకుంది.

ఇక సిద్ధాంతపరంగా కూడా టీవీకే స్పష్టమైన దిశను చూపించింది. మత, కుల విభజనలకు దూరంగా ఉండే సెక్యులర్ భావజాలం, సామాజిక న్యాయం, సమానత్వం వంటి అంశాలను ముందుకు తీసుకెళ్లింది. పెరియార్, కామరాజర్, అంబేద్కర్ ఆలోచనలను సమన్వయం చేస్తూ అన్ని వర్గాలను ఆకర్షించే ప్రయత్నం చేసింది.

ప్రధాన బలంగా ఫ్యాన్ బేస్?

విజయ్‌కు ఉన్న భారీ ఫ్యాన్ బేస్ ఈ ఎన్నికల్లో ప్రధాన బలం అయింది. సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న విజయ్ మక్కల్ ఇయక్కం క్రమంగా శక్తిమంతమైన రాజకీయ క్యాడర్‌గా మారింది. రక్తదాన శిబిరాలు, విద్యా సహాయం, విపత్తుల సమయంలో సహాయక చర్యలు వంటి కార్యక్రమాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాయి. యువత మద్దతు టీవీకే విజయానికి కీలకం. మొదటిసారి ఓటు వేసిన యువత పెద్దఎత్తున విజయ్‌కు మద్దతు తెలిపారు. ఉద్యోగ అవకాశాలు, విద్యా సంస్కరణలు, పారదర్శక పరీక్షా విధానం వంటి హామీలు వారికి ఆకర్షణీయంగా మారాయి. మహిళల కోసం ప్రత్యేక సంక్షేమ పథకాలు కూడా సైలెంట్ ఓటును టీవీకే వైపు మళ్లించాయి.

ఓటర్లను ఆకట్టుకున్న విజయ్ వ్యక్తిత్వం

డిజిటల్ ప్రచారం కూడా పార్టీకి బలంగా పనిచేసింది. సోషల్ మీడియా వేదికల్లో విజయ్ అభిమానులు ముందుండి ప్రచారం నిర్వహించారు. వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ ద్వారా పార్టీ సిద్ధాంతాలు, మేనిఫెస్టో ప్రజలకు చేరేలా చేశారు. ఇది గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్రభావం చూపింది. విజయ్ వ్యక్తిత్వం కూడా ఓటర్లను ఆకట్టుకుంది. సాధారణ జీవనశైలి, ప్రజల్లోకి వెళ్లి మమేకం కావడం, అభిమానులతో దగ్గర సంబంధం పెట్టుకోవడం వంటి లక్షణాలు ఆయనను ప్రజలకు మరింత దగ్గర చేశాయి. అన్నాగా పిలిచే ఈ అనుబంధం ఓట్ల రూపంలో ప్రతిఫలించింది.

## ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో అసోం, పశ్చిమ బెంగాల్, పుదుచ్చేరిలో బిజెపి కూటమి ఘనవిజయం



హైదరాబాద్.మే 4 : సోమవారం వెలువడిన ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో అసోం, పశ్చిమ బెంగాల్, పుదుచ్చేరిలో బిజెపి కూటమి ఘనవిజయం సాధించిన నేపథ్యంలో, బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో ఉత్సాహభరిత వాతావరణంలో భారీగా సంబురాలు జరుపుకున్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు నాయకత్వంలో నాయకులు, కార్యకర్తలు కలిసి స్వీట్లు పంచుకుంటూ పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

ఈ వేడుకల్లో బిజెపి రాజ్యసభ సభ్యుడు డా.కె.లక్ష్మణ్ , బీజేఎల్పీ నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి , ఎమ్మెల్సీ అంజిరెడ్డి , బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు , బిజెపి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్.వి.సుభాష్ ఇతర సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# పదేళ్ల తర్వాత కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమికి పట్టం

మొదటి పేజీ తరువాయి

అంతకుముందు జరిగిన 2024 లోక్‌సభ ఎన్నికల్లో కూడా యూడీఎఫ్ మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుంది. ఇలా వరుస ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్? నేతృత్వంలోని యూడీఎఫ్? కూటమి రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి విజయం దిశగా అడుగులు వేసింది. పదేళ్ల పాటు ప్రతిపక్షంలో కూర్చున్న యూడీఎఫ్? కూటమి ఈసారి ఎలాగైనా గెలవాలనే లక్ష్యంగా పనిచేసింది. అంతర్గత విభేధాలను పక్కకుపెట్టి అన్ని పార్టీలు సమన్వయంతో పనిచేశాయి.

మేనిఫెస్టో హామీలు, రాహుల్ గాంధీ ప్రచారం

కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ గెలుపులో మేనిఫెస్టో కీలక పాత్ర పోషించింది. సంక్షేమ హామీలతో పాటు పరిపాలన సంస్కరణలతో కూడిన మేనిఫెస్టోను రూపొందించింది. ఇందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, కళాశాలకు వెళ్లే బాలికలకు నెలకు రూ. 1,000 సహాయం, రూ. 3,000 సంక్షేమ పింఛను, కుటుంబానికి రూ. 25 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా, యువ పారిశ్రామికవేత్తలకు రూ. 5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తామని హామీలు ప్రజలను ఆకర్షించాయి. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్? గాంధీ ప్రచారం కూడా కలిసివచ్చింది.

# ఫలించిన పొత్తులు అసోంలో బీజేపీ హ్యాట్రిక్ విజయం

అసోం మే 4 :అసోంలో బీజేపీ వరుసగా మూడోసారి విజయం సాధించి హ్యాట్రిక్ నమోదు చేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతీయ నాయకత్వం, ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ క్షేత్రస్థాయి వ్యూహాలు ఈ విజయానికి ప్రధాన కారణమయ్యాయి. అధికార ఎన్‌డీఏ కూటమిలోని ప్రాంతీయ పార్టీల మద్దతు, బీజేపీ జనరంజక ఎన్నికల మేనిఫెస్టో కూడా ఈ భారీ విజయంలో కీలక పాత్ర పోషించాయి. మొత్తం మీద ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు అనుగుణంగా కమలదళం విజయఢంకా మోగించింది. ఈ హ్యాట్రిక్ విజయంతో అసోంలో బీజేపీ పట్టు మరింత బలపడిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అసోంలో బీజేపీ హ్యాట్రిక్‌కు ఊతమిచ్చిన అసలుసిసలు కారనాలు అనేకం

నియోజకవర్గాల పునర్విభజన – కీలక మార్పు

2023లో నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ ద్వారా అసోంలోని మొత్తం 126 అసెంబ్లీ స్థానాల భౌగోళిక సరిహద్దులను మార్చారు. దీనివల్ల సీట్ల సంఖ్య 126గానే ఉన్నప్పటికీ, నియోజకవర్గాల పేర్లు, భౌగోళిక సరిహద్దులలో భారీ మార్పులు జరిగాయి. దాదాపు 23 పాత నియోజకవర్గాల పేర్లను రికార్డుల నుంచి తొలగించి, వాటిని పక్కన ఉన్న నియోజకవర్గాల్లో విలీనం చేశారు. ఈక్రమంలో ముస్లిం జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాలను ముక్కలు చేసి, వేర్వేరు నియోజకవర్గాల్లో కలిపారు. దీనివల్ల గతంలో ఒకే చోట నిర్ణయాత్మక శక్తిగా ఉన్న ఆ వర్గం ఓటర్లు, ఇప్పుడు వేర్వేరు చోట్ల మైనారిటీలుగా మారిపోయారు. ముస్లిం ఓటర్లు ఎక్కువగా ఉన్న రెండు, మూడు అసెంబ్లీ నియోజకవర్గాలను కలిపి ఒకే నియోజకవర్గంగా మార్చారు. ఫలితంగా, గతంలో మూడు సీట్లలో గెలిపించగలిగే ఓటర్లు, ఇప్పుడు కేవలం ఒకే సీటుకు పరిమితమయ్యారు.గతంలో అసోంలో ముస్లిం ఓటర్లు దాదాపు 35 నియోజకవర్గాల్లో కింగ్ మేకర్లుగా ఉండేవారు. కొత్త విభజన తర్వాత ఆ సంఖ్య 24–25కు పడిపోయింది. దీనివల్ల ముస్లిం ఓటుబ్యాంకుపై ఆధారపడిన ఆల్ ఇండియా యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఞా×ఖణఖీ) వంటి పార్టీల బలం తగ్గి, బీజేపీ కూటమికి రాజకీయంగా లబ్ధి చేకూరింది.

కాంగ్రెస్, ఏఐయూడీఎఫ్‌లకు చెక్

2021 అసోం ఎన్నికల్లో కాంగ్రెస్, ఏఐయూడీఎఫ్ కలిసి పోటీ చేశాయి. అప్పట్లో కాంగ్రెస్ 29, ఏఐయూడీఎఫ్ 16 సీట్లు గెల్చుకున్నాయి. కానీ ఈసారి ఈ రెండు పార్టీలు పొత్తు పెట్టుకోకపోవడం బీజేపీకి కలిసొచ్చింది. కాంగ్రెస్ నేత గౌరవ్ గొగోయ్ ఏఐయూడీఎఫ్‌ను ఒక మతతత్వ పార్టీగా అభివర్ణించారు. ఏఐయూడీఎఫ్‌తో పొత్తు పెట్టుకుంటే హిందూ ఓట్లు బీజేపీ వైపు మళ్లుతాయని, ఇది తమకు నష్టం కలిగిస్తుందని కాంగ్రెస్ భావించింది.ఇక ఇదే సమయంలో బీజేపీ మిత్రపక్షం అసోం గణ పరిషత్ (ఏజీపీ) ప్రకటించిన 26 మంది అభ్యర్థుల్లో 13 మంది ముస్లింలే ఉండటం గమనార్హం. ఈ పరిణామం ఏకకాలంలో కాంగ్రెస్, ఏఐయూడీఎఫ్ రెండింటికీ సవాల్ విసిరింది. దీంతో ముస్లిం మెజారిటీ స్థానాల్లో కాంగ్రెస్, ఏఐయూడీఎఫ్ మధ్య జరిగిన ఓట్ల చీలిక ఏజీపీ పార్టీకి కలిసొచ్చింది.

ఫలించిన పొత్తులు

అసోంలో బీజేపీ హ్యాట్రిక్ విజయం సాధించడంలో పొత్తులు అత్యంత కీలక పాత్ర పోషించాయి. ముఖ్యంగా ప్రాంతీయ, గిరిజన వర్గాల ఓట్లు చీలకుండా చూడటంలో ఈ పొత్తుల వ్యూహం ఫలించింది. రాష్ట్రంలో ఎన్‌డీఏ కూటమి తరఫున బీజేపీతో పాటు అసోం గణ పరిషత్ (ఏజీపీ), బోడోలాండ్ పీపుల్స్ ఫ్రంట్ (బీపీఎఫ్), రభా హసోంగ్ జౌతా మంచా (=ఎజీవీ) కలిసి పోటీచేశాయి. అస్సామీ అస్తిత్వానికి ప్రతీకగా నిలిచే ఏజీపీ పార్టీతో పొత్తు ద్వారా స్థానిక అసోమీయుల ఓట్లను బీజేపీ తనవైపు తిప్పుకుంది. ఇక బోడోలాండ్ టెరిటోరియల్ రీజియన్ (దీ=)లోని 15 స్థానాల్లో బీపీఎఫ్ పార్టీకి ఉన్న పట్టు బీజేపీకి పెద్ద ప్లస్ అయ్యింది. ఇక గిరిజన ప్రాంతాల్లో రభా హసోంగ్ జౌతా మంచా (=ఎజీవీ) పార్టీ మద్దతు బీజేపీకి అదనపు బలాన్ని ఇచ్చింది. సీట్ల సర్దుబాటులో ఏకాభిప్రాయం కుదరకపోవడంతో, 2026 మార్చిలో యునైటెడ్ పీపుల్స్ పార్టీ లిబరల్ (ఖుశూ) అధ్యక్షుడు ప్రమోద్ బోరో తమ పార్టీ స్వతంత్రంగా పోటీ చేస్తుందని ప్రకటించారు. దీంతో బీపీఎఫ్‌తో బీజేపీ చేతులు కలిపింది. నియోజకవర్గాల పునర్విభజన తర్వాత మారిన రాజకీయ పరిస్థితుల్లో, స్థానిక పార్టీలతో పొత్తు పెట్టుకోవడం వల్ల 100కు పైగా సీట్లలో బీజేపీ కూటమి గట్టి పోటీ ఇవ్వగలిగింది.

కాంగ్రెస్‌కు టఫ్ ఫైట్

ఇక కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన కూటమిలో రైజోర్ దళ్, అసోం జాతీయ పరిషత్ (ఏజేపీ), సీపీఎం, సీపీఐ(ఎంఎల్), ఆల్ పార్టీ హిల్ లీడర్స్ కాన్ఫరెన్స్ ఉన్నాయి. కాగితంపై చూస్తే, కాంగ్రెస్ నేతృత్వంలోని ఆరు పార్టీల కూటమి చాలా బలంగా కనిపిస్తోంది. కానీ వీటిలో 5 పార్టీలకు గత అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం రెండే సీట్లు వచ్చాయి. వాటి ప్రభావం కొన్ని ప్రాంతాలకే పరిమితం, సంస్థాగత బలం చాలా తక్కువ. 2026 అసెంబ్లీ ఎన్నికలకు ముందు అసోం కాంగ్రెస్‌కు పెద్ద దెబ్బ తగిలింది. సీనియర్ నాయకులు భూపేన్ బోరా (అసోం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు), ప్రద్యుత్ బోర్డోలోయ్ (సిట్టింగ్ నాగావ్ ఎంపీ) రాజీనామా చేసి బీజేపీలో చేరారు. కాంగ్రెస్ కూటమి ఓ వైపు బీజేపీ కూటమి నుంచి,



మరోవైపు ఏఐయూడీఎఫ్ నుంచి టఫ్ ఫైట్‌ను ఎదుర్కొంది. ఈ అంశాలు కాంగ్రెస్ కూటమి ఓటమికి, బీజేపీ కూటమి గెలుపునకు దారితీశాయి.

సీఎం హిమంత ప్రజాదరణ

అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మకు ఉన్న వ్యక్తిగత ప్రజాదరణ బీజేపీకి ప్లస్ పాయింటుగా మారింది. ఆయన ఆశీర్వాద్ యాత్ర ద్వారా అన్ని వయసులు, అన్ని వర్గాల ప్రజలకు చేరువ అయ్యారు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాల అభివృద్ధిలో సీఎం హిమంత ప్రభుత్వం పనితీరు ప్రజలకు స్పష్టంగా కనిపించింది. బీజేపీ సర్కారు సంక్షేమ పథకాలతో ప్రజలు కనెక్ట్ అయ్యారు. బంగ్లాదేశ్ నుంచి అసోంలోకి అక్రమ వలసలపై కొనసాగుతున్న తీవ్ర వ్యతిరేకత అనేది బీజేపీకి అడ్వాంటేజీగా మారింది. ఈ అంశాలను పోలింగ్ బూత్ స్థాయిలో ప్రజల వద్దకు చేరవేయడంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ల సంస్థాగత యంత్రాంగం సక్సెస్ అయింది.

## ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి ,జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తక్షణమే స్పందించాలని సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఆర్డీఓ కార్యాలయం నిర్మల్, సబ్ కలెక్టర్ కార్యాలయం బైంసాలో డివిజన్ వారీగా ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మారుమూల గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే గణనలో భాగంగా నిర్వహిస్తున్న సెల్ఫ్ ఎన్యుమరేషన్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని సూచించారు. అధికారులు తప్పనిసరిగా సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రావిర్యాలలో వీ కే ఎఫ్ ఎస్ టి వృద్ధాశ్రమానికి భూమిపూజ



రంగారెడ్డి జిల్లా మే 4,: రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదరిగూడ మండలం రావిర్యాల గ్రామంలో ఎన్నారై వరప్రసాద్ గురజాపు విరాళంగా ఇచ్చిన 2000 గజాల స్థలంలో విశ్వకర్మ ఫౌండేషన్ అండ్ సేవా ట్రస్ట్ 'విశ్వకర్మ ప్రకృతి వనం' పేరిట వృద్ధాశ్రమ భవన నిర్మాణానికి పూజ చేసి, పునాది కార్యక్రమం జరిపారు. అనంతరం జరిగిన 1సమావేశంలో విశ్వకర్మ ఫౌండేషన్ అండ్ సేవ ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ తుంపాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తమ సేవా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ మల్లికార్జున రావు



చిరకాల స్వప్నం సాకారం చేసే దిశగా ఈరోజు వృద్ధాశ్రమ భవన నిర్మాణానికి పునాది వేయడం జరిగిందని, ఈ బృహత్తర కార్యక్రమంలో తమతో పాటు వెస్సో ట్రస్ట్, విశ్వంలో విలీనం సేవా ట్రస్ట్, విశ్వకర్మ ఆర్ట్ ఫౌండేషన్, చైతన్య స్రవంతి ట్రస్ట్ వంటి విశ్వకర్మీయ సేవా సంస్థలు కూడా చేదోడు వాదోడుగా ఉండి, ఈ ప్రాజెక్టులో భాగస్వాములుగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కుతుబుల్లాపూర్, ప్రగతి నగర్, షాద్నగర్, మరియు ఇతర ప్రాంతాల నుండి నాయకులు హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా ఏసిపి కెఎం కిరణ్ కుమార్, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ ఇడికోజు వెంకటాచారి హాజరయ్యారు.విశిష్ట అతిథులుగా డాక్టర్ దాకోజు కష్యప్, డాక్టర్ దాకోజు బాలాజీ, పారిశ్రామికవేత్త కర్రి సూర్యనారాయణ మూర్తి, కొచ్చెర్ల సూర్య భాస్కర రావు, బిల్డర్పోలోజు రవీంద్ర చారి, తదితరులు హాజరయ్యారు.ప్రత్యేక అతిథులుగా బంగారు తాతారావు, పెంట శ్రీనివాస ఆచార్య, కడారు వీరబ్రహ్మం, తదితరులు హాజరయ్యారు.

## ఘనంగా కోటి పార్థివలింగార్చన మహోత్సవం



కామారెడ్డి మే 4: శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో కామారెడ్డి అశోక్ నగర్ లోని శ్రీ మానస దేవిదేవాలయ ప్రాంగణము లో శ్రీ గందెమల్లేశ్వరి స్నేహ బృందం పర్యవేక్షణలో కోటి పార్థివలింగార్చన మహోత్సవము అత్యంత వైభవముగా జరిగినది . ముందుగా దీపారాధన, కలశస్థాపన ,గణపతి ,గౌరీపూజ ,నవగ్రహ ఆరాధన ,మరియు భక్తులు పుట్టమన్ను చేత 108 పార్థివ లింగములు చేసి ఆ శివలింగాలకు పంచామృత అభిషేకము రుద్రాభిషేకము, భస్మార్చన ,పుష్పార్చన ,బిల్వార్చన, ధూప, దీప ,నైవేద్యములతో పూజ చేసిరి. శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి మరియు బాసర శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధా శ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శివ శ్రీ నిర్మల అంబికానాథ శర్మ పూజాది కార్యక్రమములు చేయించి మాట్లాడుతూ బాసర క్షేత్రంలో 12 జ్యోతిర్లింగాల దేవాలయం ఈశాన్య భాగమున కోటి పార్థివలింగ స్తూపము నిర్మించినామని అందులో కోటి (పార్థివ)శివలింగములను స్థాపన చేయ దలచినామని , కోటిలో 90 లక్షల శివలింగాలను భక్తులతో చేయించడం, స్థాపన చేయడము జరిగినదని ,ఇంకా 10 లక్షలు లింగాలు చేయవలసి ఉన్నవని మరియు ఆసక్తి గల మహిళా బృందం వారు 9948332032 సంప్రదించి వారి వివరాలు తెలిపినచో పుట్టమన్ను ఉచితముగా ఇచ్చి మీతో శివలింగాలు మరియు పూజ కార్యక్రమాలు చేయించి అట్టి లింగములను కోటి పార్థివలింగ స్తూపం యందు నిక్షిప్తం చేయబడును అని శర్మతెలిపినారు.. ఈ కార్యక్రమ నిర్వాహకులు లక్ష్మీ సౌభాగ్యవతి గందె మల్లేశ్వరి మాట్లాడుతూ వైశాఖ మాసంలో సోమవారం శివార్చన పార్థివలింగార్చన చేయడం , చేయించడం మిక్కిలి ఆనందం కలగజేసిందని అన్నారు. బాసర సరస్వతీ స్తూప పార్థివ లింగస్తుప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిర వ్యవస్థాపక అధ్యక్షులు శివశ్రీ నిర్మల అంబికానాథశర్మ ను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. దేవాలయ పరిసర కాలిని వాసులు మరియు దేవాలయ ఆలయ ప్రధాన అర్చకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కామారెడ్డి వాసులు శ్రీ విజయలక్ష్మి సదా శివ నగర్ లో, అంజని బాన్సువాడ లో లావణ్య దోమకొండ లో కోటి పార్థివ లింగ పూజ లోక కల్యాణం కొరకు చేయిస్తామని అన్నారు.

## డీజీపీ సీవీ ఆనంద్ను కలిసి శుభాకాంక్షలు టెలిపిన రామచంద్ర రావు



హైద్రాబాద్ మే 4: నూతనంగా తెలంగాణ రాష్ట్ర డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సీవీ ఆనంద్ ని సోమవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎం.రామచంద్ర రావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశాను. ఈ కార్యక్రమం లో బీజేఎల్పీ నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి , ఎంపీలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి తదితరులు డిజిపి ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు..

## "ప్రపంచ దేశాల మధ్య శాంతికి వారధిగా మోదీ అంతర్జాతీయ వేదికపై మారుమోగుతున్న భారత్ ఖ్యాతి!"



న్యూ డిల్లి మే 4 ;నరేంద్ర మోదీ నాయకత్వం ప్రపంచ దేశాల మధ్య శాంతిని నెలకొల్పడంలో మరియు అంతర్జాతీయ సమస్యలను పరిష్కరించడంలో భారత ప్రధాని మోదీ కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రపంచ నాయకులు కొనియాడుతున్నారు.

భారత్ – ఇజ్రాయెల్ స్నేహం: ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ మరియు ఇజ్రాయెల్ దేశాలు కలిసి పోరాడుతాయని, భారత్ ఎప్పుడూ శాంతికి మద్దతుగా నిలుస్తుందని ఇజ్రాయెల్ రాయబారి పేర్కొన్నారు.

## ప్రజాపాలన .....ప్రగతి ప్రణాళిక

కుత్బుల్లాపూర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన ? ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం సందర్భంగా, కొంపల్లి లోని కె.వి.ఆర్ ఫంక్షన్ హాల్లో సీఈఓ కాంతమ్మ అధ్యక్షతన నిర్వహించినకుత్బుల్లాపూర్ నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని ముఖ్యఅతిథులుగా పాల్గొని జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించిన ,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు నేరుగా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నాయని అన్నారు. పేదలు, రైతులు, మహిళలు, యువత, మైనారిటీ వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రత్యేకంగా మైనారిటీ వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోందని, మైనారిటీ యువతకు ఉచిత స్కూటీలు, మహిళలకు ఉచిత కుట్టుమిషన్లు అందించడం ద్వారా వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ స్వావలంబన దిశగా ప్రభుత్వం ముందుకెళ్తోందని స్పష్టం చేశారు. ఈ పథకాలు మైనారిటీ కుటుంబాల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి ఇప్పటివరకు మైనారిటీ మహిళలకు సుమారు 400 ఉచిత కుట్టుమిషన్లు పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కుట్టుమిషన్లు మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, వారి కుటుంబాల ఆర్థిక స్థిరత్వాన్ని మెరుగుపరచడంలో కీలకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.అలాగే ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కరించడమే ప్రజా పాలన యొక్క ముఖ్య ఉద్దేశమని, ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాలు అందేలా కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేయాలన్నారు.

## అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ ఓటమి



కొళత్తూర్ (చెన్నయ్) తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ ఓటమి పాలయ్యారు. కొళత్తూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన ఆయన, టీవీకే అభ్యర్థి వీఎస్ బాబు చేతిలో 9వేల ఓట్ల తేడాతో పరాజయం చెందారు. కొళత్తూరు నుంచి వరుసగా మూడుసార్లు గెలిచిన సీఎం స్టాలిన్, ఈ ఎన్నికల్లో విజయం సాధించలేకపోయారు. 1996 తర్వాత స్టాలిన్ ఓడిపోవడం ఇదే తొలిసారి. ఎన్నికల ఫలితాల్లో ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ టీవీకే గెలుపు దిశగా దూసుకుపోతోంది. స్టాలిన్ తనయుడు ఉదయనిధి స్టాలిన్ మాత్రం ఆధిక్యంలో కొనసాగుతున్నారు. మాజీ సీఎం, ఐవీఖ నేత పన్నీర్ సెల్వం బోడినాయకనూర్ నియోజకవర్గంలో ఆధిక్యంలో ఉన్నారు. ఐవీఖ ఓటమి ఖాయం కావడంతో చెన్నైలోని పార్టీ కార్యాలయం వద్ద సంబరాల కోసం ఏర్పాటు చేసిన టెంట్లను తీసివేశారు.

## దేశంలో కమ్యూనిస్టుల అధికారపర్వానికి తెర



న్యూ డిల్లి 4; మాకేరళలో లెఫ్ట్ దేశంలో కమ్యూనిస్టుల అధికారపర్వానికి తెరపడింది.డెమొక్రటిక్ ఫ్రంట్? (ఎల్?డీఎఫ్?) ఓటమితో, దేశంలో కమ్యూనిస్టుల అధికారపర్వానికి తెరపడింది. దశాబ్దాలపాటు దేశంలో ఏదో ఒక చోట అధికారంలో కొనసాగిన లెఫ్ట్ పార్టీలు, తమ చివరి కంచుకోటను కూడా కోల్పోయాయి. ఈ దారుణ పరిస్థితికి గల కారణాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం.

కేరళలో గత పదేళ్లపాటు సీపీఐ(ఎం) నేతృత్వంలోని ఎల్?డీఎఫ్? అధికారంలో ఉంది. కానీ ఈ అసెంబ్లీ ఎన్నికల్లో అది ఘోరంగా ఓటమి పాలైంది. దీనితో గత 49 ఏళ్లలో తొలిసారి ఏ రాష్ట్రంలోనూ కమ్యూనిస్టు పార్టీలు అధికారం లేని పరిస్థితి ఏర్పడింది. ఇది భారత రాజకీయాల్లో కమ్యూనిస్టులకు తీవ్రమైన గడ్డుకాలంగా స్పష్టంగా సూచిస్తోంది.

భారత్?లో కమ్యూనిస్టుల ప్రస్థానం

భారతదేశంలో 1920 నుంచి కమ్యూనిస్ట్ భావజాలం మొదలైంది. 1925లో కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సీపీఐ) అధికారికంగా స్థాపించబడింది. రష్యాలోని బోల్షివిక్ విప్లవ స్ఫూర్తితో ప్రారంభమైన కమ్యూనిస్టు పార్టీ, వలసవాద వ్యతిరేక పోరాటాల్లో కీలక పాత్ర పోషించింది. అయితే బ్రిటీష్ పాలకుల నిషేధాలు, అణచివేత ధోరణి వల్ల కమ్యూనిస్టులు అజ్ఞాతంలో పనిచేయాల్సి వచ్చింది.

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత చైనా, సోవియట్ యూనియన్? (ఆనాటి రష్యా) భావజాలాల మధ్య విభేదాలు వచ్చాయి. అంతేకాదు పార్లమెంటరీ వ్యవస్థపై కూడా కమ్యూనిస్టుల మధ్యభిన్నాభిప్రాయాల కారణంగా 1964లో పార్టీ చీలిపోయింది. అప్పుడే సీపీఐ (మార్క్సిస్ట్?) ఆవిర్భవించింది.

లెఫ్ట్ పార్టీల స్వర్ణయుగం

కేరళ :

ప్రపంచంలోనే మొదటిసారిగా ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన కమ్యూనిస్టు ప్రభుత్వం 1957లో కేరళలో ఈఎంఎస్? నంబూద్రిపాద్ నేతృత్వంలో ఏర్పడింది. అప్పటి నుంచి కేరళలో లెఫ్ట్ పార్టీల హవా అలా కొనసాగుతూనే వచ్చింది. యూడీఎఫ్? మధ్యలో పాలన కొనసాగించినప్పటికీ, 2016లో కేరళలో అధికారంలోకి వచ్చిన ఎల్?డీఎఫ్?, 2021లోనూ తన పట్టును నిలుపుకుంది. ముచ్చటగా మూడోసారి కూడా విజయం సాధించాలని భావించినప్పటికీ, చుక్కెదురైంది.

బంగాల్? :?

1977 నుంచి 2011 వరకు అంటే 34 ఏళ్లపాటు బంగాల్?లో లెఫ్ట్ ఫ్రంట్ ఏకఛత్రాధిపత్యంగా పాలన కొనసాగించింది. భూ సంస్కరణలు చేపట్టి, గ్రామీణ పంచాయతీలను బలోపేతం చేసింది. అయినప్పటికీ పారిశ్రామిక రంగ వృద్ధి లేకపోవడం, సింగూరు, నందిగ్రామ్ వివాదాలు మొదలైనవి కమ్యూనిస్టుల పాలనపై విమర్శలు వెల్లువెత్తేలా చేశాయి. ఈ తరుణంలోనే 2011లో మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్? (టీఎంసీ) కమ్యూనిస్టులను చిత్తుగా ఓడించి అధికారంలోకి వచ్చింది. ఈ విధంగా బంగాల్?లో కమ్యూనిస్టుల శకం ముగిసింది. గత 15 ఏళ్లపాటు బంగాల్?లో మమతా బెనర్జీ పాలనే కొనసాగింది. ఈ 2026లో అక్కడ టీఎంసీ సర్కార్?ను కూలదోసి బీజేపీ అధికారం దక్కించుకుంది. కమ్యూనిస్టులు ఏ మాత్రం ప్రభావం చూపలేకపోయారు.

లిత్రిపుర లి

ఈశాన్య భారత రాష్ట్రమైన త్రిపురలోనూ 25 ఏళ్లకు పైగా లెఫ్ట్? పాలన కొనసాగింది. అయితే 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ దెబ్బకు కమ్యూనిస్టులు అధికారం కోల్పోయారు. ఇక ఆంధ్రప్రదేశ్?, బిహార్?, ఒడిశా లాంటి రాష్ట్రాల్లో గతంలో కమ్యూనిస్టులకు కొంత బలం ఉన్నప్పటికీ, అది క్రమంగా తగ్గుతూ వచ్చింది.

## గన్ ఫౌండ్రీ డివిజన్ ప్రెసిడెంట్ రోసి ఆధ్వర్యంలో పోస్టు కార్డు ఉద్యమం



**నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:**ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కాలంబ ఆదేశాల మేరకు, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ సూచనలతో, ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ పోస్ట్ కార్డులపై సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.

ఖైరతాబాద్ జిల్లాలోని గోషామహల్ అసెంబ్లీలో గన్ ఫౌండ్రి డివిజన్ ప్రెసిడెంట్ రోసి ఆధ్వర్యంలో పోస్టుకార్డులపై, 33% రిజర్వేషన్ మహిళ బిల్లును వెంటనే అమలు చేయాలని కోరుతూ, మహిళ ఆరక్షన్ ఆజ్ కరో అబికరో అనే నినాదంతో పోస్టుకార్డులపై సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నారీ శక్తి వందన్ ఆదినీయం 2023 మహిళా రిజర్వేషన్ బిల్లులో ఎస్సీ ,ఎస్టీ మహిళలతో పాటు ఓబిసి మహిళలను కూడా చేర్చండి అని రాయడం జరిగింది. ఈ పోస్టు కార్డులను నేరుగా ఢిల్లీలోని ప్రధానమంత్రి కార్యాలయానికి పోస్ట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ తో పాటు ఖైరతాబాద్ జిల్లా సెక్రెటరీ మేరీ , గోషామాయిల్ కాంసెన్సీ ప్రెసిడెంట్ ఫర్జానా బేగం, డివిజన్ ప్రెసిడెంట్ రోజి, అనురాధ మరియు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఏపీలో స్వచ్ఛ రథాలు

విజయవాడ, మే 4 ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ ఇప్పుడు ఒక సామాజిక ఉద్యమంగా మారింది. "మన పారిశుధ్యం.. మన ఆరోగ్యం.. మన బాధ్యత" అని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపు క్షేత్రస్థాయిలో ఫలితాలను ఇస్తోంది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో పురుడుపోసుకున్న 'స్వచ్ఛ రథాలు' పల్లెల్లో చెత్తను సంపదగా మారుస్తూ సరికొత్త రికార్డులు సృష్టిస్తున్నాయి.గత ఏప్రిల్ నెలలో ఈ స్వచ్ఛ రథాలు సాధించిన ప్రగతి అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా పల్లెల నుంచి రికార్డు స్థాయిలో సుమారు 19 లక్షల కేజీల పొడి చెత్తను ఈ రథాలు సేకరించాయి. కేవలం సేకరించడమే కాకుండా, 'చెత్త నుంచి సంపద' సృష్టి అనే యజ్ఞంలో భాగంగా ఆ వ్యర్థాలకు బదులుగా రూ. 3.32 కోట్ల విలువైన నిత్యవసర వస్తువులను ప్రజలకు పంపిణీ చేశారు. అంటే?. ఒకప్పుడు పనికిరాదని పారేసిన వస్తువులే నేడు గ్రామీణ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలుస్తున్నాయిప్రభుత్వం చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమాన్ని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లేందుకు టాలీవుడ్ ప్రముఖ నటుడు నాని తన వంతు సహకారాన్ని అందించారు. పారిశుధ్యంపై అవగాహన కల్పించే ప్రచార కార్యక్రమాల్లో ఆయన భాగస్వాములయ్యారు.తడి చెత్త, పొడి చెత్తను వేరు చేయమని చెప్పడమే కాకుండా, అలా చేసిన వారికి బహుమతులు ఇచ్చి ప్రోత్సహించడం గొప్ప ఆలోచన అని నాని అభిప్రాయపడ్డారు. "పర్యావరణం కోసం పవన్ కల్యాణ్ చేస్తున్న ఈ కృషికి అభినందనలు. మీకు మద్దతుగా నిలిచే కోట్లాది మందిలో నేను కూడా ఒకడిని" అంటూ నాని తన అభిమానాన్ని చాటుకున్నారు."గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణను సులభతరం చేసేందుకు కూటమి ప్రభుత్వం స్వచ్ఛరథాలను తీసుకువచ్చింది. వీటి గురించి ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు అడిగిన వెంటనే తన వంతు సహాయ సహకారాలు అందించిన నానికి పవన్ కళ్యాణ్ తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం" అంటూ ఉపముఖ్యమంత్రి కార్యాలయం ఓ ప్రకటన కూడా విడుదల చేసిందిభవిష్యత్తు తరాలకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు ఈ పథకంలో ఒక వినూత్న కోణాన్ని చేర్చారు. ప్రతి గురువారం ఈ స్వచ్ఛ రథాలు నేరుగా పాఠశాలల వద్దకు వెళ్తాయి. విద్యార్థులు తమ ఇళ్ల నుంచి సేకరించిన పొడి చెత్తను అక్కడ అందజేస్తే, దానికి బదులుగా వారికి అవసరమైన పెన్నులు, పెన్సిళ్లు, పుస్తకాలు వంటి స్టేషనరీ సామాగ్రిని అందిస్తున్నారు. ఈ విధానం వల్ల పిల్లల్లో వ్యర్థాల నిర్వహణపై చిన్నతనం నుంచే బాధ్యత పెరుగుతోంది.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన 'స్వచ్ఛ భారత్' స్ఫూర్తితో, ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశించిన 'స్వచ్ఛ ఆంధ్రా' లక్ష్యాలను చేరుకోవడమే ఈ స్వచ్ఛ రథాల ప్రధాన ఉద్దేశం. కేవలం రోడ్లను శుభ్రం చేయడమే కాకుండా, ఆ చెత్తను రీసైక్లింగ్ చేసి ఆర్థిక ప్రయోజనాలు కల్పించడం ద్వారా గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణను స్వయం సమృద్ధి దిశగా తీసుకెళ్తున్నారు. ఈ విప్లవాత్మక మార్పు పల్లె ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే కాకుండా? ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి బాటలు వేస్తోంది.

# వైసీపీ గ్రాఫ్ పెరిగిందా...

విజయవాడ, మే 4, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. అందులో మూడు ప్రధాన పార్టీలు ఉన్నాయి. తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అతి పెద్ద పార్టీగా క్షేత్ర స్థాయి వరకు విస్తరించి ఉన్న పార్టీ. ఆ పార్టీ చరిత్ర నాలుగు దశాబ్దాలు. ఇకపోతే జనసేన పార్టీకి సినీ గ్లామర్ ఇమేజ్ ఉన్న పవన్ కళ్యాణ్ అధినేత. ఒక బలమైన సామాజిక వర్గం మద్దతు కూడా ఉన్నది. ఇక కేంద్రంలో నరేంద్ర మోడీ వంటి ఆకర్షణీయమైన నాయకత్వం బిజెపికి శ్రీరామరక్షగా ఉంది. అలాగే కూటమి ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం అండగా ఉండడం కూడా మరో సానుకూల పరిణామం. ఇక ప్రతిపక్షం వైపు చూస్తే వైసిపి ఉంది. ఆ పార్టీ మూడు సార్లు ఎన్నికల్లో పోటీ చేస్తే ఒకసారి మాత్రమే గెలిచింది. వైసీపీకి సర్వసత్తాక నాయకుడు వైఎస్ జగన్. 2019కి ముందు జగన్ కి ఉన్న ఇమేజ్ ఆకాశాన్ని అంటింది. దానికి కారణం తీసుకుంటే వైయస్సార్ వంటి ప్రజాకర్షణ కలిగిన నాయకుని కుమారుడిగా జగన్ ఆకర్షించారు. అదే విధంగా జగన్ కూడా దూకుడు తో కూడిన రాజకీయం అప్పట్లో చేస్తూ వచ్చారు. ఇవన్నీ కలసి వైసీపీ అధికారంలోకి వస్తే ఖచ్చితంగా మంచి జరుగుతుందని భావించి అన్ని వర్గాలు 2019 ఎన్నికల్లో ఆ పార్టీకి పట్టం కట్టాయి. అయితే 2024లో వైసీపీ ఓటమి చెందాక గత రెండేళ్ళలో వైసీపీలో పెద్దగా ఉత్సాహం అయితే ప్రోత్సాహం కనిపించట్లేదు అని అంటున్నారు. ఆ పార్టీ అధినాయకుడు కూడా తరచూ జనాల్లోకి రావట్లేదు, ఈ నేపథ్యంలో చూస్తుండగానే కాలం గడిచిపోతోంది.ఇక అధికార కూటమి కీలక ఘట్టంలోకి ప్రవేశించింది. అంటే ప్రభుత్వం పట్ల ప్రజలకి అమ్మ నెమ్మదిగా అసంతృప్తి బాహటం అయ్యేందుకు అవకాశం ఉన్న వాతావరణ అన్న మాట. వివిధ వర్గాలలో అది బయటపడే సమయానికి అందుబాటులో ఉన్న ప్రతిపక్షం దాన్ని అందిపుచ్చుకోవడం ద్వారా బలోపేతం అవుతుంది. ఇది ఎక్కడైనా జరిగే సహజ రాజకీయ ప్రక్రియ. ఆంధ్రప్రదేశ్ లో చూస్తే అటువంటి పరిస్థితి ఉందా అన్నది ప్రశ్న ఎదురవుతోంది. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ ప్రధాన ప్రత్యక్షంగా ఉంది, 40 శాతం ఓటు బ్యాంకు కూడా పార్టీకి ఉంది. కేవలం 11 సీట్లు అని ఆ పార్టీని కొట్టి పారేయడానికి లేదు. పైగా మాజీ ముఖ్యమంత్రి హోదాలో ఒక ఇమేజ్ ఉన్న అధినేతగా జగన్ వైసీపీకి నాయకత్వం వహిస్తున్నారు. ఇంకా చెప్పాలంటే ఒక బలమైన సామాజిక వర్గం అండ కూడా ఆ పార్టీకి ఆంగ బలం అర్ధ బలం కూడా ఉన్నాయి .ఇక ఇన్ని రకాలుగా అనుకూలతలు ఉన్నా కూడా వైసీపీ జనంలోకి ఊహించినంతగా వెళ్ళలేకపోతోంది. పార్టీ నాయకులు కూడా మీడియాకే పరిమితం అవుతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు వందలూ వేలుగా కనిపించిన నాయకులు ఇప్పుడు ఐదు పదిగా మాతమే కనిపిస్తున్నారు. అది కూడా మీడియాలోనే ఎక్కువగా కనిపిస్తున్నారు. ఇక అధినేత కూడా జనంలోకి వెళ్ళడం పాదయాత్రతోనే అన్నట్టుగా ఆలోచిస్తున్నారని ప్రచారంగా ఉంది. ఇవన్నీ పక్కన పెడితే రెండేళ్ల కూటమి పాలన పూర్తి చేసుకున్న సమయంలో సహజంగా ఏర్పడే ప్రజా వ్యతిరేకత అలాగే ఎంతో కొంత అసంతృప్తి ప్రతిపక్షానికి కలసి రావాలి. అదే విధంగా వైసీపీ గ్రాఫ్ ఈసరికే ఎంతో కొంత పెరిగి ఉండాలి. అంటే ఆ పార్టీకి 2024 లో వచ్చిన 40 శాతం ఓటు బ్యాంకుకి కనీసం రెండు మూడు శాతం అదనంగా పెరిగి ఉండాల్సింది. కానీ పరిస్థితి చూస్తే ఆ విధంగా కనిపించట్లేదు అని ఫ్యాన్ పార్టీలోనే చర్చ సాగుతోంది. కూటమి పట్ల వ్యతిరేకత ఉందని వైసీపీ నేతలు అంటున్నా అది తమ పార్టీ వైపుగా సానుకూలంగా మారకపోవడమేంటి అని వైసీపీలో తర్జనభర్జన పడుతున్నారని టాక్. వైసీపీ ఈ విషయంలో ఏం చేసింది ఏం చేయాలి అన్నదానిమీద కూడా పార్టీ సీనియర్లు కొంతమంది మదనపడుతున్నారని అంటున్నారు. అధినేత చూస్తే ఇప్పట్లో జనంలోకి వచ్చే అవకాశం అన్నది లేదు. దాంతో కూటమి పట్ల ఏమాత్రం అయినా ఏర్పడిన వ్యతిరేకత సానుకూలంగా మార్చుకోవాలని వైసీపీ చేస్తున్న ప్రయత్నాలు పెద్దగా సక్సెస్ కావట్లేదు అని అంటున్నారు. రెండేళ్ల పరిపాలన తర్వాత కూడా కూటమి ఇంకా అదే దూకుడు ప్రదర్శిస్తూ ముందుకు సాగుతోంది. ఎన్నికల ముందు వైసీపీని ఏ విధంగా చీల్చి చెండాడుతూ విమర్శలు చేసిందో అదే విధంగా ఇప్పుడు కూడా చేస్తోని. దానికి ధీటైన కౌంటర్లు వైసీపీ నుంచి రావడం లేదని అంటున్నారు. అవి జనంలోకి : దాంతో గొడ్డలి పార్టీ అని జగన్ మానసిక వ్యాధితో బాధపడుతున్నారని కూటమి పెద్దలు చేస్తున్న విమర్శలు జనంలోకి మెల్లగా వెళుతున్నాయా అన్న ఆందోళన కూడా వైసీపీ వర్గాల్లో ఉంది. కూటమి ప్రభుత్వం మీద పోరాటం చేసే విధంగా వైసీపీ తగినంత సరంజామాతో ముందుకు రాలేకపోతోంది. ఇవన్నీ చూస్తూ ఉంటే పుణ్య కాలం గడుస్తోందా అన్నది ఒక ప్రశ్న. అధినాయకత్వం విషయం చూస్తే పాదయాత్రతోనే అన్ని మారిపోతాయన్నట్లుగానే ఉంది. దీంతో వైసీపీ గ్రాఫ్ పెరగకపోతే కనుక రానున్న కాలంలో ఇబ్బందులు వస్తాయని కూడా సీనియర్ల అంతర్మధనం చెందుతున్నట్లుగా తెలుస్తోంది.

# ఏపీలో మూడో ఫ్రంట్ సాధ్యమేనా

నెల్లూరు, మే 4, ఏపీలో కొత్త పార్టీ రాబోతోందా. అది కూడా ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సీనియర్ పోలీస్ అధికారి పీవీ సునీల్ కుమార్ నాయకత్వంలో వస్తోందా. అసలు ఏపీ రాజకీయాల్లో కొత్త పార్టీ ఏర్పాటు చేయాల్సిన అనివార్యత ఉందా. అందుకు రాజకీయ వాతావరణం కలసి వస్తుందా ఇవన్నీ ప్రశ్నలు. వీటికి జవాబు పీవీ సునీల్ కుమార్ ఇంటర్వ్యూలో పూర్తి క్లారిటీతో ఇచ్చారు. ఏపీలో తాను కొత్త పార్టీ చేస్తానా లేదా అన్నది భవిష్యత్తు నిర్ణయిస్తుంది అని ఆయన చెప్పడం విశేషం. తాను రాజకీయ పార్టీ ఏర్పాటు చేయను అని ఆయన ఎక్కడా చెప్పలేదు. అదే సమయంలో రాజకీయ పార్టీ ఏర్పాటు అవసరం ఉందనే అంటున్నారు. దళితుల హితం తన అజెండా అని ఆయన చెప్పారు. దళితుల ఉద్ధరణ కోసం వారికి రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా సముచితమైన స్థానం కోసం కొత్త రాజకీయం అవసరం అని ఆయన అభిప్రాయపడ్డారు. అదే సమయంలో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత నుంచి దళితులు ఓటు వేసే వారుగానే ఉండిపోయారు తప్ప రాజ్యాంగబద్ధమైన పదవులు అందుకోలేకపోయారు అని ఆయన అన్నారు. ఈ రాష్ట్రంలో ఎవరికి ఓటు వేసినా దళితుల స్థితిగతులు మారలేదని ఆయన చెప్పుకొచ్చారు. పదహారు శాతం పైగా ఓటు షేర్ కలిగిన దళితులకు రాజకీయ అధికారం తప్పనిసరిగా కావాల్సి ఉందని సునీల్ కుమార్ నొక్కి చెప్పారు. తాను ప్రధాన రాజకీయ పార్టీలలో చేరి వాళ్ళ నుంచి బీఫారం తీసుకుని బానిసగా మాత్రం బతకను అని ఆయన స్పష్టం చేశారు. అదే సమయంలో కొత్త రాజకీయ పార్టీ అవసరం ఉందని అన్నారు. రాజకీయాలు డైనమిక్ అని ఎపుడు ఏమి జరుగుతుందో తెలియదు అన్నారు కాబట్టి తాను పార్టీ పెడతానా లేదా అన్నది వేచి చూడాలని అన్నారు. తాను రాజకీయ పార్టీ పెట్టడం వల్ల ఎవరికి నష్టం లాభం అన్నది తనకు అనవసరం అని సునీల్ కుమార్ చెప్పారు. దళితులు బాగుపడడమే తన లక్ష్యమని అదే తన టార్గెట్ అని కూడా నొక్కి చెప్పారు. ఏపీ రాజకీయాల్లో సామాజిక రాజకీయ మార్పు రావాల్సి ఉందని సునీల్ కుమార్ అన్నారు. రాష్ట్రంలో కాపులు పెద్ద సంఖ్యలో ఉన్నారని వారి తరువాతా అత్యధిక సంఖ్యలో దళితులు ఉన్నారని ఆయన చెప్పారు. ఈ రెండు సామాజిక వర్గాలు కలిస్తే కనుక యాభై శాతం కంటే ఎక్కువ ఓటు బ్యాంక్ తమది అవుతుందని అన్నారు. ఆ దిశగా ప్రయత్నాలు అయితే సాగుతున్నాయని అన్నారు. అది తనతోనే కాదని 2005 నుంచి ఈ ఆలోచనలు ఉన్నాయని సునీల్ కుమార్ చెప్పడం విశేషం. సరైన సమయం వస్తే కచ్చితంగా ఈ ప్రయత్నాలు సఫలీకృతం అవుతాయని కూడా ఆయన ఆశాభావం గా చెప్పారు. మాల మాదిగల మధ్యన కూడా విభేదాలు లేవని ఇపుడు అంతా ఒక్కటిగానే ముందుకు వస్తున్నారని ఆయన చెప్పారు రాష్ట్రంలో కాపులకు దళితులకు మధ్య సామరస్య వాతావరణమే ఉందని సునీల్ కుమార్ చెప్పారు. ఒక చుండూరు ఒక కారంచేడు లాంటి ఘటనలు అయితే ఎక్కడ కాపులు చేయలేదని అన్నారు. చిన్న పాటి గొడవలు మాత్రమే ఉన్నాయని అవన్నీ పట్టించుకోవాల్సింది లేదని అన్నారు. ఏపీలో కాపులకు ఐకాన్ గా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఉన్నారని యాంకర్ గుర్తు చేసినపుడు సమయం వచ్చినపుడు ఎవరిని కలవాలో అందరినీ కలుస్తామని సునీల్ కుమార్ బదులిచ్చారు. దీనిని బట్టి చూస్తే ఫ్యూచర్ లో కాపులు ప్లస్ దళితులతో కొత్త పార్టీ రావచ్చు అన్న చర్చ అయితే సాగుతోంది.

# టీటీడీకి రూ.10 లక్షలు విరాళం

భువనేశ్వర్‌కు చెందిన బల్భద్ర డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సోమవారం టీటీడీ శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.10,01,000 విరాళంగా అందించింది.ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధి రాఘవేంద్ర తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు.

# విశాఖకు భారీగా గ్యాస్....

విశాఖపట్టణం, మే 4, కొన్ని వారాలుగా ఆంధ్రప్రదేశ్‌లో నెలకొన్న గ్యాస్ కొరత సమస్యకు తెరపడనుంది. పశ్చిమాసియాలో యుద్ధ ఉద్రిక్తతల కారణంగా నిలిచిపోయిన గ్యాస్ సరఫరా మళ్ళీ పుంజుకుంది. వ్యూహాత్మకమైన హర్మూజ్ జలసంధినిదాటుకుని సుమారు 46 వేల మెట్రిక్ టన్నుల ఎల్‌పీజీ ని లోడ్ చేసుకున్న భారీ భారతీయ నౌక విశాఖపట్నం వైపు దూసుకువస్తోంది. ఈ భారీ ఎల్‌పీజీ నౌక మే 13వ తేదీన విశాఖపట్నం నౌకాశ్రయానికి చేరుకోనుంది.ఇందులో ఉన్న 46 వేల మెట్రిక్ టన్నుల గ్యాస్ సుమారు 32 లక్షల గృహ సిలిండర్లను నింపడానికి సరిపోతుందని అంచనా. ఈ నౌక రాకతో రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా ఉత్తరాంధ్ర మరియు కోస్తా జిల్లాల్లో ఉన్న గ్యాస్ సిలిండర్ల వెయిటింగ్ పీరియడ్ గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. నౌక విశాఖ చేరుకున్న వెంటనే, గ్యాస్‌ను పైప్‌లైన్ల ద్వారా విశాఖలోని ప్రతిష్టాత్మక 'భూగర్భ గ్యాస్ నిల్వ కేంద్రానికి' తరలిస్తారు. సముద్ర మట్టానికి సుమారు 190 మీటర్ల లోతులో ఉన్న ఈ కేంద్రం నుండి గ్యాస్‌ను హిందుస్తాన్ పెట్రోలియం , ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ వంటి బాట్లింగ్ ప్లాంట్లకు పంపిస్తారు.అక్కడ సిలిండర్లలో నింపి వినియోగదారులకు పంపిణీ చేస్తారు. హోర్ముజ్ జలసంధిలో ఉద్రిక్తతల వల్ల అంతర్జాతీయంగా గ్యాస్ ధరలు పెరగడంతో ఏపీలో కూడా సిలిండర్ల లభ్యత కష్టమైంది. ఇప్పుడు సరఫరా మెరుగుపడటంతో మార్కెట్‌లో గ్యాస్ కొరత తీరడమే కాకుండా, సాధారణ ప్రజలకు ఊరట లభించనుంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం గ్యాస్ పంపిణీ వ్యవస్థను పర్యవేక్షిస్తూ, అక్రమ నిల్వలు ఉండకుండా చర్యలు చేపట్టింది. విశాఖ బాట్లింగ్ ప్లాంట్ నుండి ఆంధ్రప్రదేశ్‌లోని సుమారు 5 జిల్లాలకు మరియు ఇతర ప్రాంతాలకు గ్యాస్ సిలిండర్లను సరఫరా చేస్తారు. విశాఖపట్నంలో ప్రపంచంలోనే అత్యంత లోతైన మరియు భారతదేశంలోనే మొదటిదైన భూగర్భ ఎల్‌పీజీ స్టోరేజ్ క్యావెర్న్ ఉన్న సంగతి తెలిసిందే.

# పేపర్ మిల్లు మూత శాశ్వతమేనా

రాజమండ్రి, మే 4, తూర్పుగోదావరి జిల్లా పారిశ్రామిక చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కడియం ఆంధ్ర పేపర్ మిల్లుకు ఇప్పుడు గడ్డుకాలం దాపురించింది. కొన్ని దశాబ్దాలుగా వేలాది మంది కార్మికులకు ఉపాధి కల్పిస్తూ, జిల్లా ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషించిన ఈ మిల్లును యాజమాన్యం అకస్మాత్తుగా 'లాకౌట్' చేస్తున్నట్లు ప్రకటించింది. శాశ్వత ఉద్యోగులెవరూ మిల్లుకు రావద్దంటూ యాజమాన్యం ఫోన్లకు సందేశాలు పంపడంతో కార్మికులు షాక్‌కు గురయ్యారు. గత కొంతకాలంగా తమ సమస్యలను పరిష్కరించాలని, మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరుతూ మిల్లు కార్మికులు శాంతియుతంగా ఆందోళనలు చేస్తున్నారుఈ క్రమంలో కార్మికులతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాల్సింది పోయి, యాజమాన్యం ఏకపక్షంగా లాకౌట్ ప్రకటించడంపై తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. మిల్లు గేట్లకు నోటీసులు అంటించడంతో పాటు, మిల్లులోకి ఎవరినీ అనుమతించకపోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ అకస్మాత్తు నిర్ణయం వల్ల కార్మికులతో పాటు వారి కుటుంబ సభ్యులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడింది. ఆంధ్ర పేపర్ మిల్లు కేవలం ఒక పరిశ్రమ మాత్రమే కాదు, కడియం మరియు చుట్టుపక్కల ప్రాంతాలకు ఒక ఆర్థిక భరోసా.ఇక్కడ పని చేస్తున్న ప్రత్యక్ష మరియు పరోక్ష కార్మికులపై ఆధారపడి వేలాది కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. ఇప్పుడు మిల్లు మూతపడటంతో వారి భవిష్యత్తు అంధకారంలో పడింది. ప్రభుత్వం తక్షణమే స్పందించి యాజమాన్యంతో చర్చలు జరపాలని, మిల్లును పునఃప్రారంభించి కార్మికుల ఉపాధిని కాపాడాలని జిల్లా వాసులు కోరుతున్నారు. చారిత్రక నేపథ్యం ఉన్న ఈ పరిశ్రమ ఇలా లాకౌట్ అవ్వడం జిల్లా పారిశ్రామిక రంగానికి పెద్ద ఎదురుదెబ్బగా విశ్లేషకులు భావిస్తున్నారు.

# కల్తీ నెయ్యి వ్యవహారంలో ధర్మారెడ్డికి బిగిస్తున్న ఉచ్చు

తిరుపతి, మే 4,ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది హిందువుల ఆరాధ్య దైవం, తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం పవిత్రతను దెబ్బతీసిన కల్తీ నెయ్యి వ్యవహారంలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ భారీ కుంభకోణానికి టీటీడీ మాజీ ఈవో ధర్మారెడ్డి ప్రధాన కారకుడని ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ తేల్చి చెప్పింది. తాజాగా మీడియాకు అందుతున్న సమాచారం ప్రకారం, శ్రీవారి నెయ్యి టెండరు నిబంధనలను నిబంధనలకు విరుద్ధంగా సడలించడంలో ధర్మారెడ్డి కీలక పాత్ర పోషించారని కమిషన్ నిర్ధారించింది.సాధారణంగా టీటీడీకి సరఫరా చేసే నెయ్యి విషయంలో అత్యంత కఠినమైన నిబంధనలు ఉంటాయి. అయితే, ధర్మారెడ్డి హయాంలో ఈ నిబంధనలను సడలించడం ద్వారా నాణ్యత లేని, కల్తీ నెయ్యిని సరఫరా చేసే సంస్థలకు టీటీడీలోకి మార్గం సులభమైందని నివేదిక పేర్కొంది. అప్పట్లోనే నాణ్యతపై ఫిర్యాదులు వచ్చినా, సదరు సంస్థలను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టి చర్యలు తీసుకోకుండా.. వాటినే కొనసాగించేలా నిర్ణయాలు తీసుకోవడం వెనుక ధర్మారెడ్డి ప్రమేయం ఉందని కమిషన్ వెల్లడించింది. దీనివల్ల భక్తుల సెంటిమెంట్‌తో ఆడుకోవడమే కాకుండా, ప్రసాదం నాణ్యతను దారుణంగా దిగజార్చారని కమిషన్ ఆక్షేపించింది. ఈ కల్తీ నెయ్యి కుంభకోణంలో ధర్మారెడ్డిపై కఠిన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఏకసభ్య కమిషన్ ప్రభుత్వానికి నివేదించింది. అంతేకాకుండా, ఈ వ్యవహారంలో అప్పటి ఈవో సింఘాల్ మరియు ఆర్థిక సలహాదారు బాలాజీల ప్రమేయంపై కూడా ప్రస్తావించడం గమనార్హం. నిబంధనల సడలింపు, ఆర్థిక లావాదేవీలు మరియు టెండర్ల ఖరారులో వీరి పాత్రపై కూడా విచారణ జరగాల్సిన అవసరం ఉందని నివేదికలో పేర్కొన్నారు. భక్తుల నమ్మకాన్ని వమ్ము చేసిన అధికారులపై ఇప్పుడు ప్రభుత్వం ఎలాంటి కఠిన చర్యలు తీసుకుంటుందో అన్నది వేచి చూడాలి.

# తెలుగు వారికి టిపిక్స్ క్లబ్

విజయవాడ, మే 4, విదేశాంధ్రుల సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎపిఎనఆర్‌టిఎస్ సంస్థకు మరోసారి ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన రవి వేమూరు విదేశాంధ్రుల కోసం మరింతగా సేవలందించే విధంగా కొన్ని కార్యక్రమాలను చేపట్టారు. అందులో ౹తిజూవలీ.ఇశ్రీబీఎ కూడా ఒకటి. ముఖ్యమంత్రి చంద్రబాబు విదేశాల్లో ఉన్నప్పుడు ఎన్నారైలను ఉద్దేశించి ప్రతి ఒక్కరూ ఎంట్రప్రెనూరర్‌లుగా తయారై ఇతరులకు ఉపాధిని కల్పించేలా తయారు కావాలని పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. దానిని దృష్టిలో పెట్టుకునే రవి వేమూరు ఈ టింపెక్స్ క్లబ్‌ను రూపొందించారు. ఈ టింపెక్స్‌తో ఉద్యోగులతోపాటు, ఇంట్లో ఉన్న గృహిణులు కూడా ట్రేడింగ్ నిర్వహించవచ్చని చెప్పారు. ఈ టింపెక్స్‌కు సంబంధించి ఆయన చెప్పిన వివరాలను ఇక్కడ ఇస్తున్నాము.మన దేశంలో గానీ, విదేశాల్లో గానీ వ్యాపారం చేయడంలో ముందుండేవాళ్ళు గుజరాతీలు, తమిళులు. అంతర్జాతీయ వాణిజ్యంలో బలమైన నెట్ వర్క్ లను వారు కలిగి ఉన్నారు. విభిన్న పద్ధతుల్లో మంచి ఆదాయ మార్గాలను అన్వేషించుకొని, వ్యాపారవేత్తలు గా వారు రాణిస్తున్నారు. ఇదే విధంగా రాష్ట్రంలోని తెలుగువాళ్ళతోపాటు, విదేశాల్లో ఉన్న తెలుగువాళ్ళకు కూడా ట్రేడింగ్ చేసుకునే సదుపాయాన్ని కల్పిస్తే వారు మరింతగా రాణించి గ్లోబల్ ఎంట్రప్రెన్యూరర్ గా తయారవుతారన్న ఉద్దేశ్యంతో ఏపీఎన్ఆర్టీఎస్ ఈ టింపెక్స్ క్లబ్‌ను రూపొందించింది.ప్రస్తుతం ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్, లిబరైలైజేషన్ (ఎల్‌పిజి) అయిన తర్వాత ఎవరైనా, ఎక్కడైనా వ్యాపారాలు చేసుకోవచ్చు. దానికి అనేక మార్గాలున్నాయి. మన రాష్ట్రంలో, మన దేశంలో ఇంకా చెప్పాలంటే మన ఇంట్లోనే వుంటూ మనం తయారు చేసే వస్తువులను ఇతర దేశాలకు ఎగుమతులు చేయవచ్చు. చిన్న చిన్న వస్తువులే కాదు.. పెద్ద పెద్ద వస్తువులను కూడా ఎగుమతి చేసి, డబ్బు సంపాదించవచ్చు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో రొయ్యలు, గుంటూరు మిర్చి పండించే రైతులు ఈ విధంగా చేస్తున్నారు. ఇతర దేశాలకు తమ ఉత్పత్తులను పంపుతున్నారు. లాభాలను ఆర్జిస్తు న్నారు. అయితే.. కేవలం కొన్ని వస్తువులే కాకుండా.. మరిన్ని వస్తువులను కూడా ఇతర దేశాలకు ఎగుమతి చేయడానికి ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మంచి అవకాశం దొరికింది. ఈ అవకాశాన్ని ఏపీఎన్ఆర్టీఎస్(ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ) కల్పిస్తోంది. ౹ఎఖఇచీ.ఇశ్రీబీఎ ద్వారా మన రాష్ట్రంలోనే వుంటూ గుజరాతీల లాగా, తమిళుల లాగా మనం కూడా బలమైన అంతర్జాతీయ వ్యాపారవేత్తలుగా ఎదిగే అవకాశం పుష్కలంగా వుంది. ఆసక్తి వున్న వారికి, వ్యాపారవేత్తలుగా ఎదగాలని బలమైన వాంఛ వున్న వారికి అంతర్జాతీయ వాణిజ్యంపై శిక్షణ, అవకాశాలను ఎలా పొందాలి.. గైడెడ్ ట్రేడింగ్ గురించి సంపూర్ణమైన శిక్షణ ఇచ్చేందుకు ఈ సంస్థ రెడీగా వుంది.ఏపీలో వుండే వారికి ఎంతటి ప్రాధాన్యత వుందో విదేశాంధ్రులకు కూడా అంతే ప్రాధాన్యతను ఇస్తూ.. వారి సంక్షేమం, అభివృద్ధి, వ్యాపార సాధికారత పట్ల కూడా కట్టుబడి వుంది. కేవలం పెద్ద పెద్ద వ్యాపారవేత్తలే కాకుండా సరైన అవగాహన కల్పిస్తూ, ప్రభుత్వ సహాయ సహకారాలతో చిన్న చిన్న వ్యాపారులు, రైతులు, యువకులు, మహిళలు కూడా అంతర్జాతీయ విపణిలో నిలదొక్కుకునే అవకాశాలను కల్పిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా వున్న తెలుగు వారిని నంబర్ వన్ గ్లోబల్ కమ్యూనిటీ లీడర్లుగా తీర్చి దిద్దాలని ఏపీ ప్రభుత్వం కూడా సంకల్పించింది. ఉద్యోగిత నుంచి వ్యాపారం వైపు ప్రజలను మార్చాలని నిర్ణయించు కుంది. అయితే తయారీ రంగాలు, పెద్ద వ్యాపారాలతో పోలిస్తే 'ట్రేడింగ'కి భారీ పెట్టుబడి లేదా ప్రత్యేక మౌలిక వసతులు అవసరమే లేదు. పార్ట్ టైమ్‌గా కూడా నిర్వహించ వచ్చు అని సంస్థ వారు చెబుతున్నారు. అయితే.. ఇందులో ఒప్పందాలు చేసుకునే విధానాలు, అందులో ప్రామాణికత, స్థిరమైన విధానాల ద్వారా సరైన దిశలో సాగేలా మనకు అవకాశాలు, అవగాహన కల్పిస్తారు. ట్రేడింగ్ ప్రారంభంలో వున్న వారు ఇబ్బందులు పడకుండా, వుండేందుకే సహాయ పడుతుంది. గృహిణులు, వారి కుటుంబీకులు కూడా కలిసి సంయుక్తంగా ఏదైనా వ్యాపారాన్ని చేసుకోవచ్చు. తెలుగు ట్రేడర్లు అంతర్జాతీయంగా ఇప్పటికే పాతుకుపోయిన ట్రేడ్ నెట్‌వర్క్‌లతో పోటీ పడాలంటే ఖర్చు కావాలి, అనుభవం కావాలి. ఈ రెంటితో పాటు మరిన్ని మెళకువలను కూడా ౹ఎఖఇచీ.ఇశ్రీబీఎ అందిస్తుంది. అయితే తక్షణంగా వచ్చే లాభాల కంటే పెట్టుబడుల పైనే ఇది ఎక్కువ దృష్టి సారిస్తుంది. పెట్టుబడి భద్రతకు కూడా ప్రాధాన్యతను ఇస్తుంది. తయారీ రంగం లేదా పెద్ద వ్యాపారాలతో పోలిస్తే, ట్రేడింగుకు భారీ పెట్టుబడి లేదా ప్రత్యేక మౌలిక వసతులు అవసరం లేదు. పార్ట్ టైమ్ ద్వారా కూడా నిర్వహించొచ్చు. ఉత్పత్తుల అభివృద్ధి కంటే వేగంగా లాభాలు వచ్చే అవకాశం ఉంటుంది. అలాగే ప్రామాణిక ఒప్పందాలు, స్థిరమైన విధానాల ద్వారా ప్రమాదాలను కూడా తగ్గించొచ్చు. ప్రారంభ దశలో అత్యంత నిపుణత అవసరం లేకపోవడం వల్ల కొత్తగా వ్యాపారంలోకి వచ్చే వారికి ఇది అనుకూల మార్గమని అంటోంది. స్థిర ఆదాయం, అంతర్జాతీయ అనుభవం, విదేశీ మార్కెట్లకు ప్రత్యక్ష పరిచయం ఉన్న ప్రవాసాంధ్రులకు ఇది సహజమైన తదుపరి అడుగు. ఏపీఎన్ఆర్టీఎస్ కార్యక్రమాల ద్వారా తెలియజేసినట్లుగా, నెలలో కొన్ని రోజుల సమయంతో కూడా ఈ వ్యాపారాన్ని నిర్వహించొచ్చు. గృహిణులు, కుటుంబ సభ్యులు కలిసి ఒక సంయుక్త వ్యాపార ప్రయాణాన్ని ప్రారంభించడానికి కూడా ఇది అనువైన అవకాశం అని తెలియజేస్తోంది.

# కామారెడ్డి బస్టాండ్లో భారీ అగ్నిప్రమాదం..

## 12 షాపులు దగ్ధం

కామారెడ్డిలోని పాత బస్టాండ్ వద్ద ఆదివారం రాత్రి అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో బస్టాండ్ వద్ద ఉన్న 12 షాపులు అగ్నికి ఆహుతయ్యాయి. స్థానికులు సమాచారం అందించడంతో పోలీసులు, ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఫైర్ ఇంజిన్ల సహాయంతో మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# విద్యుత్ సబ్ స్టేషన్ లో అగ్ని ప్రమాదం

నల్గొండ మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం సబ్ స్టేషన్ లో అగ్ని ప్రమాదం జరిగింది. అధిక ఉష్ణోగ్రత పెరగడం తో ఓవర్ హీట్ వలన సబ్ స్టేషన్ లోని ట్రాన్స్ ఫార్మర్ ఇన్సులేటర్లు పేలి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఫైర్ ఇంజన్ సాయంతో అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసారు.

# కుప్పకూలిన భవనం..ఒకరు మృతి

విశాఖ గాజువాక వికాస్ నగర్ లో భవనం కుప్పకూలింది. జాక్స్ సహాయంతో ఇంటిని పైకి లేపే సమయంలో ఘటన జరిగింది. ఒక్కసారిగా కుప్పకూలడంతో ఒకరు మృతి చెందారు. మరో ఏడుగురికి గాయాలు అయ్యాయి. సంఘటన స్థలానికి చేరుకున్న న్యూ పోర్ట్ పీఎస్ పోలీసులు, రెస్క్యూ టీమ్స్ సహాయక చర్యలు చేపట్టారు.క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు..

# వివాహిత దారుణ హత్య



పామర్రు పట్టణంలో చౌదరి పేట ప్రతాప్ జూనియర్ కాలేజీ వీధి లో వివాహిత హత్యకు గురయింది. అక్రమ సంబంధం నేపథ్యంలో హత్య జరిగి నట్టు సమాచారం. నందివాడ మండలానికి చెందిన వివాహిత తన బిడ్డలను భర్త దగ్గరే వదిలేసి గత కొంతకాలం నుంచి పామర్రు లోని చౌదరి పేట లోఓ ఇంటిని అద్దెకు తీస్కొని ఓ వ్యక్తి తో సహాజీవనం సాగిస్తూనీది. ఈ నేపథ్యంలో ఆమె భర్త తో అతను సోదరులు సోమవారం వేకువ జామున కొట్టి హతమార్చినట్టు సమాచారం.

# మద్యం ధరలకు రెక్కలు



హైదరాబాద్, మే 4, తెలంగాణలో మద్యం ధరలు పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు మద్యం ధరలు చివరిసారిగా 2023 మే నెలలో పెంచారు. ఆ తరువాత ఏడాదికిపైగా మద్యం ధరలు స్థిరంగా ఉండటంతో ప్రస్తుతం మరోసారి పెంపునకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. మద్యం ధరల పెంపుపై ప్రభుత్వం నియమించిన కమిటీ డిస్టిలరీల ప్రతిపాదనలను పరిశీలిస్తోంది. ఈ కమిటీలో ఆర్థిక, ఆమోదం, పరిశ్రమ శాఖల అధికారులు ఉన్నారు. ధరల పెంపునకు కారణాలు నివేదించనున్నారు. పెరిగిన ఉత్పత్తి ఖర్చులు, పన్నులు, రవాణా ఖర్చులు అధికమవడంతో ధరలు పెరుగుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఏ బ్రాండ్ పై ఎంత ధర ఉండనుంది అంటేమద్యం ధరలు గత రెండేళ్లుగా స్థిరంగా కొనసాగాయి. దీంతో డిస్టిలరీలు నష్టాలు చవిచూస్తున్నాయని తెలుపుతున్నారు. దీంతో వారి ప్రతిపాదనను రాష్ట్రప్రభుత్వం నియమించిన కమిటీకి నివేదించారు. దీనిపై కమిటీ పరిశీలిస్తోంది. ఇందులో భాగంగా సాధారణ బ్రాండ్ ఫుల్ బాటిల్‌పై రూ.60, ప్రీమియం బ్రాండ్‌లపై రూ.100, హయ్యర్ కేటగిరీ బ్రాండ్‌లపై రూ.120 పెంపు జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే డిస్టిలరీల నుంచి వచ్చిన ప్రతిపాదనల ఆధారంగానే పెంపు ఉంటుందని సమాచారం. రెండేళ్లకోసారి జరిగే ధరల సవరణ ఈసారి ఆలస్యం అయ్యింది. కాబట్టి రెండు రోజుల్లోనే అధికారిక ప్రకటన వచ్చే సూచనలు ఉన్నాయి.ఈ ధరల పెంపు ప్రజల జీవితంపై ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయి. మద్యంపై ఆసక్తి ఉన్నవారికి ఖర్చు ఎక్కువవుతుంది. అయితే ప్రభుత్వం దీని ద్వారా ఆదాయం పెంచుకోవాలని భావిస్తోంది. గతంలో కూడా ఇలాంటి పెంపులు జరిగాయి. ఈసారి పెంపు మేర తక్కువగా ఉంటే కూడా ప్రజల నుంచి వ్యతిరేకత వచ్చే అవకాశం ఉంది.అధికారిక ప్రకటన తర్వాత బార్లు, వైన్సులల్లో కొత్త ధరలు అమలవుతాయి. డిస్ట్రిక్ట్‌ల వారీగా మార్కెటింగ్ విభాగం పరిశీలిస్తుంది. ప్రస్తుతం ఈ విషయంపై రాజకీయ చర్చలు జరుగుతున్నాయి. ప్రతిపక్షాలు దీన్ని విమర్శిస్తున్నాయి. మద్యం ధరల పెంపు రాష్ట్ర ఆర్థికాలకు ఎలా దోహదపడుతుందో చూడాలి.ఇదిలా ఉండగా ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో గణనీయంగా పెరిగాయి. ప్రభుత్వం బీర్ల గరిష్ఠ చిల్లర ధర (ఓఖీఖ)పై సుమారు 15 శాతం పెంపు జారీ చేసింది. దీంతో లైట్ బీర్ దాదాపు రూ.150 నుంచి సుమారు రూ. 180కి పెరిగింది. స్ట్రాంగ్ బీర్ రూ.160 నుంచి దాదాపు రూ.190కి పెరిగింది. మరికొన్ని ప్రీమియం బ్రాండ్లలో ఒక్కో బీర్‌పై సగటున రూ.30 నుంచి 40 వరకు పెంచారు. అయితే మద్యం ధరలు పెరుగుతున్న నేపథ్యంలో బీర్ల ధరలు పెరుగుతాయా..? చూడాలి.

# ట్రయిల్ రన్ లో ఓపీ....

హైదరాబాద్, మే 4, మెడికల్ సైన్సెస్ లో అవుట్ పేషెంట్ సేవలు ప్రారంభం కానున్నాయి. నెల రోజుల పాటు ట్రయల్ రన్ (ప్రయోగాత్మక నిర్వహణ)లో భాగంగా ఈ సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.ప్రయోగాత్మక దశలో భాగంగా ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు ఓపీ మరియు డయాగ్నోస్టిక్ (వ్యాధి నిర్ధారణ పరీక్షలు) సేవలు అందుబాటులో ఉంటాయి. ఈ సమయంలో వచ్చే రోగులకు వైద్య పరీక్షలతో పాటు అవసరమైన ప్రాథమిక పరీక్షలు కూడా అక్కడే నిర్వహిస్తారు. ఈ నెల రోజుల ట్రయల్ రన్ ద్వారా ఆసుపత్రి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లను గుర్తించి, భవిష్యత్తులో పూర్తిస్థాయి సేవలను ఎలాంటి ఆటంకాలు లేకుండా అందించాలని అధికారులు భావిస్తున్నారు.సాధారణ ప్రభుత్వాసుపత్రులకు భిన్నంగా టిమ్స్ సనత్‌నగర్‌లో 22 రకాల వైద్య విభాగాలు కొలువుదీరాయి. ఇందులో ప్రధానంగా ఏం ఉన్నాయంటే..?

కార్డియాలజీ (గుండె సంబంధిత)

న్యూరాలజీ (నరాల సంబంధిత)

నెఫ్రాలజీ (కిడ్నీ సంబంధిత)

గ్యాస్ట్రో ఎంటరాలజీ

యూరాలజీ

జనరల్ మెడిసిన్ – జనరల్ సర్జరీ

ఈ కీలక విభాగాలతో పాటు మరికొన్ని సూపర్ స్పెషాలిటీ విభాగాలు కూడా ఈ ట్రయల్ రన్‌లో భాగం కానున్నాయి. ఇప్పటికే ఆయా విభాగాలకు అవసరమైన నిపుణులైన వైద్యులను, పారా మెడికల్ సిబ్బందిని ప్రభుత్వం అక్కడ నియమించింది.రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించారు. రేపటి నుంచి ప్రారంభం కానున్న ఓపీ సేవల కోసం అన్ని ఏర్పాట్లను పక్కాగా పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని?. మందుల లభ్యత మరియు పరీక్షల నిర్వహణలో సమన్వయం ఉండాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.నగరంలోని నాలుగు దిక్కులా టిమ్స్ ఆసుపత్రులను నిర్మించాలనే లక్ష్యంలో భాగంగా సనత్‌నగర్ టిమ్స్ కీలక అడుగు వేసింది. ఈ ఆసుపత్రి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే ఉస్మానియా, నిమ్స్ వంటి ఆసుపత్రులపై ఒత్తిడి గణనీయంగా తగ్గే

# పల్నాడు జిల్లాలో దోపిడీ గ్యాంగ్ అరెస్ట్

## 566 గ్రాముల బంగారం రికవరీ





పల్నాడు జిల్లా కారంపూడి మండలంలో సంచలనం రేపిన దోపిడీ కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. దోపిడీలకు పాల్పడుతున్న గ్యాంగ్‌ను అరెస్టు చేసి, భారీ మొత్తంలో బంగారం స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా గురజాల డిఎస్పి కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో జిల్లా ఎస్పీ కృష్ణారావు వివరాలు వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ, సులభంగా డబ్బు సంపాదించాలని భావించిన ఈ గ్యాంగ్ బంగారు ఆభరణాలు తీసుకువెళ్లే వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ముఖ్యంగా బంగారు షాపులకు ఆర్డర్లపై ఆభరణాలు సరఫరా చేసే వారిని టార్గెట్ చేసి 566 గ్రాముల బంగారం దోచుకున్నారని చెప్పారు.ఈ కేసులో మొత్తం ఆరుగురు నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్పీ తెలిపారు. వీరిని పేట సన్నిగళ్ల గ్రామం సమీపంలోని ఎన్ఎస్పి కాలవ కట్ట వద్ద ప్రత్యేక బృందాలు పట్టుకున్నాయని చెప్పారు. అదేవిధంగా, నిందితుల నుంచి రెండు బైకులను కూడా స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.దోచుకున్న బంగారం మొత్తాన్ని పోలీసులు రికవరీ చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. ఈ కేసులో పాల్గొన్న నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.పోలీసుల అప్రమత్తతతో దోపిడీ గ్యాంగ్ అరెస్ట్ కావడంతో స్థానికుల్లో ఉపశమనం వ్యక్తమవుతోంది.

# జనాగ్రహసభ పేరుకు పీఎంవో ఆక్షేపణ

హైదరాబాద్, మే 4, దేశ ప్రధానిగా వరుసగా మూడోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత నరేంద్ర మోదీ తొలిసారిగా తెలంగాణ గడ్డపై అడుగుపెడుతున్నారు. ఈ నెల 10న జరగనున్న ఈ పర్యటన ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఒకవైపు కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు.. మరోవైపు రాజకీయ వ్యూహప్రతివ్యూహాల మధ్య ఈ పర్యటన సాగుతోంది. అయితే, పర్యటనకు ముందే చోటుచేసుకున్న ఒక అనూహ్య పరిణామం రాష్ట్ర బీజేపీని ఇరకాటంలో పడేసింది.మే 10వ తేదీన హైదరాబాద్ చేరుకోనున్న ప్రధాని మోదీ, రాష్ట్ర రాజధానితో పాటు పరిసర ప్రాంతాలకు సంబంధించిన పలు కీలక అభివృద్ధి ప్రాజెక్టులను జాతికి అంకితం చేయనున్నారు. రైల్వే లైన్ల విస్తరణ, జాతీయ రహదారుల నిర్మాణం, మరికొన్ని మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులను ఆయన ప్రారంభించనున్నారు. ప్రధాని హోదాలో వస్తున్న మోదీ పర్యటనను అటు రాష్ట్ర ప్రభుత్వం, ఇటు బీజేపీ శ్రేణులు ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నాయి. ముఖ్యంగా మూడోసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తెలంగాణకు వస్తుండటంతో, ఈ పర్యటన ద్వారా రాష్ట్రంపై కేంద్రానికి ఉన్న చిత్తశుద్ధిని చాటిచెప్పాలని బీజేపీ నేతలు భావించారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ లక్ష్యంగా ఈ పర్యటనను భారీ రాజకీయ వేదికగా మార్చుకోవాలని రాష్ట్ర బీజేపీ శాఖ వ్యూహం రచించింది. ఇందులో భాగంగా ప్రధాని పాల్గొనే బహిరంగ సభకు 'ప్రజాగ్రహ సభ' అని నామకరణం చేసింది. గత ప్రభుత్వాల వైఫల్యాలను, ప్రస్తుత ప్రభుత్వ లోపాలను ఎండగట్టడమే లక్ష్యంగా ఈ పేరును ఖరారు చేశారు.

అయితే, ఈ పేరుపై ప్రధానమంత్రి కార్యాలయం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. అభివృద్ధి కార్యక్రమాలకు వస్తున్న ప్రధాని పాల్గొనే సభకు రాజకీయ సభలలాగా 'ప్రజాగ్రహ సభ' అనే పేరు పెట్టడం సముచితం కాదని పీఎంఓ స్పష్టం చేసింది. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలతో ముడిపడి ఉన్న పర్యటనలో ఇటువంటి పేర్లు ప్రోటోకాల్ కు, సందర్భానికి విరుద్ధమని సూచించడంతో రాష్ట్ర బీజేపీ నేతలు ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు. పీఎంఓ ఆదేశాలతో చేసేదేమీ లేక 'ప్రజాగ్రహ సభ' అనే పేరును తక్షణమే ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించారు. పేరు మార్చినప్పటికీ, ప్రధాని మోదీ పర్యటన రాజకీయ ఉద్దేశం మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. రాష్ట్రంలో బలపడుతున్న కాంగ్రెస్ కు అడ్డుకట్ట వేయడం, అదే సమయంలో కేడర్ లో నూతనోత్సాహాన్ని నింపడం మోదీ ప్రసంగం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం. తెలంగాణ బీజేపీ నేతలు చెప్తున్న దాని ప్రకారం.. మోదీ తన ప్రసంగంలో రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం ఇస్తున్న నిధులను వివరిస్తూనే, స్థానిక రాజకీయ పరిస్థితులపై తనదైన శైలిలో విమర్శలు చేసే అవకాశం ఉంది.

ప్రధాని పర్యటనను విజయవంతం చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా భారీగా జన సమీకరణ చేసే పనిలో రాష్ట్ర బీజేపీ నాయకత్వం నిమగ్నమైంది. మొత్తానికి ప్రధాని మోదీ మే 10 పర్యటన అభివృద్ధి, రాజకీయాల కలయికగా సాగనుంది. సభ పేరు మార్పు వ్యవహారం కొంత చర్చకు దారితీసినప్పటికీ, ప్రధాని ఇచ్చే సందేశం తెలంగాణ భవిష్యత్తు రాజకీయాలపై ఎటువంటి ప్రభావం చూపుతుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# మళ్లీ నిరాశేనా....

హైదరాబాద్, మే 4, తెలంగాణలో ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మంత్రివర్గ విస్తరణ ప్రక్రియ మరింత ఆలస్యమయ్యేలా కనిపిస్తోంది. మంత్రివర్గం నుంచి కొందరిని తొలగించే అవకాశం ఉండగా.. కొత్త వారికి సైతం కేబినెట్‌లో అవకాశం లభించనుంది.కాంగ్రెస్ అధిష్ఠానం తెలంగాణ మంత్రివర్గ ప్రక్షాళన, విస్తరణపై ఫోకస్ చేయనుందని తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న ఖాళీల్లో మరో ఇద్దరు నేతల్ని రాష్ట్ర మంత్రివర్గంలోకి తీసుకునేందుకు వీలుంది. ఇందులో ఒక స్థానాన్ని ఎస్టీ సామాజిక వర్గానికి కేటాయించే ఛాన్స్ ఉండటంతో రేసులో బాలూనాయక్, రామచంద్రునాయక్ వంటి నాయకులు ఉన్నారు. మంత్రి పదవి తమనే వరిస్తుందని దీమాగా ఉన్నారు. అయితే రామచంద్రునాయక్‌ను గత ఏడాది డిప్యూటీ స్పీకర్ పోస్టుకు ఖరారు చేసినప్పటికీ శాసనసభలో ఇంకా ఎంపిక ప్రక్రియ పూర్తి చేయలేదు. ఇక మరో మంత్రి పదవి బెర్త్ కోసం పలువురు నేతల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాలకే అధిష్ఠానం ప్రాధాన్యత ఇచ్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. అదే సమయంలో సీనియర్ నేతలు, పార్టీ రాష్ట్ర ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ సూచించే వారి పేర్లను సైతం కాంగ్రెస్ అధిష్టానం పరిశీలించనుంది. కొందరు మంత్రుల వ్యవహారశైలిపై ప్రజల్లో అసంతృప్తి ఉన్నందున పార్టీకి సైతం డ్యామేజ్ జరగకూడదని వారిని మార్చాలని రేవంత్ సూచించే అవకాశాలున్నాయి.ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి తెలంగాణ క్యాబినెట్‌లో ప్రాతినిథ్యం లేదు. మరోవైపు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి తుమ్మల నాగేశ్వరరావు, భట్టి విక్రమార్క, సీతక్క మంత్రులుగా ఉన్నారు. నిజామాబాద్ నుంచి సీనియర్ ఎమ్మెల్యే పి. సుదర్శన్‌రెడ్డి ప్రస్తుతం క్యాబినెట్ హోదాలో ప్రభుత్వ సలహాదారుగా ఉన్నారు. ఆయనను మంత్రిగా తీసుకుంటారా లేక ఇదే జిల్లాకు చెందిన పీసీసీ చీఫ్, రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు అయిన మహేశ్‌కుమార్ గౌడ్‌కు మంత్రి పదవి దక్కుతుందా అనేది ఆసక్తికరంగా మారింది. అయితే రేవంత్ మాత్రం మహేష్ గౌడ్‌ను పార్టీ పరంగానే ప్రయోజనం కోసం పీసీసీ అధ్యక్షుడిగానే కొనసాగించే అవకాశాలు ఉన్నాయి. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ మరోసారి విజయం సాధించాలంటే మహేష్ గౌడ్ లాంటి నేత పార్టీ సారథిగా ఉండాలని రేవంత్ భావిస్తున్నారు.మంత్రి పదవి కోసం చాలా మంది రేసులో ఉన్నప్పటికీ ప్రత్యేకంగా వినిపించే పేరు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. మునుగోడు ఎమ్మెల్యే తనకు ఖచ్చితంగా అవకాశం లభిస్తుందని నమ్ముతున్నారు. అయితే ఆయన సోదరుడు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఇప్పటికే మంత్రిగా ఉండటం మైనస్ అవుతోంది. కుటుంబం నుంచి ఒకే మంత్రి పదవి ఇవ్వాలని, రెండు పదవులు ఇవ్వకూడదని కాంగ్రెస్ హైకమాండ్ అభ్యంతరం తెలుపుతోంది. రేవంత్ రెడ్డి అధిష్టానంతో మాట్లాడి ఒప్పించడం అంత ఈజీ కాదని వినిపిస్తోంది. వీరితో పాటు మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు, మల్‌రెడ్డి రంగారెడ్డి, మదన్‌మోహన్ రావు, రామ్మోహన్ రెడ్డి కూడా మంత్రి పదవి రేసులో ఉన్నారు. ప్రేమ్ సాగర్ రావుకు క్యాబినెట్ హోదాలో సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చారు. కానీ ఆయన ఇంకా బాధ్యతలు చేపట్టలేదు.

మంత్రివర్గ విస్తరణతో పాటు కొన్ని కీలక శాఖల్లో మార్పులు జరగనున్నాయని తెలుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డికి అదనపు బారంగా మారిన కీలకమైన హోం శాఖ బాధ్యతను ఒక సీనియర్ మంత్రికి అప్పగిస్తారని పార్టీలోనూ వినిపిస్తోంది. ఇప్పటికే విద్యాశాఖ మంత్రిగా రేవంత్ ఉన్నప్పటికీ.. టెన్త్, ఇంటర్ ఫలితాలు ప్రభుత్వ సలహాదారు కేశవరావు విడుదల చేశారని తెలిసిందే. కేరళ ఎన్నికల ఫలితాల తర్వాతే తెలంగాణ మంత్రివర్గ ప్రక్షాళనపై కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుంది. కనుక కేబినెట్ విస్తరణకు మరికొన్ని రోజులు వేచి చూడక తప్పదు.

## మంచినీటికోసం దళితుల నిరసన

అనకాపల్లి జిల్లా రావికమ్మతం మండలం గర్నికం గ్రామంలో దళిత కాలనీలో 30 కుటుంబాలు వారు జీవనం సాగిస్తూ ఉన్నారు. ఏప్రిల్ ఒకటో తేదీన గర్మికం దళితులు మంచినీళ్లు కోసం ఆందోళన చేయడం జరిగింది. దీనికి స్పందించిన స్థానిక ఎంపీడీవో, పంచాయతీ సెక్రెటరీ రెండు బోర్లు రిపేర్ చేశారు. ఒక కుళాయిని అర్జెంటుగా ఏర్పాటు చేశారు. ఏర్పాటు చేసిన కుళాయ్ లో ఆ ఒక్కరోజే నీళ్లు వచ్చాయి. తక్షణమే దళిత కాలనీలో ప్రత్యేక వాటర్ ట్యాంకు నిర్మాణం చేసి మంచినీటి సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామంలో బిందెలు, డబ్బాలతో ఊరేగింపు నిర్వహించారు.

# గేమ్ ఛేంజర్ కానున్న కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్

వరంగల్, మే 4, తెలంగాణ పారిశ్రామిక ముఖచిత్రంలో వరంగల్ జిల్లా మరో చారిత్రాత్మక ఘట్టానికి వేదిక కాబోతోంది. గీసుకొండ, సంగెం మండలాల పరిధిలో 1,327 ఎకరాల్లో విస్తరించిన కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. కేంద్ర ప్రభుత్వ 'పీఎం మిత్ర' పథకం కింద బ్రౌన్‌ఫీల్డ్ ప్రాజెక్ట్‌గా ఎంపికైన ఈ పార్క్‌ను, ఈ నెల 10న ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. ఇది కేవలం ఒక పారిశ్రామిక ప్రాజెక్ట్ మాత్రమే కాదు, ఉత్తర తెలంగాణ ఆర్థిక గమనాన్ని మార్చే ఒక గేమ్ ఛేంజర్.కేంద్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన '5ఎఫ్' విజన్ (ఫార్మ్, ఫార్మ్ టు ఫైబర్, ఫైబర్ టు ఫ్యాక్టరీ, ఫ్యాక్టరీ టు ఫ్యాషన్, ఫ్యాషన్ టు ఫారిన్) కాన్సెప్ట్‌తో ఈ పార్క్ రూపుదిద్దుకుంది. అంటే పత్తి సాగు చేసే రైతు నుంచి, విదేశీ వీధుల్లో ఫ్యాషన్ దుస్తుల ప్రదర్శన వరకు ఒకే గొడుగు కింద కార్యకలాపాలు సాగుతాయి. ఇందుకోసం కేంద్రం మొదటి దశలో 200 కోట్లు కేటాయించగా, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో గడిచిన రెండేళ్లలో పనులు శరవేగంగా పూర్తయ్యాయి.మొత్తం 1,695 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో అభివృద్ధి చెందిన ఈ పార్క్‌లో అత్యాధునిక మౌలిక సదుపాయాలు కల్పించారు. పరిశ్రమల కోసం ప్రత్యేకంగా 232/132/33 కేవీ పవర్ సబ్ స్టేషన్లు, 220 కేవీ ట్రాన్స్‌మిషన్ లైన్లు ఏర్పాటు చేశారు. రోజుకు 12 ఎంఎల్‌డీ నీటిని సరఫరా చేసే వ్యవస్థను అందుబాటులోకి తెచ్చారు. పారిశ్రామిక వ్యర్థాలను శుద్ధి చేసేందుకు 5 ఎంఎల్‌డీ సామర్థ్యం కలిగిన 'సీఈటీపీ జీరో లిక్విడ్ డిశ్చార్జ్' ప్లాంట్ ట్రయల్ రన్‌లో ఉంది.ఒకప్పుడు పనుల జాప్యంతో నిరాశ చెందిన స్థానిక యువతకు, రైతులకు ఈ పార్క్ ఇప్పుడు ఆశాదీపంలా మారింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా సుమారు 24,400 మందికి నేరుగా ఉపాధి లభించనుంది. ఇప్పటికే 2 వేల మంది విధుల్లో ఉండగా, రానున్న రోజుల్లో శిక్షణ పొందిన వేలాది మందికి అవకాశాలు దక్కనున్నాయి. ఇప్పటికే గణేశా ఎకో, యంగ్ వన్ వంటి కంపెనీలు ఉత్పత్తి ప్రారంభించాయి. ప్రముఖ బ్రాండెడ్ కంపెనీ 'కైటెక్స్' కూడా ప్రారంభానికి సిద్ధంగా ఉంది. ఇప్పటివరకు 3842 కోట్ల పెట్టుబడులు రాగా, భవిష్యత్తులో ఇది 6వేల కోట్లకు చేరుతుందని అంచనా. 2017లో శంకుస్థాపన జరిగినప్పటి నుంచి ఎన్నో ఆటంకాలను దాటుకుని నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఓరుగల్లు గడ్డపై అంతర్జాతీయ స్థాయి టెక్స్‌టైల్ హబ్ సాకారమైంది.

పార్క్‌లోని 62 శాతం భూములు ఇప్పటికే ఇండస్ట్రీలకు కేటాయించడమే దీనికున్న డిమాండ్‌కు నిదర్శనం. పత్తి పండించే రైతుకు గిట్టుబాటు ధర, స్థానిక యువతకు ఉద్యోగం, విదేశీ మారక ద్రవ్యాన్ని తెచ్చే ఎగుమతులు.. ఇలా అన్ని కోణాల్లోనూ కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ తెలంగాణ ప్రగతి చక్రంలో కీలక మైలురాయిగా నిలవబోతోందితెలంగాణ పారిశ్రామిక ముఖచిత్రంలో వరంగల్ జిల్లా మరో చారిత్రాత్మక ఘట్టానికి వేదిక కాబోతోంది. గీసుకొండ, సంగెం మండలాల పరిధిలో 1,327 ఎకరాల్లో విస్తరించిన కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. కేంద్ర ప్రభుత్వ 'పీఎం మిత్ర' పథకం కింద బ్రౌన్‌ఫీల్డ్ ప్రాజెక్ట్‌గా ఎంపికైన ఈ పార్క్‌ను, ఈ నెల 10న ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. ఇది కేవలం ఒక పారిశ్రామిక ప్రాజెక్ట్ మాత్రమే కాదు, ఉత్తర తెలంగాణ ఆర్థిక గమనాన్ని మార్చే ఒక గేమ్ ఛేంజర్.కేంద్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన '5ఎఫ్' విజన్ (ఫార్మ్, ఫార్మ్ టు ఫైబర్, ఫైబర్ టు ఫ్యాక్టరీ, ఫ్యాక్టరీ టు ఫ్యాషన్, ఫ్యాషన్ టు ఫారిన్) కాన్సెప్ట్‌తో ఈ పార్క్ రూపుదిద్దుకుంది. అంటే పత్తి సాగు చేసే రైతు నుంచి, విదేశీ వీధుల్లో ఫ్యాషన్ దుస్తుల ప్రదర్శన వరకు ఒకే గొడుగు కింద కార్యకలాపాలు సాగుతాయి. ఇందుకోసం కేంద్రం మొదటి దశలో 200 కోట్లు కేటాయించగా, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో గడిచిన రెండేళ్లలో పనులు శరవేగంగా పూర్తయ్యాయి.మొత్తం 1,695 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో అభివృద్ధి చెందిన ఈ పార్క్‌లో అత్యాధునిక మౌలిక సదుపాయాలు కల్పించారు. పరిశ్రమల కోసం ప్రత్యేకంగా 232/132/33 కేవీ పవర్ సబ్ స్టేషన్లు, 220 కేవీ ట్రాన్స్‌మిషన్ లైన్లు ఏర్పాటు చేశారు. రోజుకు 12 ఎంఎల్‌డీ నీటిని సరఫరా చేసే వ్యవస్థను అందుబాటులోకి తెచ్చారు. పారిశ్రామిక వ్యర్థాలను శుద్ధి చేసేందుకు 5 ఎంఎల్‌డీ సామర్థ్యం కలిగిన 'సీఈటీపీ జీరో లిక్విడ్ డిశ్చార్జ్' ప్లాంట్ ట్రయల్ రన్‌లో ఉంది.ఒకప్పుడు పనుల జాప్యంతో నిరాశ చెందిన స్థానిక యువతకు, రైతులకు ఈ పార్క్ ఇప్పుడు ఆశాదీపంలా మారింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా సుమారు 24,400 మందికి నేరుగా ఉపాధి లభించనుంది.

ఇప్పటికే 2 వేల మంది విధుల్లో ఉండగా, రానున్న రోజుల్లో శిక్షణ పొందిన వేలాది మందికి అవకాశాలు దక్కనున్నాయి. ఇప్పటికే గణేశా ఎకో, యంగ్ వన్ వంటి కంపెనీలు ఉత్పత్తి ప్రారంభించాయి. ప్రముఖ బ్రాండెడ్ కంపెనీ 'కైటెక్స్' కూడా ప్రారంభానికి సిద్ధంగా ఉంది. ఇప్పటివరకు 3842 కోట్ల పెట్టుబడులు రాగా, భవిష్యత్తులో ఇది 6వేల కోట్లకు చేరుతుందని అంచనా. 2017లో శంకుస్థాపన జరిగినప్పటి నుంచి ఎన్నో ఆటంకాలను దాటుకుని నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఓరుగల్లు గడ్డపై అంతర్జాతీయ స్థాయి టెక్స్‌టైల్ హబ్ సాకారమైంది. పార్క్‌లోని 62 శాతం భూములు ఇప్పటికే ఇండస్ట్రీలకు కేటాయించడమే దీనికున్న డిమాండ్‌కు నిదర్శనం. పత్తి పండించే రైతుకు గిట్టుబాటు ధర, స్థానిక యువతకు ఉద్యోగం, విదేశీ మారక ద్రవ్యాన్ని తెచ్చే ఎగుమతులు.. ఇలా అన్ని కోణాల్లోనూ కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ తెలంగాణ ప్రగతి చక్రంలో కీలక మైలురాయిగా నిలవబోతోంది.

# జేబులు ఖాళీ చేస్తున్న క్యాబ్ దందా

హైదరాబాద్, మే 4, సామాన్యులు భాగ్యనగరంలో క్యాబ్‌లు, ఆటోల్లో ప్రయాణించాలంటే దడ పుట్టించే ధరలను ఎదుర్కోవాల్సి వస్తోంది. ప్రయాణికుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని అగ్రిగేటర్ సంస్థలు, డ్రైవర్లు అడ్డగోలుగా ఛార్జీలు వసూలు చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయిఒక ప్రయాణికుడు ఒకే మార్గంలో తరచుగా ప్రయాణిస్తుంటే, సదరు యాప్ అల్గారిథమ్ దానిని విశ్లేషించి ధరను పెంచుతోంది. గతంలో రూ. 200 ఉన్న రూట్లలో ప్రస్తుతం రూ. 350 వరకు వసూలు చేస్తున్నారు. పీక్ అవర్స్‌లో ఒక్కో ప్రయాణంపై రూ. 200 నుండి రూ. 300 వరకు అదనంగా భారం పడుతోంది.గ్యాస్, డీజిల్ కొరత పేరుతో డ్రైవర్లు ప్రయాణికుల నుండి అదనపు డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. క్యాబ్ బుక్ అయిన తర్వాత ఫోన్ చేసి గమ్యస్థానాన్ని అడిగి, ఎక్కువ ఇస్తేనే వస్తామని షరతులు విధిస్తున్నారు. తెల్లవారుజామున లేదా రాత్రి వేళల్లో రైల్వే స్టేషన్లు, ఎయిర్‌పోర్టులకు వెళ్లే వారిని లక్ష్యంగా చేసుకుని యాప్‌లో ఉన్న ధర కంటే రెండు రెట్లు ఎక్కువ వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి. ఏసీ ఆన్ చేయడానికి కూడా అదనపు ఛార్జీలు డిమాండ్ చేస్తున్నారని ప్రయాణికులు వాపోతున్నారు.ప్రయాణం ఖరారు చేసుకునే ముందు యాప్‌లో ధరను ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవాలి.ధర విషయంలో డ్రైవర్లకు ముందే స్పష్టత ఇవ్వడం ద్వారా అదనపు వసూళ్లకు అవకాశం ఉండదు.ఒకే యాప్‌పై ఆధారపడకుండా వేర్వేరు యాప్‌లను వాడటం వల్ల రాయితీలు పొందే వీలుంటుంది.డ్రైవర్ అనుచితంగా ప్రవర్తిస్తే యాప్‌లో ఫిర్యాదు చేయడం ద్వారా వారికి రేటింగ్ తగ్గుతుంది.క్యాబ్‌ల అధిక ధరలపై స్పందించిన హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ అధికారి దీనిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# జైలులో క్రిశాంక్ ను పరామర్శించిన కేటీఆర్



**సంగారెడ్డి ప్రజాబలం ప్రతినిధి:** సంగారెడ్డి జైలులో కాంగ్రెస్ ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసుల్లో నిర్బంధంలో ఉన్న మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ మన్నె క్రిషాంక్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. ఆయనతో పాటు మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, పాడి కౌశిక్ రెడ్డి, సంజయ్, కేపి వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మరియు పలువురు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

కేటీఆర్ మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీకార రాజకీయాలతో బీఆర్ఎస్ నాయకులను లక్ష్యంగా చేసుకుని అక్రమ కేసులు పెడుతోందని తీవ్రంగా విమర్శించారు. మన్నె క్రిషాంక్ ఒక చదువుకున్న యువకుడు, న్యాయవాది, పీహెచ్డీ పట్టా పొందిన వ్యక్తి. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమంలో ముందుండి పోరాడిన ఆయన, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత టీఎస్ఎండీసీ ఛైర్మన్గా బాధ్యతలు నిర్వర్తించారు అని తెలిపారు. గత రెండున్నర సంవత్సరాలుగా ప్రభుత్వ అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తూ, ప్రజల ముందుకు తీసుకువస్తున్నందుకు క్రిషాంక్‌పై వరుసగా కేసులు నమోదు చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. "నాలుగేళ్ల కంటే తక్కువ శిక్ష ఉన్న కేసుల్లో స్టేషన్ బెయిల్ ఇవ్వాల్సిన పరిస్థితిలో, 12 రోజులుగా జైలులో పెట్టి 'హ్యాబిచ్యువల్ అఫెండర్'గా చూపించడం దుర్మార్గం" అని అన్నారు. కేటీఆర్ వివరించిన ప్రకారం, క్రిషాంక్‌పై సుమారు 35 కేసులు నమోదు చేయబడ్డాయి. వాటిలో ముఖ్యంగా.. మిస్ ఇంగ్లాండ్‌పై జరిగిన వేధింపుల ఘటనను సోషల్ మీడియాలో ప్రస్తావించినందుకు ఒక కేసు, ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు, బినామీ కంపెనీల వ్యవహారాలను బయటపెట్టినందుకు మరో కేసు, కాంట్రాక్టుల కేటాయింపుల్లో అవినీతిని వెలుగులోకి తెచ్చినందుకు కేసులు, గ్రామీణ స్థాయిలో జరిగిన అన్యాయాలను ప్రశ్నించినందుకు కేసులు పెట్టారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న నేరాలపై ప్రభుత్వం దృష్టి పెట్టకుండా, సోషల్ మీడియా పోస్టులపై కేసులు పెట్టడంలోనే బిజీగా ఉందని కేటీఆర్ విమర్శించారు. "కరీంనగర్లో పగటిపూట కాల్పులు జరుగుతున్నా ప్రభుత్వం స్పందించలేదు. కానీ ఎవరు ట్వీట్ చేశారు అన్నదానిపై మాత్రం అప్రమత్తంగా ఉంది" అని అన్నారు.

పోలీసు వ్యవస్థను ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తోందని ఆరోపిస్తూ, "పోలీసులు ముఖ్యమంత్రి ప్రైవేట్ ఆర్మీలా పనిచేస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్, హ్యాకింగ్, జర్నలిస్టులపై వేధింపులు వంటి చర్యలు కొనసాగుతున్నాయి" అని కేటీఆర్ అన్నారు. హైకోర్టు ఆదేశాలను కూడా లెక్క చేయకుండా క్రిషాంక్‌ను అరెస్ట్ చేయడం చట్టవిరుద్ధమని పేర్కొంటూ, ఈ విషయంపై కోర్టులో కంటెంప్ట్ పిటిషన్ వేస్తామని తెలిపారు.

"మా నాయకులను వేధించినా మేము వెనక్కి తగ్గం. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు మా పోరాటం కొనసాగుతుంది" అని బీఆర్ఎస్ పార్టీ తరఫున కేటీఆర్ హెచ్చరించారు. అదేవిధంగా, బీఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్తలకు ధైర్యం చెప్పుతూ, "ఎవరూ భయపడవద్దు. పార్టీ లీగల్ సెల్ మీకు అండగా ఉంటుంది. న్యాయం, ధర్మం మన వైపు ఉన్నాయి" అని తెలిపారు.

# కూకట్ పల్లి, ప్రగతి నగర్ లో సగం ఇళ్లు ఖాళీ...

హైదరాబాద్, మే 4, హైదరాబాద్ మహానగరంలో రియల్ ఎస్టేట్ దూకుడు బ్రేకుల్లేని బండిలా దూసుకుపోతూంటే, కూకట్ పల్లిని ఆనుకుని ఉన్న ప్రగతీనగర్ పరిసర ప్రాంతాల్లో మాత్రం వింత పరిస్థితులు నెలకున్నాయి. ముఖ్యంగా ప్రగతీ నగర్, నిజాంపేట్‌లో లోల్డ్ అపార్ట్మెంట్‌లలో ఫ్లాట్లు కొనేందుకు ఆసక్తి చూపేవారు లేక, ఇటు ఓనర్స్ , అటు దళారీలు చుక్కలు చూస్తున్నారు.

ఫ్లాట్ ఫర్ సేల్ అని బోర్డు పెట్టి నెలలు గడుస్తున్నా, వామ్మో ఈ ఫ్లాట్లు మాకొద్దంటూ కొనేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో గత ఏడాదిన్నర కాలంగా ఈ ప్రాంతాల్లో అమ్మకాలు దారుణంగా పడిపోయాయి. 12ఏళ్ల క్రితం బ్యాచిలర్స్ గా ఉన్నప్పుడు కొనేశాం. ఇప్పుడు ఇక్కడ అమ్మేద్దాం అంటే కొనేవాళ్లు లేరంటూ ఇంటి ఓనర్స్‌లో నిరుత్సాహం నెలకొంది.కూకట్‌పల్లిని ఆనుకుని, ఐటీ కంపెనీలకు అందుబాటు దూరంలో ఉన్న ప్రగతీ నగర్, నిజాంపేట్ ప్రాంతాల్లో సింగిల్ బెడ్ రూమ్ ఫ్లాట్ కొనాలంటే తక్కువలో తక్కువ 40లక్షలకుపైగా చెల్లించాలి. డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ ఐతే జీఎస్ టీతో కలిపి 85 లక్షలకుపైమాటే, అయితే ఇంత ఖర్చు చేసి కొందామంటే, ఇప్పటికే ఆ నిర్మాణాలు 15ఏళ్ల క్రితం కట్టినవి కావడంతో అన్ని లక్షలు పోసి, మరీ అంత పాత ఫ్లాట్లు అవసరమా అనే ఉద్దేశ్యంతో లైట్ తీసుకుంటున్నారు కొనుగోలుదారులు.ఈ ప్రాంతాల్లో ఇళ్లు పాత నిర్మాణాలని అనుకుంటున్న సమయంలో మూలిగే నక్కపై హైడ్రా బుల్డోజర్ పడ్డట్టు, ప్రగతీ నగర్, నిజాంపేట్ పరిసర ప్రాంతాల్లో హైడ్రా భయం ఫ్లాట్ల కొనుగోలు, అమ్మకాలపై స్పష్టంగా కనిపిస్తోంది. అపార్ట్మెంట్‌లో ఫ్లాట్ కొందామంటే, పంచాయితీ అనుమతితో ఎప్పుడో నిర్మించారు, ఏ చెరువు పరిధిలో ఆక్రమణ అని హైడ్రా కూల్చేస్తే, మొత్తానికి మునిగిపోతామనే భయం వినియోగదారులను వెంటాడుతోంది. దీంతో సాధారణ రోజుల్లో జరిగే అమ్మకాల్లో కనీసం 15శాతం కూడా జరగడం లేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.ఇదిలా ఉంటే ఆది నిష్టూరం కంటే అంత్య నిష్టూరం మేలన్నట్లు, నెలల తరబడి వేచి ఉంటే అక్కడక్కడా, అరకొరగా ఫ్లాట్లు అమ్మకాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా అపార్ట్మెంట్ నిర్మించిన ఏడాది ఆధారంగా కొనుగోలు చేసే వారి సంఖ్య ఎక్కువగా కనిపిస్తోంది. 6ఏళ్ల క్రితం కట్టిన నిర్మాణాలు కొనేందుకు మాత్రమే ఆసిక్తి చూపుతున్నారు. దీంతో 10ఏళ్లు దాటిన నిర్మాణాలు, ఫ్లాట్ ఫర్ సేల్ అంటూ పెట్టిన బోర్డులు నెలల తరబడి, ఎండకు ఎండి, వానకు తడిచిపోతున్నాయే తప్ప. ఈ ప్రాంతాల్లో ఏజ్ బార్ ఫ్లాట్లు మాత్రం అమ్ముడుకావడంలేదు.నేను గత 24 ఏళ్లుగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాను. ఇప్పుడు ప్రగతీ నగర్ పరిసర ప్రాంతాల్లో ఇళ్ల కొనుగోళ్లు 50శాతంపైగా నిలిచిపోయాయి. హైడ్రా ఏర్పాటు చేసిన నాటి నుంచి ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. చెరువుకు దూరంగా ఉన్నా కొనేందుకు వెనకాడుతున్నారు. హైడ్రా క్లియరెన్స్ సర్టిఫికేట్ ఉందా అని అడుగుతున్నారు. 3వ ఫ్లోర్‌కు రిజిస్ట్రేషన్స్ లేకపోవడంతో కొనేందుకు ఆసక్తి చూపడం లేదు. అనుమతులు లేకుండా నిర్మించి ఫ్లోర్ లు కొనాలంటే లోన్లు రావడంలేదు. ఎక్కువ శాతం మంది లోన్ ద్వారానే ఇళ్ల కొనుగోలు చేస్తుంటారు.

-మహ్మద్ అబ్దుల్ నబీ, ప్రగతీనగర్, హైదరాబాద్నేను 20ఏళ్లుగా రియల్ ఎస్టేట్ లో ఉన్నాను. 40లక్షల నుంచి 60 లక్షల బడ్జెట్ లోపు ఇళ్ల అమ్మకాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ప్రస్తుతం 10ఏళ్ల క్రితం కట్టిన ఇళ్లు 32లక్షల నుంచి 40లక్షల లోపు సింగిల్ బెడ్ రూమ్ ధర పలుకుతోంది. ఇప్పుడు ఇంటి అద్దెలు కూడా పెరగడంతో కొంత మంది కొని ,ఇళ్లు అద్దెకు ఇచ్చేస్తున్నారు. నిజాంపేట్ పరిధిలో ఇళ్ల అమ్మకాలు, కొనుగోళ్లు విపరీతంగా తగ్గాయి. మేం ఇళ్లు అమ్మాలని చూస్తుంటే కొనేవాళ్లు రావడంలేదు. ఒకవేళ కొనడానికి ముందుకొచ్చినా, వాళ్లు చెల్లించే ధర , మేం అనుకున్న దానికంటే చాలా తక్కువగా ఉంటోంది. దీంతో ఏళ్ల తరబడి కొన్ని ఇళ్లు సేల్ బోర్డులతోనే సరిపెట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది.

# ఎఐఎంఎస్ఆర్‌లో అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ శిక్షణ

## సమయోచిత నిర్ణయమే ప్రాణ రక్షణకు కీలకం: డీన్ డా.ల్త్రైడ్ జె అగస్టిన్

చిత్తూరు, మే 4: అత్యవసర వైద్య పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడే నైపుణ్యాల పెంపు లక్ష్యంగా అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (ఏఐఎంఎస్ఆర్)లో రెండు రోజుల బేసిక్ లైఫ్ సపోర్ట్ (బీఎల్ఎస్), అడ్వాన్స్‌డ్ కార్డియాక్ లైఫ్ సపోర్ట్ (ఏసీఎల్ఎస్) శిక్షణా కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ ప్రమాణాలతో నిర్వహిస్తున్న ఈ వర్క్‌షాప్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ రెండు రోజుల శిక్షణా కార్యక్రమం అపోలో నాలెడ్జ్ సిటీలోని డా. పీసీఆర్‌కేసీ ఆడిటోరియంలో జరుగుతోంది. అపోలో హాస్పిటల్ ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఏహెచ్ఈఆర్ఎఫ్), అపోలో సిమ్యులేషన్ సెంటర్ (ఏఎస్‌సీ) సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. ఇందులో పాల్గొంటున్న వైద్య విద్యార్థులకు అత్యవసర పరిస్థితుల్లో అనుసరించాల్సిన విధానాలపై నిపుణులు సవివరంగా శిక్షణ అందిస్తున్నారు.ఈ కార్యక్రమం ప్రారంభోత్సవంలో ఏఐఎంఎస్ఆర్ డీన్ డాక్టర్‌ల్త్రైడ్ జె అగస్టిన్ మాట్లాడుతూ, వైద్య విద్యార్థుల్లో ప్రాణరక్షణ నైపుణ్యాల పెంపుకు ఇటువంటి వర్క్‌షాప్‌లు ఎంతో దోహదపడతాయని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో సమయోచిత నిర్ణయాలు రోగి ప్రాణాలను కాపాడగలవని, బీఎల్ఎస్, ఏసీఎల్ఎస్ శిక్షణ ప్రతి వైద్య విద్యార్థికి అవసరమని చెప్పారు. 'రోగి ప్రాణాపాయ పరిస్థితుల నుంచే నేర్చుకునే విధానం' ద్వారా ప్రాక్టికల్ శిక్షణ పొందిన విద్యార్థుల్లో తక్షణ స్పందన, నిర్ణయ సామర్థ్యాలు మెరుగుపడతాయని ఆయన వివరించారు. సిమ్యులేషన్ ఆధారిత శిక్షణతో అత్యవసర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనే నైపుణ్యం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అకడమిక్స్ అసోసియేట్ డీన్ డాక్టర్ రమ్యా రామకృష్ణన్ మాట్లాడుతూ, ఈ శిక్షణా కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల నుంచి 13 మంది అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ ఇన్‌స్ట్రక్టర్లు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం అపోలో సిమ్యులేషన్ సెంటర్‌కు చెందిన డాక్టర్ తిలక ముత్తయ్య నాయకత్వంలో జరుగుతోందన్నారు. ఇటువంటి వర్క్‌షాప్‌ల ద్వారా విద్యార్థులు కీలక నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని అభివృద్ధి చేసుకోవడంతో పాటు, రోగులకు సమయానుకూలంగా సమర్థవంతమైన సేవలు అందించే నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటారని ఆమె పేర్కొన్నారు.ఈ శిక్షణలో భాగంగా పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు ప్రాథమిక జీవన రక్షణ (బీఎల్ఎస్), అడ్వాన్స్ కార్డియాక్ లైఫ్ సపోర్ట్ (ఏసీఎల్ఎస్)పై ప్రాక్టికల్‌తో పాటు థియరీ శిక్షణ అందిస్తున్నారు. గుండెపోటు, శ్వాస ఆగడం వంటి అత్యవసర పరిస్థితులను తక్షణమే గుర్తించి సమయానికి సరైన చికిత్స అందించే విధానాలపై నిపుణుల మార్గదర్శకత్వంలో శిక్షణ ఇస్తున్నారు. ఆధునిక సిమ్యులేషన్ సాంకేతికతతో వాస్తవ పరిస్థితులను అనుకరించి శిక్షణ ఇవ్వడం ఈ కోర్సు ప్రత్యేకతగా నిలుస్తోంది.

# ఇరిగేషన్ శాఖ ఈఈ సతీష్ చంద్ర ఆత్మహత్య

నల్లగొండ జిల్లా ఇరిగేషన్ శాఖలో విషాదం నెలకొంది. ఇరిగేషన్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సతీష్ చంద్ర ఆత్మహత్య చేసుకున్నారు. సాగునీటి కాలువలో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. ఉదయ సముద్రం ప్రాజెక్టు పరిధిలోని చందనపల్లి ఆ37 కాలువ లో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. సతీష్ చంద్ర మృతిపై అనుమానాలు వున్నాయని కుటుంబ సభ్యుల అరోపణ. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# భవిష్యత్తు బీజేపీ దే

హైదరాబాద్ ఈ నెల 10 న జరగబోయే ప్రధాని మోదీ బహిరంగ సభ విజయవంతం చేయాలని భాజాపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పిలుపు నిచ్చారు. రెండు లక్షల మంది ప్రజలతో బహిరంగ సభకు సన్నాహాలు చేస్తున్నాము. దేశంలో మార్పు జరుగుతుంది..మోదీ రాకతో తెలంగాణ లో పెను మార్పులు రానున్నాయి.. భాజాపా శకం ప్రారంభం కానుంది. పశ్చిమ బెంగాల్ లో భాజాపా గెలుపు దిశగా వెళ్తుండడం శుభ పరిణామం. ఎన్నికల ప్రచారంలోనే భాజపా స్పష్టమైన ఆధిక్యం సాధిస్తుందని చెప్పామని అన్నారు. మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల మాట్లాడుతూ మల్కాజ్ గిరి పార్లమెంట్ లో ఎన్నికల అనంతరం మరోసారి మోదీ అడుగుపెట్టనున్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో భాజపా కు వచ్చిన ఫలితాలు చూస్తుంటే ఇదే తెలంగాణలో పునరావృతం అవుతుందని అనుకుంటున్నాము. బెంగాల్,అస్సాం రాష్ట్రాల్లో భాజపా ప్రభంజనం స్పష్టంగా కనిపిస్తుంది. కేరళ,తమిళనాడు లో ఆశించిన ఫలితాలు వస్తున్నాయి. రాష్ట్రాల అభివృద్ధి తోనే దేశ అభివృద్ధి ముడిపడి ఉంది. తెలంగాణలో 7 వేల కోట్లతో అభివృద్ధి చేయనున్నారు. రాబోయే హైదరాబాద్ తో పాటు మరో రెండు కార్పొరేషన్ లలో భాజాపా విజయం సాధించేందుకు కృషి చేస్తున్నాం. భవిష్యత్తు భాజపా పార్టీదే అని అన్నారు.

### అడ్డంకులున్నా..అధిగమించి.. అధికార పీఠం వైపు దళపతి అడుగులు

చెన్నై తమిళనాడులో సంచలన ఫలితాలు వెలువడ్డాయి. స్థాపించిన రెండేళ్లో దళపతి విజయ్ అనూహ్య విజయం సాధించారు. యువత, దళిత ఓటు బ్యాంకు అయనకు బాగా కలిసోచ్చాయి. 2024 ఫిబ్రవరి 2న టీవీకే పార్టీని స్థాపించారు. మరో వైపు అధికార డిఎంకె హిందూ వ్యతిరేక ముద్రతో భారీగా నష్టపోయింది. తమిళనాడు ఉన్నా కనిపించని భారీ శూన్యత, విజయ్ కు ఉన్న విపరీతమైన ఫాలోయింగ్, అయనను పదేపదే టార్గెట్ చేసి టార్చర్ చేయడం.. ఇది సానుభూతి పెంచింది. పాలక డీఎండీకే వైఫల్యాలు.. అన్నాడీఎంకే అనాశక్తత అన్ని విజయ్ కు కలిసివచ్చాయి.

## కాలేజ్ డ్రాపౌట్ నుంచి సీఎం దాకా...

# జన నాయగన్



చెన్నై, మే 4, (న్యూస్ పల్స్)తమిళనాడులో కొత్త రాజకీయం మొదలైంది. ఎన్నికల్లో తక్కువ అంచనా వేసిన రాజకీయ ప్రత్యర్థులకు తన కెపాసిటీ ఏంటో తెలిసేలా చేశాడు టీవీకే అధినేత జోసెఫ్ విజయ్. నటుడి నుంచి రాజకీయ నాయకుడిగా మారిన దళపతి విజయ్ గత ఏడాది తమిళగ వెట్రి కజగం పార్టీ స్థాపించి అందరి దృష్టిని ఆకర్షించారు. తాజాగా జరుగుతున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో విజయ్ పార్టీ టీవీకే ముందంజలో దూసుకెళ్తోంది. అధికార డీఎంకే మూడో స్థానానికి పరిమితం కాగా, అన్నాడీఎంకే అనూహ్యంగా రెండో స్థానంలో కొనసాగుతోంది. విజయ్ పార్టీ టీవీకే 100 స్థానాలకు పైగా ఆధిక్యంలో ఉండగా, అన్నాడీఎంకే 70 కి పైగా, డీఎంకే 50 స్థానాల్లో ముందంజలో ఉన్నాయి.తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో కింగ్ గా నిలిచిన విజయ్ కాలేజీ డ్రాపౌట్ అని తెలిసి అంతా షాకవుతున్నారు. దళపతి విజయ్ అసలు పేరు జోసెఫ్ విజయ్ చంద్రశేఖర్. సినిమాలకు గుడ్ బై చెప్పి ప్రజల కోసం రాజకీయాల్లోకి వస్తున్నట్లు ప్రకటిన విజయ్.. అందుకనుగుణంగా వ్యవహరించి తమిళన రాజకీయాల్లో సరికొత్త శక్తిగా ఎదుగుతున్నారు. ఎన్నికల ఫలితాల్లో టీవీకే సత్తా చాటుతుండగా.. ఆయన ఏం చదువుకున్నారని సెర్చ్ చేస్తున్న ఫ్యాన్స్.. కాలేజీ డ్రాపౌట్ అని తెలిసి ఆశ్చర్యపోతున్నారు. సినిమాల్లోకి వచ్చి సక్సెస్ అయిన విజయ్ ఇప్పుడు పొలిటికల్ ఎంట్రీ ఇచ్చి కింగ్ మేకర్‌గా మారారు. తొలి ఎన్నికతోనే సీఎం రేంజ్‌కు ఎదిగారు. టీవీకే అధినేత విజయ్ తన ప్రాథమిక విద్యను చెన్నైలోని కోడంబాక్కంలో ఉన్న ఫాతిమా స్కూల్‌లో పూర్తి చేశారు. తర్వాత ఆయన విరుగంబాక్కంలోని బాలలోక్ స్కూల్‌లో టెన్త్ వరకు చదివారు. చదువులో టాపర్ కాకపోయినా చురుకుగా ఉండేవారు. మంచి మార్కులు తెచ్చుకునే విజయ్ మనస్సు పుస్తకాల కంటే ఎక్కువగా స్టేజ్, కెమెరా వైపు మళ్లేది. ఆయన తండ్రి ఎస్.ఎ. చంద్రశేఖర్ సినిమా దర్శకుడు కావడంతో నటన అనేది వారసత్వంగా వచ్చింది. స్కూల్ పూర్తయ్యాక విజయ్ చెన్నైలోని ప్రసిద్ధ లోయోలా కాలేజీలో విజువల్ కమ్యూనికేషన్ కోర్సులో చేరారు. కానీ చదువు కంటే ఆయనకు సినిమాల్లోకి రావాలని కోరిక బలంగా ఉండేది. కాలేజీ రోజుల్లోనే విజయ్ సినిమాల్లోకి వెళ్లాలని వైపు మళ్లింది. షూటింగ్‌లు, ఆడిషన్స్ కు వెళ్తూ సినిమాల్లో అవకాశాల కోసం ప్రయత్నాలు పెంచారు. దాంతో ఈ చదువులు అవి తన కెరీర్ కాదని, సినిమాలే కెరీర్ అని గట్టిగా ఫిక్స్ అయ్యారు. దాంతో విజయ్ ఒక పెద్ద నిర్ణయం తీసుకున్నారు. కాలేజీ చదువు మధ్యలోనే వదిలేసి ఫోకస్ అంతా సినిమాలపైనే పెట్టారు. దాంతో కాలేజీ డ్రాపౌట్‌గా మారారు.విజయ్ మొదట నటుడిగా నిరూపించుకున్నాడు. ఒక్కో సినిమాతో తనదైన గుర్తింపును సంపాదించుకున్నారు. విజయ్ సినిమాలు బాక్సాఫీస్ వద్ద రికార్డులు తిరగరాశాయి. ఈ క్రమంలో దక్షిణాది సినీ పరిశ్రమలలో అత్యధిక పారితోషికం తీసుకునే నటులలో ఒకరిగా నిలిచారు. సినిమాలతో పాటు సమాజంపై కొంత అవగాహన ఉన్న వ్యక్తిగా విజయ్ కి పేరుంది. గత పదేళ్లలో విజయ్ తీసిన సినిమాలు ఆలోచింపజేసేవిగా ఉంటాయి. యువతపై ఆయనకున్న పట్టు, సామాజిక సమస్యలపై బహిరంగంగా మాట్లాడటం సామాన్యులకు మరింత దగ్గర చేశాయి.విజయ్ తన డిగ్రీని పూర్తి చేయలేకపోయినా సినిమాల్లో చేసిన కృషిని ఎవరూ విస్మరించలేరు. ఈ క్రమంలో 2007లో డాక్టర్ ఎం.జి.ఆర్. ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ సినీ పరిశ్రమకు ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్‌తో విజయ్‌ను సత్కరించింది.రాజకీయాల్లోకి అడుగుపెట్టాలని భావించిన విజయ్ సినిమాకు గుడ్ బై చెప్పాడు. సొంత పార్టీ ‘టీవీకే’ను స్థాపించారు. అభ్యర్థుల ఎంపికలో సైతం చురుకుగా వ్యవహరించి నేడు ప్రయోజనం పొందుతున్నారు. ఇటీవల ఎగ్జిట్ పోల్స్ అన్నీ డీఎంకే అధికారం అని చెప్పగా.. వాటిని తప్పు అని నిరూపిస్తూ విజయ్ టీవీకే పార్టీ 100కు పైగా స్థానాల్లో ఆధిక్యం ప్రదర్శిస్తోంది. తమిళనాడు సీఎంగా విజయ్ ప్రమాణం చేస్తారని పార్టీ నేతలు చెబుతున్నారు.

## విజిల్ దెబ్బకు ఆలౌట్...

చెన్నై, మే 4, (న్యూస్ పల్స్)దశాబ్దాలుగా ద్రవిడ్ పార్టీల కంచుకోటగా ఉన్న తమిళనాడు రాజకీయాల్లో ఒక కొత్త శకం ప్రారంభమైనట్టు కనిపిస్తోంది. 2026 అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు సరళిని గమనిస్తే, రాష్ట్ర రాజకీయ ముఖచిత్ర పూర్తిగా మారుతున్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఎవరూ ఊహించని విధంగా రాజకీయాల్లోకి అప్పుడే అ?గుపెట్టిన దళపతి విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం ఒక ప్రభంజనాన్ని సృష్టిస్తోంది. ఈ ఎన్నికల ఫలితాల్లో అత్యంత ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే, రాష్ట్ర ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ తన స్ట్రాంగ్ నియోజకవర్గమైన కొలత్తూరులో వెనుకంజలో ఉన్నారు. టీవీకే అభ్యర్థి వీఎస్ బాబు అక్కడ ముఖ్యమంత్రిపై ఆధిక్యాన్ని ప్రదర్శిస్తున్నారు. కేవలం స్టాలిన్ మాత్రమే కాకుండా ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ సైతం చెపాక్ తిరువల్లికేణి నియోజకవర్గంలో వెనుకబడి ఉన్నారు. ప్రస్తుతం ట్రెండ్స్ ప్రకారం 100కుపైగా నియోజక వర్గాల్లో టీవీకే ఆధిక్యంలో ఉంది. అన్నాడీఎంకే 80 స్థానాల్లో ముందంజలో ఉంది. అధికార డీఎంకే మాత్రం 50 స్థానాలకే పరిమితం అయ్యింది. తమిళ సినీ పరిశ్రమలో టాప్ హీరోగా ఉన్న విజయ్, తన రాజకీయ పార్టీ టీవీకే స్థాపించి మొదటిసారిగా ఎన్నికల బరిలోకి దిగారు. మొత్తం 234 స్థానాల్లో ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోకుండా ఒంటరిగానే పోటీ చేశారు. ఆయన సినిమా ఇమేజ్ ఓట్లుగా మారుతుందా అన్న సందేహాలు ఈ ఫలితాలకు సమాధానం చెబుతున్నాయి. తమిళనాడు అసెంబ్లీకి ఏప్రిల్ 23న పోలింగ్ జరిగింది. ఈ ఎన్నికల్లో ఓటర్లు మునుపెన్నడూ లేనివిధంగా 84.63 శాతం భారీ పోలింగ్‌తో సరికొత్త చరిత్ర సృష్టించారు. ఇంత భారీ స్థాయిలో ఓటింగ్ నమోదు కావడం మార్పునకు సంకేతంగా విశ్లేషకులు భావించారు. ఇవాళ ఓట్ల లెక్కింపు కాగానే టీవీకే ఆధిక్యం స్పష్టమైంది. ఈ ఎన్నికల్లో అందరి దృష్టి కీలకమైన నియోజకవర్గాలపై ఉంది. కొలత్తూరులో ముఖ్యమంత్రి స్టాలిన్ పోటీ చేశారు. ప్రస్తుతం వెనుకంజలో ఉన్నారు. చెపాక్- తిరువెల్లికేణిలో ఉదయనిధి స్టాలిన్ పోటీ చేశారు. అక్కడ వెనుకంజలో ఉన్నారు. ఎడప్పాడిలో ఏఐఏడీఎంకే అధఇనేత ఎడ్పాడి పళని స్వామి పోటీ చేసి ముందంజలో ఉన్నారు. పన్నీర్ సెల్వం పోటీ చేసిన బోడినాయకనూర్‌లో విజయం దిశగా సాగుతున్నారు. తమిళనాడులో గత ఐదేళ్లలో అధికారంలో ఉన్న డీఎంకే ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత ఉందా లేదా, విజయ్ పట్ల యువతలో ఉన్న క్రేజ్ ఈ ఫలితాలకు కారణమా అన్నది చర్చనీయాంశంగా మారింది. చాలా ఎగ్జిట్ పోల్స్ డీఎంకే అధికారంలోకి వస్తుందని అంచనా వేసినప్పటికీ ఇండియా టుడే- యాక్సిస్ మై ఇండియా మాత్రం టీవీకే 98-120 స్థానాలు సాధిస్తుందని ముందే ఊహించింది. అదే సమయంలో 37 శాతం మంది ప్రజలు విజయ్ తదుపరి సీఎంగా చూడాలనుకుంటున్నారని ఆ సర్వే వెల్లడించింది. ఒక వేళ ఇదే ట్రెండ్ కొనసాగితే, తమిళనాడులో దశాబ్దాలుగా కొనసాగుతున్న డీఎంకే- ఏఐ డీఎంకే ద్విపాక్షిక రాజకీయాలకు విజయ్ గండికొట్టినట్టే కనిపిస్తోంది.

## ముగ్గరు సీఎంలకు షాక్

న్యూఢిల్లీ, మే 4, (న్యూస్ పల్స్) ముగ్గురు ముఖ్యమంత్రులకు మూడు రాష్ట్రాల ప్రజలు బిగ్ షాక్ ఇచ్చారు. తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళ ముఖ్యమంత్రులకు ఆయా రాష్ట్రాల ప్రజలు తిరస్కరించారు. తమిళనాడులో స్టాలిన్, పశ్చిమ బెంగాల్ లో మమత బెనర్జీ, కేరళలో ముఖ్యమంత్రి పినరయి విజయ్ నాయకత్వాన్ని ప్రజలు అంగీకరించలేదు.వీరు నాయకత్వం వహిస్తున్న పార్టీలు పూర్తిగా వెనుకంజలో ఉన్నాయి. తమిళనాడులో టీవీకే, పశ్చిమ బెంగాల్ లో బీజేపీ, కేరళలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేఅవకాశాలు కనిపిస్తున్నాయి. దీంతో ముగ్గురు ముఖ్యమంత్రుల పాలన ప్రజలకు మొహం మొత్తడంతోనే మరొక పార్టీని ఎన్నుకున్నారు. ప్రజలు మార్పును కోరుకున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఓట్ల లెక్కింపులో ఆ మూడు రాష్ట్రాల సీఎంలు స్టాలిన్, మమతా బెనర్జీ, పినరయి విజయన్ వెనుకంజ...

### విజయ్ గెలుపును ముందే చెప్పిన జ్యోతిష్యుడు

చెన్నై మే 4, (న్యూస్ పల్స్) తమిళనాడు రాజకీయాలు ఇప్పుడు ఒక సంచలన మలుపు వద్ద నిలిచాయి. శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతుండగా అందరి కళ్లు తమిళగ వెట్రి కళగం అధినేత విజయ్ నివాసంపైనే ఉన్నాయి. ఈ క్రమంలో విజయ్ వ్యక్తిగత జ్యోతిష్కుడు శ్రీ రాధన్ పండిట్ గతంలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. టీవీకే విజయం సాధిస్తుందని, విజయ్ సీఎం అవుతారని రాధన్ గతంలోనే చెప్పారు. కేవలం కోరికతోనే కాకుండా జ్యోతిష్య గణనల ఆధారంగా టీవీకే ఈ ఎన్నికలలో 150కి పైగా స్థానాలను కైవసం చేసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్‌పై రాధన్ పండిట్ సంచలన వ్యాఖ్యలు చేశారు. “స్టాలిన్ మళ్లీ ముఖ్యమంత్రి అయ్యే అవకాశం లేదు. ఇది నా వ్యక్తిగత అభిప్రాయం కాదు, జ్యోతిష్య గణనలు చెబుతున్న వాస్తవం” అని ఆయన అన్నారు. గతంలో 2021లో స్టాలిన్ ముఖ్యమంత్రి అవుతారని, 2016లో జయలలిత గెలుస్తారని తాను చెప్పిన అంచనాలు నిజమయ్యాయని, అదే ట్రాక్ రికార్డ్‌తో ఇప్పుడు విజయ్ విజయం గురించి చెబుతున్నానని ఎన్నికలకు ముందు వ్యాఖ్యానించారు.విజయ్‌కు లభిస్తున్న ప్రజా మద్దతును ఆయన ఒక సునామీతో పోల్చారు. “సునామీ రాకను ఎవరైనా అంచనా వేయగలరు కానీ విజయ్‌కు వస్తున్న మద్దతు పరిమాణాన్ని లెక్కగట్టడం ఎవరి వల్ల కాదు. ఇది ఎన్నికల ఫలితాల తర్వాత అందరికీ అర్థమవుతుంది” అని గతంలో ఆయన చేసపిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్‌గా మారాయి. రాజ రాజ చోళుడు, రాజేంద్ర చోళుడు వంటి గొప్ప చక్రవర్తులు జ్యోతిష్య సూత్రాలను పాటించి రాజ్యాలను పాలించారని, విజయ్ కూడా అదే బాటలో నడుస్తారని అన్నారు.విజయ్ మురుగన్ స్వామికి గొప్ప భక్తుడని, ఆయన అధికారం చేపట్టిన తర్వాత తమిళనాడులోని దేవాలయాలను తిరుపతి స్థాయి అభివృద్ధి చేస్తారని పండిట్ వెల్లడించారు.

# మిస్టర్ వర్క్ ఫ్రమ్ హోమ్’ మూవీ మే 15న విడుదల



మధుదీప్ చెలికాని రచన, దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని అరవింద్ మండ్యం లోటస్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై నిర్మించారు. అఊ.ఎ.నా.ఔ బాబ్జీ సమర్పిస్తున్నారు.ఈ చిత్ర టీజర్, ట్రైలర్, విభిన్నమైన ప్రమోషన్లు, పాటలకు ఇప్పటికే ప్రేక్షకుల నుండి అద్భుతమైన స్పందన లభించింది. తాజాగా మేకర్స్ విడుదల తేదీని ప్రకటించారు. మే 15న ఈ సినిమా శ్రీ వెంకట సాయి ఫిల్మ్స్, ముత్యాల రామదాస్ గారి డిస్ట్రిబ్యూషన్‌లో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

ఫ్యూచర్‌లో వర్క్ ఫ్రమ్ హోమ్ ఎలా ఉండబోతోందనే ఆసక్తికరమైన కాన్సెప్ట్‌తో పాటు, ఒక అందమైన ప్రేమకథ కూడా ఈ చిత్రంలో ప్రధాన ఆకర్షణగా ఉంటుంది. నిజాయితీ గల అబ్బాయి, అమ్మాయి ప్రేమించుకుంటే ఆ ప్రయాణం ఎంత వినోదాత్మకంగా ఉంటుందో ఈ సినిమాలో చూపించనున్నారు. ఈ హృద్యమైన కుటుంబ కథా చిత్రం సమ్మర్‌లో ప్రేక్షకులకు సంపూర్ణ వినోదాన్ని అందించడానికి సిద్ధంగా ఉంది.

ఈ చిత్రంలో నెల్లూరు సుదర్శన్, హర్ష చెముడు, గుండు సుదర్శన్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు.

## మే 15న థియేటర్లలోకి ‘రాక్షసపురం’ మూవీ : కె. ఎస్ రామారావు



ప్రముఖ నిర్మాణ సంస్థ క్రియేటివ్ కమర్షియల్స్ అధినేత, సీనియర్ నిర్మాత కేఎస్ రామారావు తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్న లేటెస్ట్ మూవీ ‘రాక్షసపురం’. కన్నడలో సంచలన విజయం సాధించిన ‘రాక్షసపుర’ చిత్రానికి ఇది తెలుగు అనువాదం. ఈ చిత్రాన్ని మే 15న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు నిర్మాత కేఎస్ రామారావు అధికారికంగా ప్రకటించారు.?

విభిన్నమైన నటనతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న రాజ్ బి శెట్టి ఈ సినిమాలో పవర్‌ఫుల్ పోలీస్ ఇన్ స్పెక్టర్ పాత్రలో నటించారు. డాక్టర్ రవి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఒక ఉత్కంఠభరితమైన మర్డర్ మిస్టరీ థ్రిల్లర్. ఇన్వెస్టిగేషన్ డ్రామా నేపథ్యంలో సాగే కథనం ప్రేక్షకులను అడుగడుగునా థ్రిల్‌కు గురి చేస్తుంది.

?విడుదల తేదీ మార్పుపై నిర్మాత కేఎస్ రామారావు స్పందిస్తూ..”ఈ సినిమాలోని మేకింగ్ విలువలు, సస్పెన్స్ ఎలిమెంట్స్ నన్ను బాగా ఆకట్టుకున్నాయి. అందుకే ఎలాంటి రాజీ పడకుండా ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులకు అందించాలని నిర్ణయించుకున్నాం. సినిమాను మే 7న విడుదల చేయాలని ముందుగా అనుకున్నప్పటికీ, మరిన్ని మెరుగైన థియేటర్లు, గరిష్ట స్థాయిలో ప్రేక్షకులకు చేరువయ్యేలా చేసేందుకు వీలుగా మే 15న విడుదల చేస్తున్నాం. వేసవి సెలవుల దృష్ట్యా ఈ తేదీ సినిమాకు కలిసి వస్తుందని భావిస్తున్నాం. ఐపీఎల్ అనేది సినిమా ఇండస్ట్రీకి శాపంగా మారింది. భవిష్యత్ లో ఐపీఎల్ సీజన్ లో సినిమాలు విడుదల చేసే అవకాశం ఉండదు. ఐపీఎల్ లేని సమయంలోనే సినిమాలు విడుదల చేసేలా నిర్మాతలు ప్లాన్ చేసుకోవాలి. ఒకవైపు ఓటీటి, మరో వైపు ఐపీఎల్ వల్ల సినిమా ఇండస్ట్రీకి భారీ నష్టం జరుగుతోంది.” అని ఆయన తెలిపారు.

ప్రస్తుతం ఐపీఎల్ సందడి మరియు ఓటీటీల పోటీ ఉన్నప్పటికీ, కంటెంట్ బలంగా ఉన్న చిత్రాలను ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారని, ‘రాక్షసపురం’ కచ్చితంగా ఆ కోవలోకి వస్తుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేసింది.

?షోల వివరాలు: మే 15న విడుదల కానున్న ఈ చిత్రం కోసం ప్రత్యేకంగా ప్లాన్ చేస్తున్నామని, మార్నింగ్ మరియు మ్యాట్నీ షోలకు ప్రేక్షకుల నుంచి భారీ స్పందన వస్తుందని ఆశిస్తున్నట్లు డిస్ట్రిబ్యూటర్లు పేర్కొన్నారు.

?ట్రైలర్ అప్‌డేట్: త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్, ఇతర ప్రోమోలను విడుదల చేసి ప్రమోషన్స్ వేగవంతం చేయనున్నారు.

?నటీనటులు: రాజ్ బి శెట్టి తదితరులు

## ఆ నలుగురే ‘ఓ అందాల రాక్షసి’ సినిమాను తొక్కేశారు : షెరాజ్ మెహదీ

హైదరాబాద్: తెలుగు సినిమా పరిశ్రమలో మాఫియా చిన్న సినిమాలను చంపేస్తోందని నటుడు?నిర్మాత షెరాజ్ మెహదీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు ఫిలిం చాంబర్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ, తన సినిమా రీ-రిలీజ్‌కు కూడా థియేటర్లు ఇవ్వలేదని ఆరోపించారు.

“మంచి సినిమాలను కిల్ చేస్తున్నారు. చిన్న సినిమాలను నలుగురు రాక్షసులు చంపేస్తున్నారు. నైజాం ఏరియాలో ఒక్క థియేటర్ కూడా ఇవ్వలేదు. ఇది వ్యవస్థత్మకంగా జరుగుతోంది” అని షెరాజ్ మెహదీ అన్నారు. ఈ విషయంపై లీగల్‌గా పోరాటం ప్రారంభించామని, ఇండస్ట్రీ పెద్దలకు, రాష్ట్ర ముఖ్యమంత్రికి నోటీసులు ఇచ్చామని వెల్లడించారు. చిన్న సినిమాల పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని, “ప్రపంచంలో ఎక్కడా లేని పరిస్థితి మన ఇండస్ట్రీలో ఉంది. బాలీవుడ్‌లో కూడా ఇలా ఉండదు” అని వ్యాఖ్యానించారు. సెన్సార్ బోర్డు నిబంధనలు చిన్న సినిమాలకు భారంగా మారుతున్నాయని, ంఆఅఅ వంటి చార్జీలు కూడా నిర్మాతలను కుంగదీస్తున్నాయని తెలిపారు.

‘చిన్న సినిమాలే వేలాది మందికి ఉపాధి’

ప్రొడ్యూసర్, నటుడు లయన్ సాయి వెంకట్ మాట్లాడుతూ? “ఇండస్ట్రీలో పెద్దల ధోరణి చిన్న సినిమాల పాలిట శాపంగా మారింది. చిన్న నిర్మాతలకు అవకాశాలు లేకుండా చేస్తున్నారు. త్వరలో నిరాహార దీక్షలు చేస్తాం. ఈ మాఫియాపై ఉద్యమాన్ని మరింత తీవ్రం చేస్తాం” అని హెచ్చరించారు. చిన్న సినిమాలే వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్నాయని, వాటినే తొక్కేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

‘మీడియా సపోర్ట్ అవసరం’

నటి మధు మాట్లాడుతూ? “నేను ఢిల్లీ నుంచి వచ్చాను. టాలీవుడ్‌లో అవకాశాలు వస్తున్నాయి. కానీ చిన్న సినిమాలకు మీడియా సపోర్ట్ చాలా అవసరం, చిన్న సినిమాలను బతికిస్తేనే మా లాంటి నటీనటులకు అవకాశాలు వస్తాయి” అని అన్నారు.

‘డిస్ట్రిబ్యూషన్ సిండికేట్లు దెబ్బ’

నటుడు, మూవీ మూవీ మేకర్ కాళీ చరణ్ మాట్లాడుతూ.. “చిన్న సినిమాల విడుదలకు డిస్ట్రిబ్యూషన్ సిండికేట్లు, బ్రోకర్లు అడ్డంకులు సృష్టిస్తున్నారు. సెన్సార్ నిబంధనలు కూడా ఆర్థిక భారంగా మారాయి” అని అన్నారు. అనేక మంది చిన్న నిర్మాతలు తనలాగే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

‘అవార్డుల్లో కూడా అన్యాయం’

# పదేళ్ల తర్వాత కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమికి పట్టం

## యూడీఎఫ్ గెలుపులో మేనిఫెస్టో కీలక పాత్ర

కేరళ మే 4;కేరళం ఓటర్లు ఎగ్జిట్ పోల్స్ అంచనాలను నిజం చేశారు. వరుసగా మూడోసారి అధికారం చేపట్టి రికార్డ్ సృష్టించాలని భావించిన ఒఆఈకు గట్టి షాక్ ఇచ్చారు. పదేళ్ల తర్వాత కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్? కూటమికి పట్టం కట్టారు. 2024 లోక్‌సభ ఎన్నికలు, ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలతో ఆత్మవిశ్వాసంతో ఉన్న యూడీఎఫ్ 82 స్థానాల్లో విజయం సాధించి మ్యాజిక్ ఫిగర్?ను దాటేసింది. తద్వారా పదేళ్ల అధికార పీఠాన్ని దక్కించుకుంది. కేరళంలో కాంగ్రెస్ గెలవడానికి కారణాలు ఏంటి? ఇప్పుడు తెలుసుకుందాం.ప్రభుత్వ వ్యతిరేకతపదేళ్ల పాటు అధికారంలో ఉంటే సాధారణంగానే ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత ఉంటుంది. గత ఎన్నికల్లో అధికార మార్పిడి సంప్రదాయానికి చెక్ పెడుతూ రెండోసారి ఎల్?డీఎఫ్ కూటమికి పట్టం కట్టారు కేరళ వాసులు. ఫలితంగా 2016 నుంచి ఇప్పటి వరకు దాదాపు పదేళ్లు పాలించారు. దీర్ఘకాలం అధికారంలో ఉండడంతో ఎల్?డీఎఫ్? కూటమిపై ఉన్న ప్రభుత్వ వ్యతిరేకత యూడీఎఫ్? కూటమికి బాగా కలిసివచ్చింది. ఎన్నికల సమయంలోనే ఎల్?డీఎఫ్?పై ఓటర్లలో వ్యతిరేకత స్పష్టంగా కనిపించింది. మార్పు కావాలంటూ యూడీఎఫ్ బలంగా ప్రచారం చేసి ప్రజల్లోకి తీసుకెళ్లింది.నిరుద్యోగం, జీవన వ్యయం పెరుగుదల, ఉద్యోగులకు జీతాల ఆలస్యంఎల్?డీఎఫ్? ప్రభుత్వ సమయంలో ప్రజల్లో నిరుద్యోగం, జీవన వ్యయం పెరుగుదల, ఉద్యోగులకు జీతాల ఆలస్యం లాంటివి తీవ్ర ప్రభావం చూపాయి. పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, వ్యవసాయ సంక్షోభం వంటి సమస్యలను ప్రతిపక్షం బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లింది. ఉద్యోగులకు జీతాల ఆలస్యం ఇవ్వడం వల్ల ప్రభుత్వ ఉద్యోగులు సైతం ఎల్?డీఎఫ్?కు వ్యతిరేకంగానే ప్రచారం చేశారు.మైనారిటీ ఓట్ల పోలరైజేషన్కేరళలో ఏ పార్టీ అధికారంలోకి రావాలన్నా క్రైస్తవ, ముస్లిం ఓటర్ల వర్గాలే కీలక పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా ముస్లింల్లో మంచి పట్టు ఉన్న ముస్లిం లీగ్? (ఎజఓఒ) పార్టీ యూడీఎఫ్? కూటమిలో ఉండడంతో బాగా కలిసివచ్చింది. రెండు ప్రధాన పార్టీలు కలిసి పోటీ చేయడంతో ఓట్లు చీలకుండా జాగ్రత్తపడ్డారు. ఫలితంగా మెజార్టీ స్థానాల్లో యూడీఎఫ్? విజయాన్ని సాధించిందని విశ్లేషకులు అంటున్నారు.వరుస ఎన్నికలతో యూడీఎఫ్?లో జోష్అసెంబ్లీ ఎన్నికల ముందు జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా జఆఈ అదరగొట్టింది. జఆఈ బలమైన తిరుగుబాటు చేసి, అనేక పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు గెల్చుకోవడం అసెంబ్లీ ఎన్నికలకు మరితం ఊపిచ్చింది. అంతకుముందు జరిగిన 2024 లోక్‌సభ ఎన్నికల్లో కూడా యూడీఎఫ్ మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుంది. ఇలా వరుస ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్? నేతృత్వంలోని యూడీఎఫ్? కూటమి రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి విజయం దిశగా అడుగులు వేసింది. పదేళ్ల పాటు ప్రతిపక్షంలో కూర్చున్న యూడీఎఫ్? కూటమి ఈసారి ఎలాగైనా గెలవాలనే లక్ష్యంగా పనిచేసింది. అంతర్గత విబేధాలను పక్కకుపెట్టి అన్ని పార్టీలు సమన్వయంతో పనిచేశాయి.మేనిఫెస్టో హామీలు, రాహుల్ గాంధీ ప్రచారంకాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ గెలుపులో మేనిఫెస్టో కీలక పాత్ర పోషించింది. సంక్షేమ హామీలతో పాటు పరిపాలన సంస్కరణలతో కూడిన మేనిఫెస్టోను రూపొందించింది. ఇందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, కళాశాలకు వెళ్లే బాలికలకు నెలకు రూ. 1,000 సహాయం, రూ. 3,000 సంక్షేమ పింఛను, కుటుంబానికి రూ. 25 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా, యువ పారిశ్రామికవేత్తలకు రూ. 5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తామని హామీలు ప్రజలను ఆకర్షించాయి. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్? గాంధీ ప్రచారం కూడా కలిసివచ్చింది.

# పాలమూరు నుంచే కవిత తొలి అడుగు

### కృష్ణా జలాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై గళమెత్తనున్న టీఆర్ఎస్ అధినేత్రి

### 8న చౌదరిగూడెం వద్ద పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు సాధన సభ

### పోస్టర్ ఆవిష్కరించిన తెలంగాణ రక్షణ సేన నాయకులు

హైదరాబాద్ :తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీని స్థాపించిన తర్వాత ఆ పార్టీ అధినేత్రి, ఉద్యమ నాయకురాలు కల్వకుంట్ల కవిత పాలమూరు గడ్డ మీది నుంచే రాజకీయంగా మొదటి అడుగు వేయనున్నారు. పార్టీ స్థాపించిన తర్వాత జోగులాంబ అమ్మవారి ఆశీస్సులు తీసుకుని ముందుకు సాగుతానని ప్రకటించిన కల్వకుంట్ల కవిత అన్నట్టుగానే ఈనెల 8న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచి కృష్ణా జలాల సాధనకు శంఖారావం పూరించనున్నారు. 8న ఉదయం జోగులాంబ అమ్మవారిని దర్శనం చేసుకోనున్న కవిత అదే రోజు సాయంత్రం పాలమూరు ? రంగారెడ్డి ప్రాజెక్టులో ప్రతిపాదించిన కేపీ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ సమీపంలోని చౌదరిగూడెం వద్ద బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు.టీఆర్ఎస్ పార్టీ స్థాపించిన తర్వాత తన మొదటి ప్రాధాన్యతగా కృష్ణా జలాల సాధనకు శ్రీకారం చుట్టారు. ఈనెల 8న చౌదరిగూడెం వద్ద "పాలమూరు ? రంగారెడ్డి ప్రాజెక్టు సాధన సభ" నిర్వహించనున్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించుకుని 12 ఏళ్లు గడిచిన తర్వాత కూడా కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ వెనుకబడి ఉండటానికి పాలకుల లోపభూయిష్ట విధానాలే కారణమని పలు వేదికలపై నుంచి కవిత స్పష్టం చేశారు. కృష్ణా, గోదావరి నీళ్లను సమర్థవంతంగా వినియోగించుకుంటూ మన బీళ్లకు మళ్లించుకునేందుకు తమ వద్ద స్పష్టమైన విధానాలు ఉన్నాయని కూడా ప్రకటించారు. ఈ క్రమంలోనే కృష్ణా నీళ్ల సాధన కోసం ఉద్యమ కార్యాచరణ ప్రకటించే దిశగా అడుగులు వేస్తున్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదట శంకుస్థాపన చేసిన పాలమూరు ? రంగారెడ్డి ప్రాజెక్టు 11 ఏళ్లు గడిచిన తర్వాత కూడా 50 పనులు పూర్తి చేయకపోవడంపై "జనంబాట" కార్యక్రమంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచి ప్రాజెక్టుకు సత్వర అనుమతులు సాధించడంతో పాటు పనులు వేగంగా పూర్తి చేయించడానికి ఉద్యమ ప్రణాళిక ప్రకటించే దిశగా కవిత అడుగులు వేస్తున్నారు. తెలంగాణకు హక్కుగా దక్కే ప్రతి చుక్క నీటిని మన బీడు భూములకు మళ్లించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

# బలహీన వర్గాల సామాజిక-ఆర్థికాభివృద్ధి కోసం నిరంతర కృషి అవసరం

### సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ యూనియన్ కార్యదర్శి సుధాంశ్ పంత్

హైదరాబాద్ : సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ తో కలిసి సోమవారం సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులతో సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ యూనియన్ కార్యదర్శి సుధాంశ్ పంత్ సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పేద, వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం అమలవుతున్న ముఖ్య సంక్షేమ కార్యక్రమాలపై దృష్టి సారించారు. వీటిలో ప్రీ-మెట్రిక్, పోస్ట్-మెట్రిక్ విద్యార్థి స్కాలర్ షిప్స్ , పౌర హక్కుల రక్షణ వ్యవస్థ, ఎస్సీ/బీసీ హాస్టళ్ల నిర్మాణం, ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సమగ్ర పునరావాసం, అలాగే జాతీయ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకోసిస్టమ్ వంటి అంశాలు ఉన్నాయి. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి సుధాంశ్ పంత్ మాట్లాడుతూ కేంద్ర పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం చేసిన కృషిని ప్రశంసించారు. గణనీయమైన పురోగతి సాధించినప్పటికీ, మరింత కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. సమాజంలోని



వెనుకబడిన, బలహీన వర్గాల సామాజిక-ఆర్థికాభివృద్ధి కోసం నిరంతర కృషి అవసరమని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తావించిన పెండింగ్ సమస్యలను కేంద్ర ప్రభుత్వం పరిష్కరిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. భవిష్యత్తులో మరింత ఆర్థిక సహాయం పొందడానికి ఆస్కారం ఉందని, దీని ద్వారా అర్హులైన లబ్ధిదారులకు మరింత విస్తృత ప్రయోజనాలు అందుతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే తెలంగాణ పేరెంటల్ సపోర్ట్ చట్టాన్ని ఒక ప్రగతిశీల చర్యగా ప్రశంసిస్తూ, సామాజిక రక్షణలో ఇది ముఖ్యమైన ముందడుగు అని పేర్కొన్నారు.రాష్ట్రంలో అమలవుతున్న వివిధ కేంద్ర పథకాల ప్రస్తుత స్థితిపై ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ సమగ్రంగా వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం సాధించిన విజయాలు, కొనసాగుతున్న కార్యక్రమాలు, అమలు విధానాలను వివరించడంతో పాటు, కేంద్రం నుండి మద్దతు మరియు స్పష్టత అవసరమైన కొన్ని విధాన ప్రక్రియ సంబంధిత అంశాలను కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి దృష్టికి తీసుకువచ్చారు.ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాతో పాటు ఎస్సీ, బీసీ, దివ్యాంగుల సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు, ఇతర సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించాలి

### బియాండ్ ఎస్ఎల్ఏకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలి

### రీఓపెన్ అర్జీలపై ప్రత్యేక దృష్టి అవసరంపీజీఆర్ఎస్‌కు 272 దరఖాస్తులు స్వీకరణ

నంద్యాల, మే 04:- ప్రజా సమస్యలను నిర్దిష్ట గడువు (ఎస్ ఎల్ ఏ)లోపే వేగంగా పరిష్కరించి, బియాండ్ ఎస్ఎల్ఏకు వెళ్లకుండా చూడాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి ఉమామహేశ్వరి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారుల లాగిన్‌లలో ఉన్న అర్జీలను వెంటనే పరిశీలించి, పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం 123 అర్జీలు ఓపెన్ చేయకుండా ఉన్నాయని పేర్కొంటూ, వాటిని తక్షణమే పరిష్కార దిశగా తీసుకెళ్లాలని ఆదేశించారు. జిల్లాలో 280 రీఓపెన్ దరఖాస్తులు ఉన్నాయని, వాటిపై ప్రత్యేక దృష్టి సారించి అర్జీదారులతో మాట్లాడి త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కార్యాలయాల పరిధిలో రీఓపెన్ అయిన కేసులను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా రెవెన్యూ, సర్వే, పంచాయతీరాజ్ శాఖలకు సంబంధించిన కేసులు అధికంగా రీఓపెన్ అవుతున్నాయని, సంబంధిత అధికారులు సమగ్రంగా పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు.



# కౌలు రైతులు సీసీఆర్సీ కార్డు పొందండి.

హోళగుంద, :కౌలు రైతులు కౌలు రైతు గుర్తింపు కార్డులను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఆనంద్ లోకదళ్ తెలియజేశారు.సోమవారం మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రం - 4 నందు మండల వ్యవసాయాధికారి ఆనంద్ లోకదళ్ ఆధ్వర్యంలో కౌలు రైతు గుర్తింపు కార్డుల పై గ్రామ సభ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో పొలం కౌలుకు తీసుకొని పంటలు సాగు చేసే రైతులు తప్పనిసరిగా కౌలు రైతు కార్డు నమోదు చేసుకుంటూనే....ప్రభుత్వం ద్వారా వచ్చే రాయితీ విత్తనాలు,ఎరువులు,పంటలకు గిట్టుబాటు ధర, పంటభీమా,నష్టపరిహారం తదితర ప్రయోజనాలు చేకూర్చుతాయని చెప్పారు.అలాగే భూమి లేని ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ రైతులు సీసీఆర్సీ కార్డ్ చేసుకుంటే అన్నదాత సుఖీభవ పథకంకు కూడా అర్హత ఉంటుందన్నారు.మరియు పంటలు సాగు చేసి అకాల వర్షాల వల్ల కానీ లేదా కరువు వల్ల కానీ నష్టపోతే పంట నష్టపరిహారం కౌలు రైతుకు అందుతుందన్నారు.అంతేకాకుండా కార్డుకు 11 నెలలు కాల పరిమితి ఉంటుంది. తర్వాత రెన్యువల్ చేసుకోవాల్సి ఉంటుంది.ముఖ్యంగా కార్డు పొందేందుకు భూ యజమాని ఒప్పంద పత్రం,పొలానికి సంబంధించిన సర్వే నెంబర్,చరవాణి నంబరుతో మీ దగ్గరలోని రైతు సేవా కేంద్రం లేదా మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ విరూపాక్షి,ఆర్ఎస్కే సిబ్బంది శివకృష్ణ,రాజు నాయిక్,రమేష్ లు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పి పి సి కేంద్రాలలో దాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

### మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 4 ములుగురాష్ట్ర మంత్రులు హైదరాబాద్ నుండి నిర్వహించిన వీసీ లో ములుగు కలెక్టరేట్ నుండి పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి. హెచ్.మహేందర్.జి

సివిల్ సప్లైస్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు వాకాటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొనగా, ములుగు కలెక్టరేట్ నుండి

జిల్లా అదనపు కలెక్టర్ సి. హెచ్.మహేందర్.జి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ పిపిసి కేంద్రాలకు మొత్తం 21.34 లక్షల మెట్రిక్ టన్నుల వరి చేరగా ఇప్పటి వరకు 13.32 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేసినట్లు తెలిపారు. వరిని తక్షణమే కొనుగోలు చేయాలని, హమాలి, రవాణా ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అకస్మాత్తుగా కురిసిన వర్షాల వల్ల తడిసిన వరిని వెంటనే కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు.

రైతులకు వాతావరణ హెచ్చరికలను నిరంతరం అందించాలని, జిల్లా స్థాయిలో తగినంత టార్పెలిన్లు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. అన్ని పిపిసి కేంద్రాల్లో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు ఉదయం, సాయంత్రం వేళల్లో కొనుగోళ్లు వేగవంతం చేయాలని సూచించారు. మెరుపు,వానల సమయంలో రైతులు కరెంట్ స్తంభాలు, పెద్ద చెట్లకు దూరంగా ఉండాలని హెచ్చరించారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ సి. హెచ్.మహేందర్.జి అధికారులతో సమీక్ష నిర్వహించి ఎఫ్ఏక్యూ వరి తక్షణమే లిఫ్టింగ్ చేయాలని ఆదేశించారు. రైతులకు చెల్లింపులు ఎలాంటి ఆలస్యం లేకుండా సమయానికి పూర్తి చేయాలని, గన్నీ బ్యాగుల కొరత లేకుండా అవసరానికి అనుగుణంగా నిల్వలు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. రైతులు గన్నీ బ్యాగులు తీసుకువస్తే వాటికి కూడా ప్రభుత్వం చెల్లింపులు చేస్తుందనే విషయాన్ని విస్తృతంగా తెలియజేయాలని సూచించారు.

హమాలీల సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, ట్రక్ షీట్లు సమయానికి జెనరేట్ చేయాలని, వరి నాణ్యతను నిరంతరం పరిశీలించాలని తెలిపారు. మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో ట్రాక్టర్, హమాలి చార్జీలపై పిపిసి కేంద్రాల ఇన్‌చార్జ్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.



ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సివిల్ సప్లై అధికారి ఫైజల్ హుస్సేన్,డి ఆర్ డి ఓ చంద్రశేఖర్,డి.ఎం. కృష్ణవేణి,అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

### జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే



రాజన్న సిరిసిల్ల జిల్లా (మే 4) : ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 19 ఫిర్యాదులు స్వీకరించి,ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా,ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని,పోలీస్ అధికారులు,సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి,వినతులు,ఫిర్యాదులు స్వీకరించి,అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా,నమ్మకం కలుగుతుందన్నారు.గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు.గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# బిజెపి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు



**జహీరాబాద్, మే 4 ప్రజాబలం ప్రతినిధి :** పట్టణంలో భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు.పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో బీజేపీ విజయదుందుభి సాధించిన సందర్భంగా సోమవారం జహీరాబాద్ పట్టణంలో పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా కార్యకర్తలు ఉత్సాహంగా పటాకులు పేల్చి, ప్రజలకు స్వీట్లు పంచుతూ ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,



# వేగవంతంగా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

**ఇప్పటివరకు14.80 లక్షల మెట్రిక్ టన్నుల పై చిలుకు కొనుగోళ్లు**

**8,575 కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లు**

**రైతుల ఖాతాలో 2001.96 కోట్లు జమ**

**అకాల వర్షాలతో రైతాంగం ఇబ్బందులు పడొద్దు**

**తడిసిన ధాన్యాన్ని తక్షణమే రైస్ మిల్లులకు తరలింపు**


**-మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి**

అకాల వర్షాలు సంభవిస్తున్నందున ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

అకాల వర్షాలతో రైతులు ఇబ్బందులు ఎదురుకోకుండా చూడాలని అందుకు అన్ని వైపులా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

సోమవారం మద్యాహ్నం డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి ఆయన జిల్లాల ఇంచార్జ్ మంత్రులు ,కలెక్టర్లు ఇతర ఉన్నతాధికారులతో సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్,వాకిటి శ్రీహరి లతో కలసి అత్యవసర వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ




కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర,రవాణా శాఖా కమిషనర్ కె.ఇలంభర్తీ,కార్మిక ,ఉపాధి మరియు విపత్తు నిర్వహణ శాఖా కార్యదర్శి హరిచందన తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రబీ సీజన్ లో పెరిగిన ధాన్యం ఉత్పత్తికి అనుగుణంగా కొనుగోళ్ల ప్రక్రియను ప్రారంభించామన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ఇప్పటి వరకు కోటి 84 లక్షల మంది రైతుల నుండి 14.80లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్టు ఆయన వెల్లడించారు.అంతే గాకుండా కొనుగోలు చేసిన ధాన్యానికి గాను ఇప్పటి వరకు రైతుల ఖాతాలో 2001.96 కోట్లు జమ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో కొనుగోలు కేంద్రానికి భారీ ఎత్తున ధాన్యం తరలి రానున్నందున కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు అనుసరించాల్సిన పద్దతులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు.నల్లగొండ, నిజామాబాద్ జిల్లాలో ఇబ్బడి ముబ్బడిగా ధాన్యం వస్తున్నందున అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

అయితే రాత్రి పడిన అకాల వర్షాలతో సూర్యాపేట,ఖమ్మం, మహబూబాబాద్ వంటి జిల్లాలో 299 మెట్రిక్ టన్నుల ధాన్యం తడిసిపోయినట్లు ప్రభుత్వ దృష్టికి సమాచారం వచ్చిందన్నారు.తడిసిన బియ్యాన్ని తక్షణమే బియ్యం మిల్లులకు తరలించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.

రాబోయే 3-4 రోజులు అకాల వర్షాలు సంభవించే అవకాశం ఉందంటూ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి చేసిన సూచనను అధికారులు తీవ్రంగా పరిగణనలోకి తీసుకోవాలన్నారు.

అకాల వర్షాల ప్రభావం రైతుల మీద చూపకుండా వాతావరణ పరిస్థితులకనుగుణంగా కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్ లను వినియోగించేలా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు.

అకాల వర్షాలు సంభవించినప్పుడు ఆ ప్రభావం కొనుగోళ్ల పై చూపకుండా రైతాంగానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.

వాతావరణ పరిస్థితుల కనుగుణంగా కొనుగోలు ప్రక్రియను కొనసాగించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

# చెన్నైలోని విజయ్ నివాసంలో సందడి

ఎన్‌టీఆర్, ఎంజీఆర్ తరహాలో స్టార్ హీరో విజయ్ సైతం తొలి ఎన్నికల్లోనే సూపర్ హిట్ అయ్యారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ విజిల్ గుర్తు ప్రభంజనం సృష్టించింది. విజయ్‌కు చెందిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ సింగిల్‌గానే 100కుపైగా అసెంబ్లీ సీట్లలో ఆధిక్యంలో ఉంది. దీంతో కాబోయే తమిళనాడు సీఎం హీరో విజయే అని స్పష్టమైంది.అయితే దక్షిణాదిన గత కొన్ని దశాబ్దాల్లో సినీరంగానికి చెందిన ఎంతోమంది స్టార్‌లు రాజకీయాల్లోకి వచ్చారు. అందులో సక్సెస్ రేటు చాలా తక్కువే. టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ తర్వాత ఆ స్థాయిలో విజయం సాధించిన సినీతార దళపతి విజయ్ మాత్రమే కాడవం గమనార్హం. ఎన్టీఆర్ తర్వాత విజయ్ కాంత్, మెగాస్టార్ చిరంజీవి, పవన్ కల్యాణ్ లాంటి స్టార్ హీరోలు రాజకీయాల్లో వచ్చినా ఈ స్థాయిలో విజయం సాధించలేకపోయారు. ఈసందర్భంగా రాజకీయ అరంగేట్రంలోనే సీఎంలుగా అయిన ఎన్‌టీఆర్, ఎంజీఆర్‌ల ప్రస్థానంతో హీరో విజయ్ తాజా విజయాన్ని పోల్చి చూద్దాం.తక్కువ సమయంలో అద్భుత ఫలితంహీరో విజయ్ చాలా తక్కువ టైంలోనే రాజకీయాల్లో అద్భుత ఫలితాన్ని సాధించారు. ఆయన 2024 ఫిబ్రవరి 2నే తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీని ప్రకటించారు. 2024 ఆగస్టు 22న పార్టీ జెండాను, గీతాన్ని ఆవిష్కరించారు. 2024 అక్టోబర్ 27న టీవీకే సిద్ధాంతాలను విజయ్ ప్రకటించారు. ఈ పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం 2026 జనవరి 22న అధికారికంగా 'విజిల్' గుర్తును కేటాయించింది. అంటే టీవీకే పార్టీకి గుర్తును మూడు నెలల క్రితమే కేటాయించారు. అయినప్పటికీ అతిస్వల్ప వ్యవధిలోనే అత్యంత వేగంగా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల ప్రజలకు తన పార్టీ గుర్తును, అజెండాను చేరవేయడంలో విజయ్ సక్సెస్ అయ్యారు. ఏ కూటమితోనూ పొత్తు పెట్టుకోకుండా మొత్తం 234 స్థానాల్లో ఒంటరిగా పోటీ చేస్తామని మార్చి 18నే ఆయన ప్రకటించారు. వ్యూహంలో ఎంజీఆర్ బాటవాస్తవానికి డీఎంకే పార్టీని సీఎన్ అన్నాదురై 1949 సెప్టెంబర్ 17న స్థాపించారు. ఆయన 1969 ఫిబ్రవరి 3న మరణించిన అనంతరం కరుణానిధి ముఖ్యమంత్రి అయ్యారు. ఆ సమయానికి ఎంజీ రామచంద్రన్ (ఎంజీఆర్) డీఎంకేలోనే ఉన్నారు. ఆయనకు పార్టీలో మంచి పాపులారిటీ ఉండేది. అన్నాదురై మరణం అనంతరం రాష్ట్ర ప్రభుత్వాన్ని, డీఎంకే పార్టీని నడిపే విషయంలో కరుణానిధి, ఎంజీఆర్ మధ్య విభేదాలు వచ్చాయి. 1971లో కరుణానిధి మంత్రి వర్గంలోనూ ఎంజీఆర్‌కు చోటు దక్కలేదు. దీంతో డీఎంకేలోనే ఉంటూ, కరుణానిధి సర్కారుకు వ్యతిరేకంగా ఎంజీఆర్ మాట్లాడటం మొదలుపెట్టారు. 1972లో డీఎంకే కోశాధికారిగా ఉన్న సమయంలో ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. డీఎంకే మంత్రుల వ్యక్తిగత ఆస్తుల లెక్కలను విడుదల చేయాలని ఎంజీఆర్ డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో 1972 అక్టోబరు 10న ఎంజీఆర్‌ను డీఎంకే నుంచి బహిష్కరించారు. తనను పార్టీ నుంచి పంపేసిన వారం రోజుల్లోనే 1972 అక్టోబర్ 17న అన్నాడీఎంకే పార్టీని ఎంజీఆర్ ప్రకటించారు. అన్నాదురై ఆశయాల సాధన కోసం పనిచేసే అసలైన పార్టీ అన్నాడీఎంకేనే అంటూ ప్రజలకు చేరువయ్యారు. కట్ చేస్తే, 1977 తమిళనాడు ఎన్నికల్లో ఎంజీఆర్ నాయకత్వంలోని అన్నా డీఎంకే కూటమి 144 సీట్లతో నిర్ణయాత్మక విజయాన్ని అందుకుంది. హీరో విజయ్ సైతం ఇలాంటి వ్యూహాన్నే క్షేత్రస్థాయిలో అమలు చేశారు. డీఎంకే, అన్నా డీఎంకేలకు ప్రత్యామ్నాయంగా టీవీకే పార్టీ నిలుస్తుందని విజయ్ చేసిన ప్రకటనలు నిజమయ్యాయి. ఈ ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శనం.

# ప్రజావాణి అర్జీల పరిష్కారంపై దృష్టి సారించాలి

**డివిజన్ స్థాయిలో ప్రజావాణి సద్వినియోగం చేసుకోవాలి**

**కలెక్టర్ గరిమ అగర్వాల్**



**రాజన్న సిరిసిల్ల జిల్లా (మే 4)** :ప్రజావాణి అర్జీలపై అధికారులు దృష్టి సారించి,పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆదేశించారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా,కలెక్టర్ గరిమ అగర్వాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.ప్రజావాణికి మొత్తం 220 దరఖాస్తుల రాగా,వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి,పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి.ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో నేటి నుండి డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ తెలిపారు.జిల్లాలోని సిరిసిల్ల,వేములవాడ ఆర్డీఓ కార్యాలయాల్లో ప్రతీ సోమవారం ఆర్డీఓలు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి,ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తారని పేర్కొన్నారు.ప్రజలు ఈ విషయాన్ని గమనించి ప్రతీ సోమవారం నిర్వహించే డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్,హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.

# కేరళం సారధులకు అభినందనలు

సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ కేరళ వంటి చైతన్యవంతమైన గడ్డపై అసాధారణ పట్టుదలతో, అలుపెరగని పోరాట పటిమను ప్రదర్శించి, స్ఫూర్తిదాయక విజయాన్ని కైవసం చేసుకున్న కాంగ్రెస్ నాయకత్వంలోని యూడీఎఫ్ కూటమి సారథులకు, అంకితభావం కలిగిన కార్యకర్తలకు, పార్టీ సైనికులందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భినందనలు తెలిపారు.

ఈ చారిత్రాత్మక విజయం దిశగా మా అందరినీ నడిపించిన మన గొప్ప నాయకత్వానికి, ముఖ్యంగా రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, ప్రియాంక గాంధీ, దీపా దాస్ మున్షీ , కే.సి. వేణుగోపాల్ అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు.

వ్యక్తిగతంగా, కేరళ ఎన్నికల ప్రచార పర్వంలో నాపై అపారమైన అభిమానాన్ని కురిపించి, నిరుపమానమైన సోదరభావాన్ని చాటుకున్న యూడీఎఫ్ నాయకులకు, మద్దతుదారులకు, కేరళ ప్రజలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. అభ్యుదయ భావజాలం, , ప్రజాస్వామ్య స్ఫూర్తిని పుణికిపుచ్చుకున్న మన రెండు రాష్ట్రాలు దేశానికే ఆదర్శమని అన్నారు.అభివృద్ధిని శ్వాసించే మనం, దశాబ్ద కాలపు వంచనను, నిరాశానిస్పృహలను పారద్రోలి... కాంగ్రెస్ సుపరిపాలనలో ఉజ్వల భవిష్యత్తు వైపు సాగే నవశకానికి నాంది పలకబోతున్నమని అన్నారు.

# దేశంలో కమ్యూనిస్టుల అధికారపర్వానికి తెర

న్యూ డిల్లి 4; కేరళలో లెఫ్ట్ దేశంలో కమ్యూనిస్టుల అధికారపర్వానికి తెరపడింది.డెమొక్రటిక్ ఫ్రంట్? (ఎల్?డీఎఫ్?) ఓటమితో, దేశంలో కమ్యూనిస్టుల అధికారపర్వానికి తెరపడింది. దశాబ్దాలపాటు దేశంలో ఏదో ఒక చోట అధికారంలో కొనసాగిన లెఫ్ట్ పార్టీలు, తమ చివరి కంచుకోటను కూడా కోల్పోయాయి. ఈ దారుణ పరిస్థితికి గల కారణా?లు ఏమిటో ఇప్పుడు చూద్దాం.కేరళలో గత పదేళ్లపాటు సీపీఐ(ఎం) నేతృత్వంలోని ఎల్?డీఎఫ్? అధికారంలో ఉంది. కానీ ఈ అసెంబ్లీ ఎన్నికల్లో అది ఘోరంగా ఓటమి పాలైంది. దీనితో గత 49 ఏళ్లలో తొలిసారి ఏ రాష్ట్రంలోనూ కమ్యూనిస్టు పార్టీలు అధికారం లేని పరిస్థితి ఏర్పడింది. ఇది భారత రాజకీయాల్లో కమ్యూనిస్టులకు తీవ్రమైన గడ్డుకాలంగా స్పష్టంగా సూచిస్తోంది.భారత్?లో కమ్యూనిస్టుల ప్రస్థానంభారతదేశంలో 1920 నుంచి కమ్యూనిస్ట్ భావజాలం మొదలైంది. 1925లో కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సీపీఐ) అధికారికంగా స్థాపించబడింది. రష్యాలోని బోల్షివిక్ విప్లవ స్ఫూర్తితో ప్రారంభమైన కమ్యూనిస్టు పార్టీ, వలసవాద వ్యతిరేక పోరాటాల్లో కీలక పాత్ర పోషించింది. అయితే బ్రిటీష్ పాలకుల నిషేధాలు, అణచివేత ధోరణి వల్ల కమ్యూనిస్టులు అజ్ఞాతంలో పనిచేయాల్సి వచ్చింది.భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత చైనా, సోవియట్ యూనియన్? (ఆనాటి రష్యా) భావజాలాల మధ్య విభేదాలు వచ్చాయి. అంతేకాదు పార్లమెంటరీ వ్యవస్థపై కూడా కమ్యూనిస్టుల మధ్యభిన్నాభిప్రాయాల కారణంగా 1964లో పార్టీ చీలిపోయింది. అప్పుడే సీపీఐ (మార్క్సిస్ట్?) ఆవిర్భవించింది.ఈశాన్య భారత రాష్ట్రమైన త్రిపురలోనూ 25 ఏళ్లకు పైగా లెఫ్ట్? పాలన కొనసాగింది. అయితే 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ దెబ్బకు కమ్యూనిస్టులు అధికారం కోల్పోయారు. ఇక ఆంధ్రప్రదేశ్?, బిహార్?, ఒడిశా లాంటి రాష్ట్రాల్లో గతంలో కమ్యూనిస్టులకు కొంత బలం ఉన్నప్పటికీ, అది క్రమంగా తగ్గుతూ వచ్చింది.

## ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక.



రుద్రవరం. ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి భాగ్యలక్ష్మి తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక తాసిల్దార్ కార్యాలయంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అన్ని శాఖల అధికారులతో నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు వారిసమస్యలపై ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీలు అందజేస్తే ఆయా శాఖలకు చెందిన అధికారులు వారి సమస్యలను పరిష్కరిస్తారన్నారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో తెలిపారు.

# లక్షకు పైగా రీల్స్ తో ట్రెండ్ అవుతున్న "రణబాలి" మూవీ 'ఏందయ్యా సామీ..' సాంగ్

విజయ్ దేవరకొండ, రశ్మిక మందన్న జంటగా నటిస్తున్న భారీ పాన్ ఇండియా మూవీ "రణబాలి". ఈ సినిమాకు రాహుల్ సంకృత్యన్ దర్శకత్వం వహిస్తున్నారు. టీ సిరీస్ సమర్పణలో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై "రణబాలి" సినిమాను ప్రొడ్యూసర్స్ నవీన్ యెర్నేని, వై రవిశంకర్ హ్యూజ్ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. రీసెంట్ గా ఈ చిత్రం నుంచి రిలీజ్ చేసిన 'ఏందయ్య సామీ..' పాట అందరినీ ఆకట్టుకుంటోంది. ఈ సాంగ్ లక్షకు పైగా రీల్స్ తో సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతోంది.

"రణబాలి"లో విజయ్, రశ్మిక పెళ్లి వేడుక సందర్భంగా ఈ అందమైన పాట చిత్రీకరించారు. 19వ శతాబ్దంలో పెళ్లి సందడి ఎంత సంప్రదాయంగా ఉండేదో 'ఏందయ్య సామీ..' పాటలో అందంగా రూపొందించారు. "రణబాలి" సెప్టెంబర్ 11న వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్ కు రాబోతోంది. 19వ సెంచరీ నేపథ్యంతో 1854 నుంచి 1878 మధ్య బ్రిటీష్ పాలనా కాలంలో జరిగిన యదార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా "రణబాలి" సినిమా రూపొందుతోంది.

నటీనటులు - విజయ్ దేవరకొండ, రశ్మిక మందన్న, ఆర్నాల్డ్ వోస్లూ, తదితరులు

## కమ్యూనికేషన్ స్కిల్స్ విభాగంలో రాం చందర్ కు ‘ అవార్డు

## ఘనంగా హైబిజ్ టీవీ ‘డిజిటల్ మీడియా అవార్డ్స్ 2026’



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైటెక్ సిటీలోని సైబర్ గార్డెన్ వేదికగా హైబిజ్ టీవీ ఆధ్వర్యంలో డిజిటల్ మీడియా అవార్డ్స్--2026 కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బెస్ట్ కమ్యూనికేషన్ స్కిల్స్ లో అవార్డును రాంచందర్ కు అందించారు. ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని తెలంగాణ రాష్ట్ర మంత్రి మహమ్మద్ అజహరుద్దీన్, మల్లారెడ్డి యూనివర్సిటీ వైస్ చైర్మన్ ప్రీతి రెడ్డి చేతుల మీదుగా అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా రాంచందర్ మాట్లాడుతూ, తనకు ఈ గౌరవాన్ని అందించిన హైబిజ్ టీవీ యాజమాన్యానికి, సంస్థ ఎండీ రాజగోపాల్ మాడిశెట్టికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ గుర్తింపు తనలో మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా మరింత కష్టపడి పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న మూగ జీవాలు పట్టివేత

# గోవు అక్రమ రవాణా మాఫియా పోలీసుల నిఘ

# బుల్లోరా వాహనం సీజ్



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 04 ఏటూరు నాగారం** మూగజీవాలను కబేలాలకు అక్రమంగా తరలిస్తున్న గో మాఫియాపై ఏటూరునాగారం పోలీసులు సోమవారం తెల్లవారుజామున మెరుపుదాడి చేపట్టి మూగ జీవులను తరలిస్తున్న బొలోరో వాహనాన్ని ఎస్ఐ మహేష్ ఆధ్వర్యంలో పోలీసులు ఉదయం సుమారు మూడున్నర గంటల సమయంలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా ఈ ఘటన వెలుగులోకి వచ్చింది.

పోలీసులు తనిఖీలు చేస్తుండగా అనుమానాస్పదంగా వెళ్తున్న బొల్లోరా ఋా 24ు9408 బుల్లోరా వాహనాన్ని ఆపి పరిశీలించగా, అందులో పదికి పైగా మూగజీవాలను ఒకదానిపై ఒకటి కూర్చోబెట్టి, కాళ్లు చేతులు విరిగిపోయేలా అమానుషంగా కట్టేసి తరలిస్తున్నట్లు గుర్తించారు. పశువులను కబేలాలకు అక్రమంగా తీసుకెళ్తున్నట్లు తేలడంతో వాహనాన్ని స్వాధీనం చేసుకుని, సంబంధిత వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.

ప్రాథమిక విచారణలో గో మాఫియా నిత్యం ఇలాంటి అక్రమ రవాణా ద్వారా పశువులను కబేలాలకు తరలిస్తూ భారీగా డబ్బులు సంపాదిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.

ఈ సందర్భంగా గో సంరక్షకులు, పశు ప్రేమికులు మాట్లాడుతూ మూగజీవాల పై ఇలాంటి అమానుష చర్యలను అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. చట్టాలను ఉల్లంఘిస్తూ పశువులను అక్రమంగా తరలించే వారిపై కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు.

పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఇలాంటి అక్రమ రవాణా ఘటనలపై ప్రజలు అప్రమత్తంగా ఉండి సమాచారాన్ని వెంటనే పోలీసులకు తెలియజేయాలని అధికారులు సూచించారు.

పట్టుకున్న మూగ జీవాలను పశు వైద్యాధికారి తో వైద్య పరీక్షలు నిర్వహించి సంరక్షణకు రాంపూర్ గో శాలకు తరలిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఏటూరునాగారంశివాలయం ఆలయ కమిటీ డైరెక్టర్ దుర్గం కొమరయ్య సతీమణి దేవి ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

### బిరాష్ట్ర మంత్రివర్యులు సీతక్క ఆదేశాల మేరకు



సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో శివాలయం కమిటీ డైరెక్టర్ దుర్గం కొమరయ్య సతీమణి దుర్గం దేవి అనారోగ్యంతో ఇటీవల ఆపరేషన్ కాగ ఈ విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు

లి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి సీనియర్ నాయకులు ఎండి ఖలీల్ ఖాన్,శివాలయం కమిటీ చైర్మన్ మదుగూరి ప్రసాద్, 6వ వార్డు మెంబర్ ఉమ్మనేని రమేష్ యూత్ జిల్లా కార్యదర్శి ఎండి గౌస్,వెల గందుల మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలి

## జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్.మహేందర్.జి

**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 04. ములుగు**సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సి.హెచ్.మహేందర్.జి,డివిజనల్ స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో ఆర్ డి ఓ వెంకటేష్ ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించారు

ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 55 దరఖాస్తులు రాగా వాటిలో ఇందిరమ్మ ఇండ్లకు 12,పెన్షన్ లకు10,ఇతర శాఖలకు సంబంధించినవి 10,డివిజనల్ స్థాయి లో భూ సమస్యలకు సంబంధించి 23 దరఖాస్తులు అందాయి.





జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల అర్జీలను నేరుగా అదనపు కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును వ్యక్తిగతంగా పరిశీలించి సంబంధిత శాఖలకు వెంటనే ఎండార్స్మెంట్ చేయడం జరిగిందని తెలిపారు. డివిజన్ స్థాయి లో అందిన భూ సమస్యల దరఖాస్తులను వెంటనే సంబంధిత మండల తాసిల్దార్ లకు ఆన్లైన్ లో ఫార్వర్డ్ చేయడం జరిగిందని స్పష్టం చేశారు.

ప్రజలకు సమయపాలనతో సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు.

ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అందిన ప్రతి దరఖాస్తును ప్రజావాణి పోర్టల్లో తప్పనిసరిగా నమోదు చేయాలని, దరఖాస్తుదారునికి వెంటనే కంప్యూటర్ ఆధారిత రశీదు అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ప్రజావాణి కార్యక్రమంలో తమ సమస్యలపై దరఖాస్తులు అందించినవారు తమ సమస్య స్థితిగతులను కంప్యూటర్ రసీదు ద్వారా పరిశీలించుకోవచ్చు అని సూచించారు.

ప్రజావాణి ద్వారా అందిన ప్రతి వినతిని ప్రాధాన్యంగా తీసుకుని,నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా 10వ తరగతి టాపర్ విద్యార్థికి. సన్మానం



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మే 04 ఏటూరు నాగారం** బిజిల్లా సెక్రటరీ ఎండీ ఖలీల్ ఖాన్, మాజీ మండల అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో

బిఏటూరునాగారం ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లా టాపర్ గా నిలిచిన కె కృష్ణ విద్యార్థిని మరియు కుటుంబ సభ్యులను శాలువతో సన్మానించిన కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు

బిపదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన కృష్ణ ను ప్రశంసిస్తూ భవిష్యత్తులో వారు మరింత ఉన్నత స్థాయికి చేరుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపారు

బిఈ కార్యక్రమంలో జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎండి గౌస్ పాషా, సర్పంచ్ గద్దల నవీన్, టౌన్ యూత్ అధ్యక్షుడు బండారి లక్కీ, శివాలయం చైర్మన్ మదుగూరి ప్రసాద్,మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి సిరాజ్, వార్డు మెంబర్ ఉమ్మనేని రమేష్,నగవత్ కిరణ్, శ్రావణ్,తూర్పాటి కుమారస్వామి, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో త్రాగునీటి ఏర్పాటు



**ప్రజా బలం ప్రతినిధి నరేష్,మే 04** అట్టేపల్లి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో రెండు ప్రదేశాలలో గురునాదం చెరువు వద్ద అంగారా రెస్టారెంట్ ఎదురుగా చలివేంద్రం కార్యక్రమం ఘనంగాప్రారంభించబడింది.ఈ సందర్భంగా వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు శీతల పానీయాలుగా మజ్జిగ రాగి జావ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ కార్పొరేటర్

ఉప్పల పాటి శ్రీకాంత్ ని శాలువాతో సత్కరించి చలివేంద్రాన్ని ప్రారంభించా రు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, వేసవి కాలంలో ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో అట్టేపల్లి పురుషోత్తం, గంగాధర్, రఘునందన్ రెడ్డి, వినోద్, సుధీర్ కుమార్, మోహన్, ఉదయ్,బాబ్జీ, గిరి, వెంకటేశ్వర్లు, దయా కర్, సోమేశ్వర్, సాంబయ్య,రాజు ,రవి, సుప్రజ,లక్ష్మయ్య,శ్రీరాములు, కాంత య్య, కృష్ణమూర్తి, కాజా తదితరులు కాలనీ వాసులు, కుటుంబ సభ్యులు ఏఆర్పి టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

# మిరజంపల్లి తాండకు చెందిన మహిళ అదృశ్యం



**జహీరాబాద్ మే 4 ప్రజాబలం ప్రతినిధి :** సంగారెడ్డి జిల్లా మొగుడంపల్లి మండలం మిరజంపల్లి తాండకు చెందిన మహిళ అదృశ్యం అయినట్లు చిరాగ్ పల్లి ఎస్ఐ రాజేందర్ రెడ్డి తెలిపారు. గ్రామానికి చెందిన నేనావత్ రేఖా బాయి అని మహిళ గత పది సంవత్సరాలుగా మానసిక అనారోగ్యంతో బాధపడుతుందన్నారు. గత నెల 27న ఆమె భర్త మందుల కోసం హైదరాబాద్ వెళ్లి వచ్చేసరికి రేఖా బాయ్ ఇంట్లో కనిపించలేదన్నారు. చుట్టుపక్కల బంధువుల వద్ద వెతికిన ఆచూకీ లభ్యం కాలేదని ఆమె భర్త పాండు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఎవరికైనా మహిళ ఆచూకీ తెలిస్తే చిరాగ్ పల్లి పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో 22 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపిన ఆర్డీవో దేవుజ




**జహీరాబాద్ మే 4 ప్రజాబలం ప్రతినిధి :** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 22 దరఖాస్తులు వచ్చినట్లు ఆర్డీవో దేవుజ తెలిపారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు వివిధ సమస్యలపై ఫిర్యాదులు అందజేసినట్లు పేర్కొన్నారు. శాఖల వారీగా ఫిర్యాదులను పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ దశరథ్, ఎంపీడీవో మహేందర్ రెడ్డి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జనాభా లెక్కల స్వీయ గణన - 2027 లో ప్రజలు తమ వివరాలు నమోదు చేసుకోవాలి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**జహీరాబాద్, మే 04 ప్రజాబలం ప్రతినిధి:** జనాభా లెక్కల ప్రక్రియలో భాగంగా సెల్ఫ్ ఎన్యూమరేషన్ (స్వీయ గణన) విధానం ద్వారా ప్రజలు తమ కుటుంబ వివరాలను తామే నమోదు చేసుకునే సౌకర్యం ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.

ఈ స్వీయ గణన ప్రక్రియ మే 10 వరకు కొనసాగుతుందని, ఈ అవకాశాన్ని జిల్లాలోని ప్రతి కుటుంబం వినియోగించుకుని తమ కుటుంబ వివరాలు నమోదు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ప్రజలు తమ వివరాలను స్వయంగా నమోదు చేయడం ద్వారా సమయం ఆదా కావడంతో పాటు సమాచారం ఖచ్చితత్వం కూడా పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

స్వీయ గణన విధానం:

ముందుగా https://se.census.gov.in? వెబ్‌సైట్‌ను ఓపెన్ చేయాలి.

సెల్ఫ్ ఎన్యుమరేషన్ (HLO) లాగిన్ వద్ద తెలంగాణను ఎంపిక చేసి ఝుజ్ఎష్ఘు నమోదు చేసి వెరిఫై మరియు ప్రొసీడ్ క్లిక్ చేయాలి.

వెల్కమ్ పేజీలో కుటుంబ పెద్ద పేరు, మొబైల్ నంబర్ నమోదు చేయాలి.

ఒక కుటుంబానికి ఒకే మొబైల్ నంబర్ ఉపయోగించాలి. వచ్చిన ఓటీపీ ఎంటర్ చేసి వెరిఫై అండ్ ప్రొసీడ్ ను క్లిక్ చేయాలి.

తరువాత నచ్చిన భాషను ఎంపిక చేసుకుని, జిల్లా, గ్రామం/పట్టణం, పిన్ కోడ్ వివరాలు నమోదు చేయాలి.

మొబైల్‌లో లొకేషన్ ఆన్ చేసి, ఇంటి స్థానం వద్ద (location) రెడ్ మార్క్ సెట్ చేయాలి.

ఇళ్లకు సంబంధించిన 33 ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి ప్రివ్యూ ద్వారా చెక్ చేసి సబ్మిట్ చేయాలి.

సబ్మిట్ చేసిన తర్వాత హెచ్ తో ప్రారంభమయ్యే 11 అంకెల సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐడి వస్తుంది. దానిని స్క్రీన్ షాట్ తీసుకుని లేదా నోట్ చేసుకునిభద్రపరచుకోవాలి.

మే 11 తరువాత గణనాధికారి ఇంటికి వచ్చినప్పుడు ఈ SE Iథ చూపిస్తే వారు ధృవీకరిస్తారని కలెక్టర్ తెలిపారు.

జిల్లాలోని ప్రతి ఒక్కరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకుని తమ కుటుంబ వివరాలను స్వయంగా నమోదు చేసుకోవాలని, ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ విజ్ఞప్తి చేశారు.

మన బాధ్యతగా మన సమాచారం స్వయంగా నమోదు చేసి సమయాన్ని ఆదా చేసుకుందామని ఆయన పిలుపు నిచ్చారు.

# బిజెపి గెలుపు విజయోస్తవ సంబరాలు మర్పల్లి మండల అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి మే 4(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం 5 రాష్ట్ర ల ఎన్నికల ఫలితాలు వెలువడిన సందర్భంగా బిజెపి 3 రాష్ట్ర లలో ఘనవిజయం సాధించిన శుభాసందర్భంగా మర్పల్లిమండల కేంద్రం లో మర్పల్లి మండల అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి, మండలనాయకులు బాణాసంచా కాల్చి మిఠాయి లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా మండలం అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతు



ఈరోజు వెలివాడిన ఫలితాల సందర్భంగాదేశం లో నరేంద్ర మోదీ కి బ్రహ్మరథం పట్టారు పాలనా పేదల సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజలు బిజెపి కి భ్రమ రథం పడుతున్నారు అని అన్నారు పశ్చిమ బెంగాల్ లో మమత బేబార్జీ అరాచకత్వని అణిచివేసి బిజెపి కి పాఠాం కాటారని అన్నారు రాబోయే రోజులో తెలంగాణ లో కూడా బిజెపి ప్రభుత్వం తుఫానుల వచ్చేది పక్కకాంగ్రెస్ అబద్దాల మోస పూరిత ప్రభుత్వం పై జనాల తీవ్ర వ్యతిరేకంగ వున్నారు కానుక రాబోయే రోజులో తెలంగాణ లో బిజెపి ప్రభుత్వం ఏర్పాడుతూదని అన్నారు ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు లక్ష్మన్, సీనియర్ నాయకులు బలరాం గౌడ్, సీనియర్ నాయకులు నాగన్న మండల ప్రధాన కార్యదర్శి శ్రీమంత్ కుమార్, శివకుమార్, మధు, వీరన్న, శేఖర్, శుభాష్, రాజేందర్ రెడ్డి, రమేష్, సాయి,తదితరులు ఘనవిజయంసంబరాల్లోపాల్గొన్నారు

# గో రక్షణ చట్టం అమలు చేయటంలో ప్రభుత్వం విఫలం

## గోవులను కాపాడడంలో హిందూ సంఘాల కార్యకర్తల కృషి అభినంద నీయం

## గోవుల ఉనికిని కాపాడుకోవటం హిందువుల ప్రథమ కర్తవ్యం

## జ్యోతిర్వాస్తు విద్యాపీఠం మహేశ్వర సిద్ధాంతి

**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మే 04 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:**గో'రక్షణ చట్టం అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం అయిందని ప్రభుత్వం చేయని పని గోరక్షకులు చేస్తున్నారని అఖిల భారత 'గో'సేవ ఫౌండేషన్ అధ్యక్షులు బాలకృష్ణ గురుస్వామి అన్నారు, సంగారెడ్డి జిల్లా పసల్వాడి లో శ్రీ జ్యోతిర్వాస్తు విద్యా పీఠం లో జరిగిన గోరక్ష సమ్మేళనములో అఖిల భారత గోసేవ ఫౌండేషన్ అధ్యక్షులు బాలకృష్ణ గురుస్వామి, ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం గో రక్షణ చట్టం అమలుచేయటం లో విఫలం






అయిందన్నారు, గోవులను కాపాడుట కోసం అనేకమంది గోరక్షకులు, హిందూ సంఘాల కార్యకర్తలు, నిరంతరం పనిచేస్తున్నారన్న సందర్భంగా గోరక్షకులకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి అండగా నిలబడాల్సిన బాధ్యత నాయకులందరికీ ఉంది అన్నారు, గోరక్షకులకు కష్టం వచ్చినపుడు నేను ఉన్నాను అంటూ నాయకులు గోరక్షకుల పక్కన నిలవండి అదే వారికి కొండంత ధైర్యాని ఇస్తుందని అన్నారు,

సమావేశాన్నిద్దేశించి జ్యోతిర్వాస్తు విద్యాపీఠం నిర్వాహకులు మహేశ్వర సిద్ధాంతి, మాట్లాడుతూ, గోవు విశ్వమాత మన అందరి తల్లి అని అన్నారు, హిందువులు తల్లిగా భావించే గోమాతను కాపాడుకోవాలన్నారు, హిందువుల ఉనికి గోమాత మనుగడతో ముడిపడి ఉందని, గోవుల ఉనికిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి హిందువు పై ఉందన్నారు, ప్రతి ఇంటిలో ఒక ఆవును పెంచుకోవడం ద్వారా గోసంతతిని వృద్ధి చేయాలని సూచించారు, గోవు మానవాళికి ఎంతో మేలు చేస్తుందని మానవ మనుగడగోఆదారితమైనదని అన్నారు. విహెచ్ పి స్టేట్ కో కన్వీనర్ అడ్వకేట్, జివెల్.నరసింహారావు, మాట్లాడుతూ, గోరక్షణ చట్టం ఆధారంగా గోవులను కాపాడమని ప్రభుత్వాన్ని కోరుతున్నా గోరక్షణ చట్టం అమలు చేయటంలో అలసత్వంవహిస్తుందన్నారు, కార్యకర్తలే స్వయంగా గోవులను రక్షించేందుకు నడుం బిగిస్తున్నారని, అయితే గోవుల రక్షణలో కార్యకర్తలు అనేక ఇబ్బందులుఎదుర్కొంటున్నారని, కేసులు కూడా ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు,గోరక్షకులు ఎటువంటి కేసులకు భయపడాల్సిన పనిలేదని తాము అండగా ఉంటామని ధైర్యం చెప్పారు,విహెచ్ పి గో రక్ష ప్రముఖ్ సుభాష్ చ ం ద ర ్, వ ా ట ్ల ా డ ు త ూ , గో మాపియాదారులనుఅడ్డుకొంటాం,అక్రమ రవాణా దారులకు అడ్డుకట్ట వేస్తాం, ప్రభుత్వం గోరక్షణ చట్టం అమలు చేయటం కోసం పోరాటంచేస్తాంఅన్నారు,గోవుల ద్వారా లభించే గో ఉత్పత్తులను ప్రతి ఒక్కరూ ఉపయోగించాలన్నారు. గోఉత్పత్తుల తయారీలో ఆసక్తి గలవారికి అవసరమైన మెలుకువలు నేర్పిస్తామన్నారు,

హిందూ రాజకీయ నాయకులు మారినప్పుడే హిందూ ధర్మం రక్షించబడుతుందని ఉద్ఘాటించారు,కార్యక్రమలో విహెచ్ పి జిల్లా ప్రెసిడెంట్ పవన్ కుమార్, జిల్లా కార్యదర్శి జయరాం రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు రవి, బజరంగ్ దళ్ విభాగ్ ప్రముఖ్ మనోజ్, జిల్లా ప్రముఖ్ లక్ష్మణ్ చిరంజీవి, బీజేపీ నాయకు కొండాపూర్ జగన్, ఆర్ఎస్ఎస్ నాయకులు సురేష్ శంకర్, తదితరులు పాల్గొన్నారు....




# రైతు వారంలో వ్యవసాయానికి కొత్త దిశ



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం మే 3:**తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా రైతాంగానికి ఉపయోగపడేలా రైతు వారము: 04-05-2026 నుండి 09-05-2026 వరకు జరుపుకుంటున్నాము. అందులో భాగంగా ఈరోజు అన్ని రైతు వేదికల లెవల్లో వ్యవసాయానికి సంబందించిన కార్యక్రమాలు చేశామని జిల్లా వ్యవసాయ అధికారి, కే. చంద్రకళ తెలిపారు. ఇందులో భాగంగా ఈ రోజు కార్యక్రమాలు గురించి క్రింది విదంగా వివరించారు.

ఈ రోజు సాయిల్ శాంపిల్స్ కలెక్షన్ దాని ప్రాముఖ్యత, సాయిల్ శాంపిల్ కలెక్షన్ డెమోన్స్ట్రేషన్, మరియు సాయిల్ హెల్త్ కార్డ్ డిస్ట్రిబ్యూషన్, వాటి అధారంగా ఎరువుల వాడకం, సమగ్ర ఫర్టిలైజర్ యాజమాన్యం పైన రైతులకు అవగాహన, నానో యూరియా ప్రమోషన్, నేచురల్ ఫార్మింగ్, ఫార్మ్ మెకనైజేషన్, వినియోగదారులు కోరుకునే సన్న వరి రకాల సాగు.

ఇవన్నీ ఈరోజు మన రైతులకు వివరంగా వివరించడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి కే. చంద్రకళ తెలిపారు.

## టీవీకే పార్టీ అధినేత విజయ్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన మెగాస్టార్ చిరంజీవి

తమిళనాడు ఎన్నికల్లో సత్తా చాటిన టీవీకే పార్టీ అధినేత, కథానాయకుడు విజయ్‌కు మెగాస్టార్ చిరంజీవి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ప్రత్యేక పోస్ట్ పెట్టారు.


డియర్ విజయ్..


మీ తొలి ఎన్నికల్లో సాధించిన ఈ అద్భుతమైన విజయానికి హృదయపూర్వక అభినందనలు. మీరు నిరంతరం ప్రేరణగా నిలుస్తూ, నాయకత్వం వహించి సేవ చేయాలని కోరుకుంటున్నాను.

తమిళనాడు రాష్ట్ర ప్రజలకు మీ ప్రజాసేవ మరింతగా మేలుకలిగించాలని నా హృదయపూర్వక శుభాకాంక్షలు.

# “శ్వాస -- ది సోర్స్ ఆఫ్ లైఫ్”






by Shri Ravi Shastry Marella, published by Niravi Samsthanam Trust, Hyderabad, Price INR 600. Pp 374, 2025.

“శ్వాస” -- ది సోర్స్ ఆఫ్ లైఫ్

ఆధ్యాత్మిక ఆశయం మరియు పునరుక్తి మధ్య ఒక తత్త్వ అన్వేషణ

శ్రీ రవి శాస్త్రి మారెల్ల గారు రచించిన “శ్వాస” -- ది సోర్స్ ఆఫ్ లైఫ్ గ్రంథం మనిషి జీవనంలో అత్యంత సహజమైన, అయితే తరచుగా నిర్లక్ష్యం చేయబడే ప్రక్రియ అయిన శ్వాసను ఆధ్యాత్మిక దృష్టికోణంలో విశ్లేషిస్తుంది. శ్వాసను కేవలం శరీరానికి ఆక్సిజన్ అందించే ప్రక్రియగా కాకుండా, జీవశక్తి, చైతన్యం, మరియు దైవంతో మన సంబంధానికి కీలకమైన వారధిగా రచయిత ప్రతిపాదిస్తారు. శ్వాసపై అవగాహన పెంపొందించడం ద్వారా మనిషి అంతర్ముఖ యాత్రను ప్రారంభించి, కర్మబంధనాల నుండి విముక్తి పొంది, దైవానుభూతికి చేరువ కావచ్చని ఈ గ్రంథం స్పష్టం చేస్తుంది.

ఈ పుస్తకం యొక్క ప్రధాన ఉద్దేశ్యం “శ్వాస”ను జీవితం మరియు చైతన్యం యొక్క మూలంగా పాఠకులకు పరిచయం చేయడం. ఉపనిషత్తులు, యోగ సాహిత్యం, పురాణ గ్రంథాలు వంటి భారతీయ ప్రాచీన జ్ఞాన సంపద నుంచి ఉదాహరణలు తీసుకుంటూ, రచయిత సంప్రదాయ జ్ఞానాన్ని ఆధునిక ఆలోచనలతో సమన్వయం చేశారు. ప్రాణాయామం, చక్రాలు, నాడులు, కుండలిని వంటి అంశాలను పరస్పర సంబంధంతో వివరించడం ఈ గ్రంథానికి ప్రత్యేకతను ఇస్తుంది.

ఈ గ్రంథం కేవలం సిద్ధాంతపరమైన చర్చతో పరిమితం కాకుండా, ఆచరణాత్మక మార్గదర్శకత్వాన్ని కూడా అందించడం విశేషం. శ్వాసపై చైతన్యాన్ని పెంపొందించడం ద్వారా మనస్సు స్పష్టత, భావోద్వేగ సమతౌల్యం, మరియు ఆధ్యాత్మిక వికాసం సాధ్యమవుతాయని రచయిత పేర్కొంటారు. ఈ విధంగా, “శ్వాసను నియంత్రించడం అంటే జీవనాన్ని నియంత్రించడం” అనే యోగ తత్త్వాన్ని ఈ పుస్తకం బలంగా ప్రతిపాదిస్తుంది.

గ్రంథం మొత్తం ఏడు అధ్యాయాలుగా విభజించబడింది. ప్రతి అధ్యాయం శ్వాసకు సంబంధించిన ఒక ప్రత్యేక కోణాన్ని విశ్లేషిస్తూ, పురాణాలు, ఉపనిషత్తులు, యోగ శాస్త్రాలు, తంత్ర గ్రంథాలతో అనుసంధానిస్తుంది. ఇది పాఠకుడిని కేవలం చదవడానికి మాత్రమే కాకుండా, ఆచరించడానికి ప్రేరేపిస్తుంది.

మొదటి అధ్యాయం శ్వాస యొక్క ప్రాథమిక స్వరూపాన్ని, దాని ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను వివరిస్తుంది. స్వర యోగం ఆధారంగా, శ్వాస నియంత్రణ ద్వారా మనసు మరియు భావాలను ఎలా నియంత్రించవచ్చో వివరించబడింది. తంత్రాలు, ఉపనిషత్తులు, రామాయణం, మహాభారతం వంటి గ్రంథాల ఆధారంగా శ్వాస ప్రాముఖ్యతను చర్చించడం ద్వారా రచయిత సంప్రదాయ జ్ఞానాన్ని సులభంగా అందిస్తున్నారు. “ఆత్మ సాక్షాత్కారానికి శ్వాసే మార్గం” అనే భావన ఈ అధ్యాయం యొక్క కేంద్రంగా నిలుస్తుంది.

రచయిత ప్రకారం, మనిషి రోజుకు సుమారు 21,600 సార్లు శ్వాస తీసుకుంటాడు. ఈ ప్రక్రియలో సహజంగా “సోహమ్” లేదా “హంస” మంత్రం జపించబడుతుందని పేర్కొంటారు. ఈ శ్వాస ప్రక్రియను చైతన్యంతో గమనించడం ద్వారా మనస్సులో స్పష్టత, ప్రశాంతత ఏర్పడుతుందని ఆయన వివరిస్తారు.

రెండవ అధ్యాయం శ్వాసను చక్రాలతో అనుసంధానిస్తూ, శరీరంలోని శక్తి కేంద్రాల పాత్రను వివరిస్తుంది. ఒత్తిడి లేదా భావోద్వేగ పరిస్థితుల్లో శ్వాస మార్పులు మన శారీరక మరియు మానసిక స్థితులపై ప్రభావం చూపుతాయని వివరించబడింది. వారంలో రోజులు, కాల పరిమాణాలు, తిథులు, పంచమహాభూతాలు వంటి అంశాల ఆధారంగా శ్వాసలో మార్పులు చోటుచేసుకుంటాయని రచయిత విశ్లేషిస్తారు.

మూడవ అధ్యాయం పంచ ప్రాణాలు, మూడు గుణాలు, నాలుగు అవస్థలతో శ్వాసను అనుసంధానిస్తుంది. కుండలినీ శక్తి జాగరణలో శ్వాస ప్రధాన పాత్ర పోషిస్తుందని రచయిత పేర్కొంటారు. ధ్యానం, ప్రాణాయామం, నాడీ శోధన వంటి సాధన పద్ధతులు శ్వాస సాధనలో కీలకమని వివరించబడింది. దశమహావిద్యలు మరియు గ్రహ గమనాల అనుసంధానం కూడా ఈ అధ్యాయం ప్రత్యేకత.

నాల్గవ మరియు ఐదవ అధ్యాయాలు నాడులు మరియు పంచ తత్త్వాలపై దృష్టి సారిస్తాయి. యోగ శాస్త్రాల ప్రకారం, మన శరీరంలో 72,000 నాడులు మరియు 3,52,000 సూక్ష్మ నాడులు ఉంటాయి. ఇవి ప్రాణశక్తి ప్రవాహానికి మార్గాలుగా పనిచేస్తాయి. ఈ నాడులు శారీరక, మానసిక, ఆధ్యాత్మిక స్థితులపై ప్రభావం చూపుతాయి. శ్వాస ఈ నాడులన్నింటిని సజీవంగా ఉంచే ప్రధాన సాధనం.

నాడులు సమతుల్యంగా ఉన్నప్పుడు శ్వాస సాఫీగా ప్రవహిస్తుంది. కానీ అవరోధాలు ఉన్నప్పుడు శ్వాసలో అసమతుల్యతలు ఏర్పడి ఆరోగ్య సమస్యలకు దారి తీస్తాయి. అందుకే నాడీ శోధన వంటి ప్రాణాయామ పద్ధతులకు ప్రాధాన్యం ఇవ్వబడింది.

శ్వాస అనేది జ్ఞానం, జ్ఞాపకశక్తి, కల్పనాశక్తి, మరియు మనస్సు నియంత్రణకు కూడా సహాయపడుతుంది. ఇది శ్వాసను ఒక సాధారణ ప్రక్రియ నుండి ఆధ్యాత్మిక సాధనంగా మారుస్తుంది.

ప్రస్తుత జీవనశైలిలో పెరుగుతున్న సమస్యలు --- నిద్రలేమి, ఊబకాయం, మానసిక ఆందోళనలు --- ఇవన్నీ అసమతుల్య జీవనానికి సంకేతాలు. ఈ సమస్యలకు పరిష్కారంగా రోజుకు కనీసం 10--15 నిమిషాలు చైతన్యంతో శ్వాస సాధన చేయాలని రచయిత సూచిస్తున్నారు.

సోహమ్ శ్వాస, క్రియాయోగ, అనులోమ-విలోమ ప్రాణాయామం, విపశ్యన ధ్యానం వంటి పద్ధతులు శ్వాసను శక్తివంతం చేయడంలో సహాయపడతాయి. ఈ సాధనలను ఆరో మరియు ఏడవ అధ్యాయాల్లో వివరంగా వివరించడం ద్వారా పాఠకుడు వాటిని ఆచరణలో పెట్టగలుగుతాడు.

మొత్తం మీద, ఈ గ్రంథం శ్వాసను ఒక సాధారణ జీవన ప్రక్రియగా కాకుండా, ఒక ఆధ్యాత్మిక సాధనంగా, అంతర్ముఖ యాత్రగా, మరియు దైవంతో అనుసంధానానికి మార్గంగా ప్రతిపాదిస్తుంది. ఈ పుస్తకం పాఠకుడిని తన శ్వాసను గమనించడానికి, దానితో జీవించడానికి, మరియు దానిలోనే దైవాన్ని అనుభవించడానికి ఆహ్వానిస్తుంది.

***Review by***

***డా. జనస్వామి కిరణ్మయి ఆధ్యాత్మిక సాహిత్యంపై ఆసక్తి కలిగిన రచయిత్రి మరియు పరిశోధకురాలు. శ్వాస, ధ్యానం, యోగ తత్త్వాలపై ప్రత్యేక అభిరుచి కలిగిన ఆమె క్రియాయోగ సాధనలో కొనసాగుతున్నారు. ఆధ్యాత్మిక గ్రంథాలపై ఆమె రచనలు అనుభవపూర్వకమైన లోతుతో, పాఠకులను ఆలోచన మరియు ఆచరణ వైపు ప్రేరేపిస్తాయి.***

# పాత్రికేయుల డిమాండ్లపై ప్రభుత్వానికి అవగాహన ఉంది







భువనేశ్వర్, 03/05ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం మరియు భువనేశ్వర్ పాత్రికేయుల సంఘం వార్షిక వేడుకల సందర్భంగా జరిగిన ఒక సమావేశానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు మన్మోహన్ సమల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

పాత్రికేయుల రక్షణ చట్టం తీసుకురావాలని, అక్రిడిటేషన్ కమిటీని పునర్వ్యవస్థీకరించాలని, పింఛను ప్రయోజనాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఉత్కల్ పాత్రికేయుల సంఘం ఇటీవల చేపట్టిన ఆందోళన నేపథ్యంలో, ఈ న్యాయబద్ధమైన డిమాండ్లపై ప్రభుత్వానికి అవగాహన ఉందని శ్రీ సమల్ పేర్కొన్నారు.

ఈ సమావేశంలో, ఉత్కల్ పాత్రికేయుల సంఘం అధ్యక్షుడు బిభూతి భూషణ్ కర్ ఈ సమస్యలను ప్రస్తావిస్తూ, పాత్రికేయుల ఆందోళనల వైపు దృష్టిని ఆకర్షించారు.

ప్రముఖ అతిథులలో ఎమ్మెల్యే బాబు సింగ్, అతిథి అజయ్ అగర్వాల్, మాజీ ఎమ్మెల్యే ప్రియదర్శి మిశ్రా, బిరంచీ నారాయణ్ త్రిపాఠి, ‘సర్కార్’ దినపత్రిక సంపాదకుడు ప్రకాష్ రథ్ తదితరులు సమకాలీన జర్నలిజంలోని వివిధ అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని అసోసియేషన్ కోశాధికారి రాజేన్ చౌదరి నిర్వహించారు.

మొదటి సెషన్‌లో, ఎమ్మెల్యేలు అనంత నారాయణ్ జెనా మరియు సుశాంత్ కుమార్ రౌత్ ఒక ఫోటో ప్రదర్శనను ప్రారంభించి, సామాజిక అభివృద్ధికి పాత్రికేయుల సహకారంపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సెషన్‌లకు భువనేశ్వర్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రతాప్ చంద్ర ప్రధాన్ అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా, యునెస్కో పాటించే ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం యొక్క ఇతివృత్తంపై శ్రీ ప్రధాన్ ప్రసంగించారు:

“శాంతియుత భవిష్యత్తును రూపొందించడం: మానవ హక్కుల అభివృద్ధి మరియు పరిరక్షణ కోసం మీడియా స్వేచ్ఛను ప్రోత్సహించడం.”

ఈ కార్యక్రమంలో, అసోసియేషన్ ప్రచురణ “భువనేశ్వర్ బర్తాజీబీ”ని కూడా అతిథులు విడుదల చేశారు.

ప్రధాన కార్యదర్శి జితేంద్ర మొహంతి, కార్యదర్శి సంజయ్ జెనా, ఉపాధ్యక్షుడు గగన్ స్వైన్, కార్యనిర్వాహక సభ్యులు తులు కుమార్ పాత్ర, ప్రకాష్ సాహు, జతిన్ సేనాధి, రంజిత్ పట్నాయక్, మనోజ్ ప్రధాన్, ప్రదీప్ బైశాఖ్, బిమల్ ప్రధాన్ తదితరులు ఈ కార్యక్రమ నిర్వహణకు సహాయపడ్డారు.

ఈ సందర్భంగా, పాత్రికేయ రంగానికి చేసిన సేవలకు గాను ఉమామహేశ్వర రెడ్డి (ఆంధ్రప్రదేశ్ సంపాదకుడు), సీనియర్ పాత్రికేయుడు సందీప్ సాహు, శారదా లహంగీర్, బిరూపాక్ష త్రిపాఠి, శివ మొహంతి, దుర్గాశిష్ సహా పలువురు ప్రముఖులను సన్మానించారు.

అదనంగా, పర్యావరణ అభివృద్ధి మరియు సామాజిక బాధ్యతకు చేసిన సేవలకు గాను మెస్సర్స్ జీవీపీఆర్ ఇంజనీర్స్ లిమిటెడ్ (హైదరాబాద్) ఉపాధ్యక్షుడు అజిత్ కుమార్ పాత్రను సత్కరించారు.

ఫోటో ప్రదర్శనలో పాల్గొన్న 40 మందికి పైగా ఫోటోగ్రాఫర్లను కూడా సన్మానించారు

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com